# PITHAPUR RAJAH'S GOVERNMENT COLLEGE(A) KAKINADA

# BA SPECIAL TELUGU

## 4th semester

## Paper 11

# TELUGU BALA SAHITYAM

# తెలుగులో బాల సాహిత్యం

## 1. బాల సాహిత్యం- పరిచయం, వికాసం

ప్ర. 1. బాలుడంటే ఎవరు? బాలసాహిత్యమని దేనినంటారు?

( లేద)

బాలలని ఏ వయస్సుకు చెందిన వారిని అంటారు? ఎటువంటి సాహిత్యాన్ని బాలసాహిత్యమని చెప్పవచ్చు?

జ ॥ బాలుడు అనే పదాన్ని ఇప్పుడు విస్తృతార్థంలో ఉపయోగిస్తున్నాం. పిల్లలందరినీ బాలురనే వ్యవహరిస్తున్నాం. కాని 'బాల' అనే పదానికి వయస్సుకి సంబంధించి ప్రత్యేకమైన అర్థం ఉంది. బాలుడు లేదా బాల అనే పదం ఏ వయస్సులో ఉన్నవారికి వర్తిస్తుందో పరిశీలించాలి. నిఘంటువులు ఈ పదాలకు ఇచ్చిన అర్థాలను చూద్దాం.

1. సూర్యరాయాంధ్ర నిఘంటువు :

బాల : పదహారేండ్ల వయస్సుగల కన్య.

బాలిక : పదహారేండ్లకు తక్కువగా వయస్సు ఉన్న పిల్ల.

బాలకుడు : పదహారేండ్ల కన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లవాడు.

2. శబ్దరత్నాకరం :

బాల : పదహారేండ్ల వయస్సు కలిగిన కన్య.

బాలిక : పదహారేండ్ల కన్నా తక్కువగా వయస్సు కలిగిన పిల్ల.

బాలకుడు : పదహారేండ్ల కన్నా తక్కువ వయస్సు కలిగిన పిల్లవాడు. 'యౌవనం' అనే పదానికి పదహారేండ్లు మొదలు ఏబై ఏండ్ల వరకు కలిగిన వయస్సు అని సూర్యరాయాంధ్ర నిఘంటువుతోపాటు శబ్దరత్నాకరం వివరించింది. 'కౌమారం' అనే పదానికి అయిదేండ్ల లోపు ఉండే వయస్సు అని కొన్ని నిఘంటువులు చెప్పగా, మూడవ సంవత్సరం నుండి ఎనిమిది సంవత్సరాల వయస్సు వరకు కౌమారం అని కొందరు, మూడు సంవత్సరాల నుండి పదహారు

సంవత్సరాల వరకు ఉండే వయస్సు అని కొందరు, ముప్పది సంవత్సరాల వరకు ఉండే వయస్సు అని కొందరు చెప్పినట్లు సూర్యరాయాంధ్ర నిఘంటువు వివరించింది.

బాల్యానికి తరువాత ఉండే వయస్సును కౌమారమంటారని శబ్ద రత్నాకరం చెప్పింది.

తెలుగులోని నిఘంటువుల ప్రకారం వయస్సును క్రింది విధంగా చెప్పుకోవచ్చు.

1. కౌమారం : ఐదేండ్ల వరకు ఉండే వయస్సు.
2. బాల్యం : ఐదు నుండి పదహారు సంవత్సరాల వరకు ఉండే వయస్సు.
3. యౌవనం : పదహారు సంవత్సరాలు పైబడిన వయస్సు సంస్కృత నిఘంటువులు, పండితులు వయస్సు ఆధారంగా నాలుగు అవస్థలు ఇలా విభజించారు.

1. బాల్యం,
2. కౌమారం
3. యౌవనం
4. వార్ధక్యం

పంచదశ పర్యంతం బాల్యం
ఆత్రింశద్వర్షం కౌమారం
ఆపంచాళద్వరష్ యౌవనం
తత ఊర్ధ్వం వృద్ధత్వం

స్మృతులలో మానవుని వయస్సు ఆధారంగా ఎనిమిది విధాలుగా విభజించారు.

1. కౌమారం
2. పౌగండం
3. కైశోరం
4. యౌవనం
5. బాల్యం
6. తారుణ్యం
7. వృద్ధత్వం
8. వర్షీయస్త్వం

సంస్కృతాంధ్ర పండితుల అభిప్రాయాలననుసరించి క్రింది విషయాలను స్పష్టంగా గ్రహించవచ్చు.

కుమారుడు : 5 సంవత్సరాలకన్నా తక్కువ వయస్సు కలిగినవాడు. బాలుడు : 5 నుండి 16 సంవత్సరముల మధ్య వయస్సు కలిగినవాడు. యౌవనుడు : 16 సంవత్సరాలకు పైబడిన వయస్సు కలిగినవాడు.

దీనిని బట్టి 5 - 16 మధ్య సంవత్సరాల మధ్య వయస్సు కలిగినవాడిని బాలుడు అని అనుకోవచ్చు. కాని వ్యవహారంలో 5 సంవత్సరాల కన్న తక్కువ వయస్సు ఉన్నవారిని కూడా బాలుడనే అంటున్నారు. కాని బాలసాహిత్యం అంటే 5-16 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన స్త్రీ పురుషులకు సంబంధించిన సాహిత్యమని చెప్పుకోవచ్చు

...................................

బాల సాహిత్యం అంటే ఏమిటి?

బాల సాహిత్యం అనే సమాసానికి రెండు విధాలుగా అర్థం చెప్పుకోవచ్చు.

1) బాలల చేత రచింపబడిన సాహిత్యం బాలసాహిత్యం అని చెప్పుకుంటే 5 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు కలిగినవాడు రచించిన రచనలనే బాలసాహిత్యంగా చెప్పాలి. భారతీయ సంప్రదాయం ప్రకారం పిల్లలు బడిలో చేరవలసిన వయస్సు 5 సంవత్సరాలు. అంటే 5 సంవత్సరాల నుండి విద్యాభ్యాసం ఆరంభమవుతుంది. పిల్లలు 5వ తరగతికి చేరేటప్పటికి అంటే 10 సంవత్సరాల వయస్సు వచ్చినప్పుడు మాత్రమే సక్రమమైన వాక్య నిర్మాణంతో మాట్లాడగలరు. 10 సంవత్సరాలలోపు పిల్లలు మాట్లాడుతున్నా నిర్దుష్టంగా తమ భావాలను వ్యక్తం చేయలేరు. పూర్వోత్తర వాక్యాలకు అన్వయం ఉండేలా మాట్లాడలేరు. అందుచేత 10 15 సంవత్సరాల వయస్సు గలిగినవారు వ్రాసిన వ్రాతలు మాత్రమే బాల సాహిత్యంగా చెప్పుకోవాలి. కాని ఆ వయస్సులో ఎంత మంది సృజనాత్మక రచనలు చేయగలరు? శ్రీనాథుని వంటి అసమానమైన ప్రతిభాపాటవాలు కలిగిన వారు మాత్రమే ఏవైనా రచనలు చేయగలరు గాని అది అందరికీ సాధ్యమయ్యే పనికాదు. అందుచేత దానిని బాలసాహిత్యంగా పరిగణించడం కుదరదు.

2) బాలసాహిత్యం అనే సమాసానికి బాలల కొరకు సాహిత్యం అనే అర్థంలో తీసుకోవాలి. బాలసాహిత్యమంతా 5 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సుగలవారి కోసం వ్రాసిందే.

5 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు పిల్లల్లో శ్రవణ శక్తి అధికంగా, భాషణ శక్తి తక్కువగా ఉంటుంది. చదవడంగాని, వ్రాయడంగాని, అసలు ఉండవు. 5 సంవత్సరాలలోపు పిల్లలకు మాట్లాడడం సరిగా రాకపోయినా, చదవడం, వ్రాయడం తెలియకపోయినా ఆనందించడానికి వారికి లయాత్మకమైన లాలి పాటలు, జోలపాటలు, ఉయ్యాలపాటలు ఉన్నాయి. ఇవన్నీ తల్లులు పాడే పాటలే. ఈ పాటల్లోని పదాలుగాని, ఆ పదాలకు అర్థాలుగాని పాట భావంగాని పిల్లలు గ్రహించలేరు. కాని ఆ పాటల్లో ఉండే లయకు ఆనందిస్తారు. తన్మయత్వం చెందుతారు

ప్రాచీన సాహిత్యంలో అక్కడక్కడ పిల్లల ఆటపాటలను వర్ణించే సందర్భాలు ఉన్నప్పుడు, ఆయా కవులు వ్రాసిన పద్యాలు బాలసాహిత్యం కాదు. ఆ వర్ణనలు బాలల గురించి వ్రాసినదే గాని బాలల కోసం వ్రాసినది కాదు కనుక అది బాలసాహిత్యం కానేరదు.

అందుచేత బాలసాహిత్యం అంటే 5 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన బాలల కోసం రచింపబడిన సాహిత్యమని భావించాలి. పేరుకు బాల సాహిత్యమయినా బాలల కోసం రచింపబడే ఈ సాహిత్యాన్ని పెద్దలు మాత్రమే రచిస్తారు. ఎక్కడయినా కొందరు ప్రతిభావంతులైన బాలలు ఈ సాహిత్యాన్ని సృజించే అవకాశం లేకపోలేదు. అంటే బాలల కోసం పెద్దలు చేసిన రచనలు బాలసాహిత్యం అని చెప్పుకోవాలి.

..........................................

## 2. ప్రసిద్ధ బాల సాహిత్యం ప్ర.

2. వివిధ బాల సాహిత్య ప్రక్రియలను సంగ్రహంగా తెలపండి.

(లే దా)

ప్రసిద్ధమైన బాలసాహిత్య ప్రక్రియల గురించి తెలపండి.

జ. బాలసాహిత్యం కేవలం పాటల రూపంలోనే లేదు. అపారమైన బాలసాహిత్యం అనేక ప్రక్రియల్లో విస్తరించింది. ప్రముఖంగా బాలసాహిత్యాన్ని ప్రక్రియాపరంగా క్రింది విధంగా విభజించవచ్చు.

1. వచన సాహిత్యం 2. పద్య సాహిత్యం.

3. గేయ సాహిత్యం 4. రూపక సాహిత్యం

1. వచన సాహిత్యం : గద్య రూపంలో ఉండే బాలసాహిత్యాన్ని వచన సాహిత్యంగా చెప్పుకోవచ్చు. ఇది పలు విధాలుగా విస్తరించింది. వానిలో 1. కథలు, 2. నవలలు, 3. విజ్ఞాన విషయాలు, 4. సూక్తులు, 5. చమత్కారాలు, హాస్యోక్తులు, 6. పొడుపు కథలు, 7. వింతలు, విశేషాలు, 8. జీవిత చరిత్రలు, 9. బొమ్మల కథలు మొదలైన భాగాలున్నాయి. వీనిలో కథలు పురాణ కథలు, నీతికథలు, అద్భుత కథలు, సాంఘిక కథలు, చారిత్రక కథలు, పిట్టకథలు, హాస్య కథలు మొదలైన రకాలున్నాయి. నవలలను కూడా కథలలాగే విభాగాలుగా చేయవచ్చు.

2. పద్య సాహిత్యం: పద్యాలలో రచింపబడిన బాలసాహిత్యాన్ని ఈ విభాగం క్రిందికి చేర్చవచ్చు. అంటే బాలసాహిత్యాన్ని పద్యాలలో వ్రాస్తే అది పద్యసాహిత్యం అవుతుంది. దీనిని రెండు రకాలుగా విభజించవచ్చు.

1. శతకాలు, 2, పద్య కథలు.

3. గేయ సాహిత్యం : గేయాలు లయాత్మకంగా ఉంటాయి. లయాత్మకంగా ఉండే బాలసాహిత్యాన్ని గేయాలు, గేయ కథలు అని రెండు రకాలుగా విభజించవచ్చు.

4. రూపక సాహిత్యం: ప్రదర్శన యోగ్యమైనవి రూపకాలు. అంటే రంగస్థలంపై నటించడానికి యోగ్యమైనవి రూపకాలు. బాలసాహిత్యంలో ప్రదర్శనయోగ్యమైన నాటికలు, నాటకాలు, సంగీత నృత్య రూపకాలు, ఏకపాత్రలు, బుర్రకథలు వంటి వాటిని రూపక బాలసాహిత్యమని చెప్పుకోవచ్చు.

వచన సాహిత్యం : బాలసాహిత్యంలో అధిక భాగం వచ్చిన సాహిత్యం వచన సాహిత్యమే. ఈ వచన సాహిత్యంలో ప్రధానమైనవి కథలు. బాలలకు ఆసక్తిని కలిగించేవి కథలు, బాలలు కథలంటే చెవులు కోసుకుంటారు. ఈ బాలకథలలో పురాణ కథలు, నీతికథలు, అద్భుత కథలు, చారిత్రక

కథలు, హాస్య కథలు, పంచతంత్ర కథలు, బాలానంద కథలు తెనాలిరామకృష్ణుని కథలు, మర్యాద రామన్న కథలు, పరమానందయ్య శిష్యుల కథలు, బేతాళకథలు, బాలవీరుల కథలు వంటి అనేక కథలు ప్రసిద్ధంగా కనిపిస్తాయి.

కథలు మాదిరిగానే వచన సాహిత్యంలో బాలల నవలలో కొన్ని ఉన్నాయి. బంగారు కింది తల్లి, అన్నదమ్ములు, బడిపిల్లలు, పారిపోయిన పిల్లాడు, సుఖీభవ, హంసద్వీపం, శాంతి చక్రం, చిత్ర గృహం మొదలైనవి బాలల నవలలు. ఇందులో సాంఘిక, చారిత్రక, అద్భుత, వైజ్ఞానిక సంబంధమైన నవలలు ఉన్నాయి.

బాలసాహిత్యంలో ప్రముఖ వ్యక్తుల జీవిత చరిత్రలు వచనంలో అనేకం కనిపిస్తాయి. ్యయంగా ముఖ్యంగా మహా నాయకులైన గాంధీ, నెహ్రూ, అంబేద్కర్, సరోజినీ నాయుడు మొదలైన వారి జీవిత చరిత్రలు, చారిత్రక వ్యక్తులైన బుద్ధుడు, అశోకుడు, రుద్రమదేవి, రాయలు, లు. తిమ్మరుసు వంటి ప్రముఖుల జీవిత చరిత్రలు ప్రసిద్ధమైనవి.

అదే విధంగా విజ్ఞాన విశేషాలకు సంబంధించినవి, ప్రసిద్ధ వ్యక్తులు చెప్పిన సూక్తులు, హాస్యోక్తులు, చమత్కారాలు, ఊహాశక్తిని పెంచే పొడుపు కథలు, సామెతలు మొదలైనవి, వింతలు, విశేషాలు, బొమ్మల కథల వంటివి అనేకం బాల వచన సాహిత్యంలో చోటు కేసుకున్నాయి.

పద్య సాహిత్యం : పిల్లలు విద్యాభ్యాసం చేసే రోజుల్లో వేమన శతకం, సుమతీ శతకం, భాస్కర శతకంలోని పద్యాలు అనేకం నేర్చుకుంటారు. అలాగే ఆధునిక కాలంలోచాలా మంది కవులు బాలలకు అర్థమయ్యే రీతిలో, తేలిక భాషలో శతకాలు రచించారు. తెలుగు బిడ్డ, తెలుగుబాల మొదలైనవి బాలల కోసం రచింపబడినవే ఈ శతకాలన్నీ ఆటవెలది, తేటగీతి, కందం వంటి చిన్న చిన్న పద్యాలలో రచించారు. అట్లాగే కొందరు కవులు చిన్న చిన్న కథలను పిల్లలకోసం పద్యాలలో వ్రాశారు. నాళం కృష్ణారావుగారి పిసినారి, బంగారు పండ్లు వంటివి బాలల కోసం వ్రాసిన పద్య కథలు. కొంతమంది పిల్లల కోసం హాస్య కథలను కూడా పద్యాలలో వ్రాసిన వారున్నారు.

గేయ సాహిత్యం : వచన పద్య సాహిత్యం తరువాత బాల సాహిత్యంలో ప్రముఖమైనది గేయసాహిత్యం. పిల్లల కోసం వ్రాయబడిన గేయాలు ఈ సాహిత్య ప్రక్రియలో అనేకం ఉన్నాయి. ప్రాచీనమైన ఇటువంటి గేయాలలో అనేకమైన వాటికి కర్తలు కూడా తెలియదు. జానపద

సాహిత్యంలోని బాలగేయాలను సేకరించి పుస్తకాలుగా ప్రచురించిన వారిలో వెలగా వెంకటప్పయ్య గారు ప్రముఖులు. ఆధునిక కవులు కూడా ఎందరో బాలగేయాలు వ్రాసి ప్రచురిస్తున్నారు. కొందరు గాయకులచేత బాల గేయాలు పాడించి సి.డి.ల రూపంలో అమ్ముతున్నారు. గేయాలు లయాత్మకంగా ఉండి పిల్లలకు ఆనందం కలిగిస్తాయి. గేయాల మాదిరిగానే కొందరు గేయ కవులు పాతకథలను గేయరూపంలో వ్రాసి ప్రచురిస్తే, మరికొందరు సొంతంగా కథను కల్పించి గేయంలో, వ్రాసి ప్రచురిస్తూ ఉన్నారు. కె.సభా, కవిరావు వంటి గేయ కవుల గేయ కథలను 1-5 తరగతుల తెలుగు వాచకాలలో తప్పని సరిగా కొన్ని కనిపిస్తాయి.

పాఠశాల వార్షికోత్సవాలలో పిల్లలు ప్రదర్శించడానికి వీలుగా పిల్లలకు సంబంధించిన విషయాల పై కొందరు రచయితలు నాటకాలు, నాటికలు వ్రాయడం జరిగింది. తెలుగులో బాలల కోసం వ్రాసిన నాటకాల కంటే రూపక సాహిత్యం : నాటికలే అధికంగా ఉన్నాయని చెప్పుకోవచ్చు. అలాగే వార్షికోత్సవాల సందర్భంగాను, రేడియోలోను, దూరదర్శన్లోను ప్రసారం చేయడంకోసం కొంతమంది రచయితలు, రచయిత్రులు సంగీత నృత్య రూపకాలను సంతరించారు. ఇవి ప్రేక్షకులను, శ్రోతలను అమితంగా ఆకర్షించాయి.

పాఠశాల వార్షికోత్సవాల్లో ప్రదర్శించడానికి కొంతమంది ఏకపాత్రలను రచించారు. అల్లూరి సీతారామారాజు, పిట్టల దొర వంటి ఏకపాత్రలు బహుళ ప్రచారానికి నోచుకున్నాయి. అలాగే తెలుగు బాల సాహిత్యంలో బుర్రకథలు కూడా కొన్నిరచింపబడ్డాయి. కాని అలాంటి బుర్రకథలు రెండు మూడు మాత్రమే కనిపిస్తున్నాయి. ఉపాధ్యాయుని జీవితాన్ని గురించి వేద గిరిరావు రచించిన ధన్యజీవి అనే బుర్రకథ ప్రసిద్ధి చెందింది.

ఈ విధంగా బాలసాహిత్యం ప్రక్రియాపరంగా బహువిధాలుగా విస్తరించిందని చెప్పుకోవచ్చు.

................................

## 3. బాల సాహిత్యం - విశిష్టత ప్ర.

3. బాలసాహిత్యం యొక్క విశిష్టతను పేర్కొనండి.

జ॥ బాలసాహిత్యానికి మిగిలిన సాహిత్యానికి చాలా తేడా ఉంది. మిగిలిన సాహిత్య ప్రక్రియలు ఏ విధంగా పాఠకులకు ఆనందం కలిగిస్తాయో, ఆదే విధంగా బాల సాహిత్యం కూడా పాఠకులకు ఆనందం కలిగిస్తుంది. కాని బాలసాహిత్యంవల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అది బాలసాహిత్యం యొక్క ప్రత్యేకత లేక విశిష్టతగా చెప్పుకోవచ్చు.

1. దేశభక్తి: మిగిలిన సాహిత్య ప్రక్రియల్లో దేశభక్తిని ప్రబోధించే సాహిత్య రచనలు ఉండవచ్చు. కాని బాల సాహిత్యంలో ఉన్న దేశభక్తి కవిత్వం, అతి తేలికైన పదాలతో కూడి పిల్లల్లో దేశభక్తి

భావాలను నాటుకొనేలా చేస్తుంది. ఈ దేశంలో జన్మించడం అదృష్టమని చెప్పే గీతాలు పిల్లలకు దేశంపట్ల ప్రేమాభిమానాలను, భారతదేశ చరిత్రపట్ల అభిలాషను, జాతీయ సమైక్యతను, కులమత ప్రాంతాలకు అతీతంగా భారతీయులందరూ ఒక్కటిగా ఉండాలనే అభిప్రాయాన్ని గేయాల ద్వారా వ్యక్తపరుస్తాయి.

ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనినా
పొగడరా నీ తల్లి భూమి భారతిని
నిలుపరా నీజాతి గౌరవము

అనే గేయం మాతృదేశం పట్ల గౌరవభావాన్ని కలుగజేస్తుంది. దేశాభివృద్ధికి కృషిచేయమని ప్రబోధించే గరజాడ దేశభక్తి గేయం గొప్పది.

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
వట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టిమేల్ తలపెట్టవోయ్

అలాగే జాతీయ జెండా గురించి, దేశ నాయకుల త్యాగాలను గురించి ప్రబోధిస్తాయి.

"ఎగురవే వినువీథి ఎగురవే జెండా
శాంతి దూతగా నేడు జాతీయ జెండా"
"చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా!
గతమెంతో ఘనకీర్తి కలవోడా!

ఈ విధమైన గేయాల వలన బాలల్లో దేశభక్తి, రాష్ట్రభక్తి, భాషానురక్తి, భక్తి ప్రపత్తులు, శ్రద్ధాసక్తులు ఏర్పడతాయి. అది బాలసాహిత్యం యొక్క విశిష్టతగా చెప్పుకోవచ్చు.

2. ప్రార్థనాగేయాలు : ఏ మతమైనా దేవుని పూజించమంటుంది. మంచి చేయవలసిందని ప్రోత్సహిస్తుంది. తల్లిదండ్రులను, గురువులను గౌరవించమంటుంది. భగవంతుని కీర్తించమంటుంది. అలువంటి గేయాలు బాలసాహిత్యంలో చాల ఉన్నాయి.

"చేత వెన్నముద్ద చెంగల్వ పూదండ

బంగరుమొలతాడు పట్టుదట్టి

సందిటకడియాలు సరిమువ్వగజ్జలు

చిన్ని కృష్ణ నిన్ను చేరి కొలుతు"

ఇందులో బాలకృష్ణుని వర్ణన ఉంది. క్రింది గేయంలో తల్లి దండ్రులను గురువులను పూజించమనే బోధన ఉంది.

అమ్మకు జేజే

నాన్నకు జేజే

చదువులు నేర్పే

గురువుకు జేజే

3. సుగుణాలను నేర్పడం : బాలసాహిత్యం పిల్లలకు మంచి గుణాలను నేర్పడానికి ప్రయత్నం చేస్తుంది. అది దాని ప్రత్యేకత

అనకూ అనకూ చెడు అనకు

కనకూ కనకూ చెడు కనకు

వినకూ వినకూ చెడు వినకు

"ఇంతై, అంతై నాన్నంతై

డాక్టరవుతా - నే డాక్టరవుతా

తెల్లని కోటువేసేస్తా - స్టెతస్కో చేతపట్టేస్తా

చకచక మందులు రాస్తా - రోగాలన్నీ తగ్గిస్తా"

4. ఆటల గేయాలు : ఆటలు ఆడేటప్పుడు పాడుకోడానికి వీలుగా కొన్ని గేయాలున్నాయి. కనుమరుగయి పోతున్న కొన్ని సంప్రదాయ క్రీడలు ఈ గేయాల ద్వారా గుర్తించవచ్చు.

కుమ్మిని వేయుదమా

మనము పాటలు పాడుదమా"

అనే పాట 'కుమ్మి' అనే ఆటలు తెలియజేస్తే ఈ పాట కాళ్ళా గజ్జా అనే ఆటను తెలియజేస్తుంది.

"కాళ్ళా గజ్జా కంకాళమ్మా,

వేగుచుక్క వెలగమొగ్గా"

5. తార్కిక శక్తిని, ఊహాశక్తిని పెంపొందించేవి : బాలగేయాల్లో తార్కిక శక్తిని, ఊహాశక్తిని, ఆలోచనా శక్తిని పెంపొందించే పొడుపు కథలున్నాయి. వీటివలన పిల్లల్లో బుద్ధి వికసిస్తుంది. ఇది బాలసాహిత్యానికి ప్రత్యేక లక్షణం.

"అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
మాయింటికొచ్చింది
తైతక్కలాడింది"

"రాతిరి వేళ మెరిసే చుక్కలు
పట్టపగలు కనిపించవెందుకు?
తూరుపు దిక్కున పొడిచే సూర్యుడు
పడమటి దిక్కున పొడవడెందుకు?

6. నీతిబోధ : నీతి బోధ చేయడం అనేది బాలసాహిత్యం యొక్క విశిష్ట లక్షణం. తెలుగు కలసిమెలసి తిరుగు స్నేహమపుడె పెరుగు "చదువుకో నాయనా చదువుకో తండ్రీ! చదువు కొంటే నీకు సౌఖ్యమబ్బేను

7. విజ్ఞాన విషయాలను పాటల రూపంలో బోధించడం: బాల సాహిత్య ప్రత్యే లక్షణం. క్రింది గేయం ద్వారా అంకెలను భోదించడం గమనించవచ్చు.

ఒకటి రెండు - ఒప్పుల కుప్ప
మూడు నాలుగు - ముద్దుల గుమ్మ.
ఐదు ఆరు అందాల బరిణె

ఈ పాట రంగుల భేదాలను తెలుపుతుంది.

కొండలన్ని నల్లన
కొంగలన్ని తెల్లన
ఆకులన్ని పచ్చన
చిలుక ముక్కు ఎర్రన

ఈ విధంగా బాలసాహిత్యం పిల్లలలో వ్యక్తిత్వాన్ని పెంపొందిస్తుంది. సత్ప్రవర్తన నేర్పుతుంది. ఉత్తమ పౌరులుగా తయారు చేస్తుంది. ప్రేమ, విశ్వాసం, న్యాయం, ఆత్మ విశ్వాసం, బాధ్యత వంటి సద్గుణాలను బోధిస్తుంది. ఇవన్నీ బాల సాహిత్యానికి మాత్రమే ఉన్న విశిష్టత లక్షణాలు.

..............................

ప్ర. 4. బాలసాహిత్య వికాసాన్ని గురించి చర్చించండి.

జ11 తెలుగు సాహిత్య చరిత్రకు వెయ్యేండ్లకు మించి చరిత్ర ఉంది. కాని బాలసాహిత్యానికి వెయ్యేండ్లకన్నా ఇంకా గొప్ప చరిత్ర ఉంది. తెలుగు సాహిత్యం నన్నయతో ప్రారంభమయితే తెలుగు బాలసాహిత్యం అంతకు పూర్వం ఎప్పుడో జానపదులతో ప్రారంభమయ్యింది. భాష ప్రారంభమయిన సమయంలోనే పిల్లలను పెంచేటప్పుడు తల్లులు పాడిన పాటలే బాలసాహిత్యానికి తొలి బీజాలు. ఆ పాటల్లో ఆ తల్లి ప్రేమానురాగాలు ద్యోతకమవుతాయి. ఆ పాటలే అనుస్యూతంగా తరతరాలుగా జానపద గీతాలుగా ప్రసిద్ధి. పొందాయి. జనంచేత పాడబడుతూ ఆదరణకు నోచుకున్నాయి.

కాని నన్నయభట్టు నుండి నిన్నమొన్నటి వరకు ఆదరణ పొందిన ప్రాచీన సాహిత్య ఛాయలు కనిపించవు. బాలల కోసం ప్రత్యేకంగా రచనలు చేసిన కవులుగాని రచయితలుగాని లేరు. ఆధునిక కాలంలోని బాలల కోసం రచనలు చేయడం మొదలయ్యింది. ఆధునిక కాలంలో కూడా బాలసాహిత్యం ప్రారంభం కాకముందు పిల్లల కోసం అనేకమైన పాటలుండేవి. వాటికి కర్త లెవరో కూడా తెలియదు అయినా అది ప్రజలలో విస్తృతంగా ప్రచారంలో ఉండేది. కొంతమంది సాహితీవేత్తలు, జానపద సాహిత్యంలోని పాటలను సేకరించి, ప్రచురిస్తూ వాటిని ప్రార్ధనగేయాలు, పండగ పాటలు, జోలపాటలు, లాలి పాటలు, ఊయలపాటలు, ఎగతాళి పాటలు, ఆటల పాటలు, తొక్కుపల్కులు, పిల్లల రచనలు, ఇతర రచనలు అంటూ విభజించారు. బాలసాహిత్యం కాలక్రమంలో వికాసం పొందే దశలో ప్రక్రియాపరంగాను, బాహుళ్యం పరంగాను బాలసాహిత్యం అత్యద్భుతంగా అభివృద్ధి చెందింది. వచన సాహిత్యంలో బాలసాహిత్య కథలు, నవలలు, విజ్ఞాన విషయాలు, సూక్తులు, జోకులు, చమత్కారాలు, పొడుపు కథలు, వింతలు విశేషాలు, బొమ్మల కథలు అనే రూపాల్లో సాగింది. వీనిలో కథలు పురాణకథలు, నీతికథలు, అద్భుత కథలు, సాంఘిక కథలు, చరిత్ర కథలు, పిట్టకథలు, హాస్య కథలు అనే విధంగా అభివృద్ధి చెందాయి. పిల్లల

కోసం తేలికయిన పద్యాలు వ్రాసిన కవులు ఉన్నారు. ఇవి ప్రధానంగా రెండు రకాలు. అవి శతకాలు, పద్య కథలు అని చెప్పుకోవచ్చు. అలాగే జానపద సాహిత్యంలో గేయాలు ఎలా ఉన్నాయో ఆధునిక కాలంలో కూడా బాలల కోసం గేయాలు, గేయ కథలు వ్రాసిన కవులు ఎందరో ఉన్నారు.

పూర్వ సాహిత్యంలో లేని విధంగా ఆధునిక బాలసాహిత్యం రూపక ప్రక్రియలో కూడా అభివృద్ధి చెందింది. ఆధునిక బాలసాహిత్యంలో బాలల కోసం నాటికలు, నాటకాలు, సంగీత నృత్య రూపకాలు, ఏకపాత్రలు, బుర్ర కథలు రూపొందించారు. ఆధునిక సాహిత్యం ఏయే ప్రక్రియలలో ప్రగతిని సాధించిందో బాలసాహిత్యం ఆయా ప్రక్రియలన్నింటిలో వికాసం చెందింది. వీనితోపాటు పిల్లలు తెలుసుకోదగిన జీవితచరిత్రలు, పెద్ద బాలశిక్షలు వంటివి కూడా విస్తృతంగా వచ్చాయి. బాల సాహిత్యం ఆలస్యంగా తెలుగులో - ప్రారంభమయినా ఇతర ప్రక్రియలతో పోటీపడి ప్రగతిని సాధించినట్లు చెప్పుకోవచ్చు.

ఆధునిక కాలంలో బాలసాహిత్యం ఇంతగా వికాసం చెందడానికి అనేక కారణాలున్నాయి. ప్రాచీన కాలంలో రాజులు సాహిత్యాన్ని ఆదరించినట్లు ఆధునిక కాలంలో ప్రజలు, ప్రజాసంఘాలు, తల్లిదండ్రులు, ప్రభుత్వాలు, అకాడమీలు, పత్రికలు, పుస్తక ప్రచురణ సంస్థలు మొదలయినవి బాలసాహిత్యం విశేషంగా ప్రగతిని సాధించడానికి తోడ్పడుతున్నాయి. ప్రధాన కారణాలను పరిశీలిద్దాం.

1. ప్రభుత్వపరంగా, వ్యాపారపరంగా పుస్తక ప్రచురణ విరివిగా అభివృద్ధి చెందింది. ఈ కారణంగా మిగిలిన సాహిత్యంలాగానే బాలసాహిత్య సంబంధమైన రచనలు ప్రచురణకు నోచుకోవడం బాలసాహిత్య వికాసానికి ఒక కారణంగా చెప్పుకోవచ్చు.

2. బాలసాహిత్యానికి పత్రికలు సముచితస్థానం కల్పించాయి. ఏ పత్రికయినా ఇతర శీర్షికలతోపాటు బాలల కోసం ప్రత్యేకంగా శీర్షికలు ఏర్పాటు చేయడంతో బాలసాహిత్యం విరివిగా రావడానికి తోడ్పడింది.

3. బాల పత్రికలు ప్రత్యేకంగా నెలకొల్పడం కూడా బాలసాహిత్య విస్తృతికి బాగా దోహదం చేసింది. 1940లో మేడిచర్ల ఆంజనేయమూర్తి బాలకేసరి అనే పేరుతో తెలుగులో తొలి బాలల పత్రికను నెలకొల్పారు.

4. ఆకాశవాణిలో ఇప్పుడు దూరదర్శన్లో బాలల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం వలన కూడా బాలసాహిత్యం వికాసం చెందింది.

5. పోటీలు బహుమతులు: ప్రభుత్వాల పరంగా కేంద్ర రాష్ట్ర సాహిత్య అకాడమీలు ఉత్తమ బాలసాహిత్య సంబంధమైన రచనలను ఎంపిక చేసి బహుమతులిస్తున్నాయి. అలాగే కొన్ని సాహిత్య సంస్థలు పోటీలు పెట్టి బాలసాహిత్యానికి బహుమతు లిస్తున్నాయి. ఇవి రచయితలకు స్ఫూర్తినిస్తూ, రచనలు వ్రాయడానికి సహాయ పడుతున్నాయి.

6. గ్రంథాలయాలు బాలసాహిత్యానికి చెందిన గ్రంథాలను కొని, గ్రంథాలయాలలో అందుబాటులో ఉంచుతున్నాయి. రచయితలు తమ గ్రంథాలను గ్రంథాలయాల ద్వారా అమ్ముకొనే అవకాశం కలగడంతో కొత్త రచనలు చేయడానికి అవకాశం కలిగిస్తున్నాయి.

7. ప్రభుత్వాలు బాల భవన్లు ఏర్పాటు చేసి కార్యక్రమాలు నిర్వహించడం వలన కూడా బాలసాహిత్య వికాసానికి దోహదపడింది.

8. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాలల అకాడమీని నెలకొల్పి, రచయితలకు శిక్షణ ఇవ్వడం, ఉత్తములైన బాలరచయితలకు బిరుదులు, సన్మానాలు చేయడం మొదలైన కార్యక్రమాలు బాల సాహిత్య వికాసానికి దోహదపడ్డాయి.

9. ప్రచురణారంగంలో నూతన పద్ధతులు రావడంతో ఆకర్షణీయంగా పుస్తకాలు ప్రచురింపబడుతున్నాయి. ఇది కూడా బాలలను విపరీతంగా ఆకర్షిస్తుంది. పుస్తక ప్రచురణలో ఈ ధోరణి వికాసానికి దోహపడుతున్నది. పిల్లలు ఉత్తములుగా, ఉత్తమ పౌరులుగా ఎదిగితేనే కుటుంబం, దేశము బాగుంటాయి. పిల్లలు ఉత్తములుగా తయారు కావడానికి బాలసాహిత్యం దోహదపడుతుంది. అలాగే కాలానుగుణంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బాలసాహిత్యంలో కూడా మార్పులు రావాలి. ఈ సాహిత్యం బాలల ఉజ్జ్వల భవితవ్యానికి ఉపయోగపడే ఉత్తమ . "Let us give children the books they need for better world" అనే మాట నిజం చేయడానికి మంచి బాలసాహిత్యం రావాలి. బాలసాహిత్యం ఉత్తమ రచనలను అందించగలిగితే దేశం భవిష్యత్తు ఉత్తమంగా ఉంటుందనడంలో సందేహంలేదు.

.................................

ప్ర. 5. బాలసాహిత్యానికి పత్రికలు చేసిన సేవ ఎట్టిది?

జ॥ బాలసాహిత్య వికాసానికి పత్రికల సేవ అపారమయింది. 19 శతాబ్దానికి ముందు బాల గేయాలుగాని, ఇతర బాలసాహిత్యంగాని మౌఖికంగా ఉండేది. 19 శతాబ్ది తరువాత బాలసాహిత్యం గ్రంథ రూపాన్ని సంతరించుకొంది. బాలసాహిత్యం మొదట ముద్రణకెక్కింది. పత్రికలలోనే బాలసాహిత్యాన్ని మొదట ప్రచురించిన పత్రిక జన వినోధిని దీనిని మద్రాస్ స్కూల్ బుక్ సొసైటీ వారు ప్రచురించారు. "చిట్టి పొట్లకాయ" "రింగు రింగు బిళ్ళ" వంటి గేయాలు మొదట ఈ పత్రికలో ప్రచురింపబడ్డాయి. 1875 1885 మధ్యకాలంలో ఈ పత్రిక నడిచింది.

1908-1910 మధ్య గుంటూరు నుండి వివేకవతి అనే మాస పత్రిక వెలువడేది. ఇందులో బాలల కోసం కథలు ప్రచురించే వారు గిడుగు వారి రైలు బండి, చిలుకమ్మ పెళ్ళి మొదలైన గేయాలను ఈ పత్రిక ప్రచురించింది.

ముట్నూరు కృష్ణారావుగారు సంపాదకులుగా ఉన్న కృష్ణాపత్రిక బాలసాహిత్యానికి సముచిత స్థానం ఇచ్చింది. అలాగే "అనసూయ" అనే మహిళల పత్రిక కాకినాడ నుంచివెలువడేది. ఇందులో దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి గేయాలు ప్రచురింపబడ్డాయి. విద్యా సంబంధ విషయాలను ప్రచురించే బాల భారతి మాస పత్రికలో బాలసాహిత్యం చోటు చేసుకుంది. వావిలకొలను సుబ్బారావుగారి నేతృత్వంలో వచ్చిన నవ్వుల తోట, కౌతా రామశాస్త్రిగారి ఆధ్వర్యంలో వచ్చిన కొరద పత్రికలు బాలసాహిత్యానికి పెద్ద పీటవేశాయి. కేసరిగారు నడిపిన గృహలక్ష్మి లో బాల విజ్ఞానశాఖ అనే శీర్షిక ఉండేది. ఇందులో తొక్కు పల్కులు, చిక్కు ప్రశ్నలు, పొడుపు కథలు, చిట్టి కథలు ప్రచురించేవారు.

తెలుగు సాహిత్యానికి నిలువుటద్దంలా నిలిచిన కాశీనాథుని నాగేశ్వరరావుగారు ప్రారంభించిన భారతి పత్రికలో బాలానందం పేరుతో బాలసాహిత్యం ప్రచురింపబడింది. అలాగే ఆంధ్రపత్రికలో బాలసాహిత్యం పేరుతో బాలసాహిత్యం వచ్చింది. అలాగే ఆంధ్ర ప్రభ బాల సాహిత్యానికి విలువ నివ్వడంతోపాటు పిల్లల కథల పోటీలు నిర్వహించేవారు. బుర్రా సుబ్రహ్మణ్యం సంపాదకులుగా ఉన్న కాలంలో బాలప్రభ అనే పేరుతోను చిన్నారి పేరుతోను ప్రత్యేక సప్లిమెంటరీలు ప్రచురించేవారు. విశాలాంధ్ర చిన్నారిలోకం. ఆంధ్ర జ్యోతి వారపత్రికల్లో బాలసాహిత్యం విరివిగా వచ్చేది.

ఆ తరువాత వచ్చిన ప్రగతి, ఈనాడు, ఉదయం, మయూరి, పల్లకి, హారిక, ఆదివారం, అన్వేషణ, స్వాతి సుప్రభాతం, జాగృతి, వార్త, సాక్షి వంటి పత్రికలు వివిధ శీర్షికలతో బాలసాహిత్యానికి ప్రచురించాయి. వీనిలో గేయాలు, కథలు, విజ్ఞాన విషయాలు, పజిల్స్ వంటివి ప్రచురించేవారు. కొన్నింటిలో పొడుపు కథలు, సామెతలు, పాండిత్యం, క్విజ్లు, బొమ్మలు గీయడం, తేడాలు కనుక్కోవడం, చిక్కు లెక్కలు ప్రచురించి బాలలను ఆకర్షించేవారు. ఈ పత్రికలు ఇచ్చిన స్ఫూర్తి ప్రోత్సాహంతో ఎందరో రచయితలు బాలసాహిత్యాన్ని సృజించారు. పైన చెప్పిన పత్రికలు బాలల కోసం ప్రారంభించిన పత్రికలు కావు, వీనిలో ఉండే వివిధ శీర్షికలతోపాటు బాలల కోసం ఒక శీర్షిక క్రింద బాలసాహిత్యం ప్రచురించేవారు.

బాలల పత్రికలు :బాలల కోసం శీర్షికలు నిర్వహించే పత్రికల మాదిరిగా కాకుండా కేవలం, బాలల కోసం నిర్వహింపబడిన పత్రికలు కొన్ని ఉన్నాయి. ఈ పత్రికల్లో శీర్షికలన్నీ బాల సాహిత్యానికి సంబంధించినవే. పిల్లలలో రచనా శక్తిని, పఠనాశక్తిని, భాష మీద మమకారాన్ని కలిగించడమే ఈ పత్రికల ధ్యేయంగా చెప్పుకోవచ్చు. మొదటి తరంలోనిపత్రికలు బాలల కోసం నిర్వహించిన శీర్షికల ప్రోత్సాహంతో ప్రత్యేకంగా బాలల పత్రికల ప్రారంభానికి పునాదిగా చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు 1940లో వచ్చిన బాలకేసరి తెలుగులో మొదటి పిల్లల పత్రిక అని చెప్పుకోవచ్చు. దీనిని మేడిచర్ల ఆంజనేయమూర్తిగారు ప్రారంభించారు.

బాలకేసరి తరువాత బాలమిత్ర, కుమారమిత్ర, బాల, చందమామ, బాలబంధు, బొమ్మరిల్లు, తెలుగు విద్యార్థి, బాలానందం, పాలవెల్లి, బుజ్జాయి, బాల భారతి, పాఠశాల, బాలవాణి, జాబిలి మొదలయిన 90 పత్రికలు వెలువడ్డాయి. వీనిలో అధిక భాగం కొంత కాలం మాత్రం నడిచి మూలబడ్డాయి. ఈ పత్రికల్లో చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు, బాలజ్యోతి మొదలయిన కొన్ని పత్రికలు అత్యంత ప్రజాదరణ పొందాయి. ఈ పత్రికల్లో పిల్లల కోసం అనేకమైన శీర్షికలతో సాహిత్యం వచ్చింది. ఈ పత్రికలు పిల్లల పత్రికలు అని ప్రచురింపబడినా వీటిని పెద్దలుకూడా ఎంతో ఇష్టంగా చదివేవారు.

ఈ పత్రికలు బాలబాలికలు ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దాలనే ఉద్దేశంతో స్థాపించారు. అందుకే వారిలో ఊహాశక్తిని, తార్కికశక్తిని, మంచి ఆలోచనలు, మంచ అలవాట్లు అభివృద్ధి చేయాలని ఈ పత్రికలు ప్రయత్నించాయి. ఈ పత్రికల్లో హాస్యం, వీరం, అద్భుతం అనే రసాలకు

సంబంధించిన విషయాలు ఉంటాయి. ఈ సాహిత్యాన్ని, పత్రికలు చదివిన పిల్లలు నీతి నిజాయితీలతో, ధర్మం, న్యాయం పాటిస్తూ, తల్లిదండ్రులను, దేశాన్ని గురువులను గౌరవిస్తూ ఉండాలని ఈ పత్రికాధిపతులు, సంపాదకులు, రచయితలు అశించారు. ఈ విధంగా పత్రికలు బాల సాహిత్య వికాసానికి విశేషంగా శ్రమించాయి. అని చెప్పుకోవచ్చు.

.................................

ప్ర. 6. బాల బాలికలను ఉత్తమపౌరులుగా తయారు చేయడంలో బాలసాహిత్యం ఏ విధంగా సహాయపడుతుంది?

జ॥ పిల్లలు మంచి గుణాలతో, మంచి లక్షణాలతో పెరిగితే వారు నివసించే సమాజం సుఖదాయకంగా, క్షేమకరంగా ఉంటుంది. చిన్నప్పుడు అలవాటయిన సుగుణాలు పెద్దయినా పోవని అంటారు. "Triumph a child in the way he should go he will never from it when he becomes old" అనేది బైబిల్ చెప్పిన సూక్తి. తెలుగులో కూడా పుట్టుకతో వచ్చిన గుణాలు పుడకలతో కాని పోవు అనే సామెత ఉంది. అందుచేత భావి పౌరులైన బాలబాలికలకు సుగుణాలను నేర్పడానికి సాహిత్యం కృషి చేస్తుంది.

1. దేశభక్తిని కలిగించడం బాలబాలికలకు దేశంపట్ల భక్తిని, గౌరవాన్ని కలిగించడానికి దేశం యొక్క గొప్పతనాన్ని తెలియజేసే రచనలు, జాతీయ నాయకుల త్యాగం, జాతీయ సమైక్యతను బోధించడం, దేశం కోసం కృషి చేయాలని చెప్పడం వలన వారు దేశభక్తిని కలిగి ఉత్తమపౌరులుగా ఎదుగుతారు. బాలసాహిత్యం దేశభక్తి ప్రపూరితులను చేయడానికి ప్రయత్నిస్తుంది.

"దేశభాష లేపైనా మతాచారమేదైనా
మనం భారతీయులం ఒకే తల్లిపిల్లలం"

"మతాలు వేరైతేనేమి
భాషలు వేరైతేనేమి
భారతీయులం అందరం
భారతదేశం సుందరం"

"చైయెత్తి జైకొట్టు తెలుగోడా
గతమెంతో ఘనకీర్తి గలవోడా"

2. పెద్దలపట్ల గౌరవం: తల్లిదండ్రులను, గురువులను గౌరవించాలని హితబోధ చేయడం.

"అమ్మకు నాన్నకు దండాలు
అవ్వకు తాతకు దండాలు
అన్నకు అక్కకు దండాలు
అయ్యవారికి దండాలు"

3. ఉత్తమ గుణాలను తెలపడం: ఏది మంచో, ఏది చెడో, ఎలా ప్రవర్తించాలో, ఎలా ఇతరులతో మెలగాలో మొదలయిన వాటిని తెలియజేస్తూ ఉత్తములుగా బాలబాలికలు ఎదగడానికి తోడ్పడే విషయాలను చెప్పడం.

"అనకూ అనకు చెడు అనకు
కనకూ కనకూ చెడు కనకు
వినకూ వినకూ చెడు వినకు"

అలాగే మంచి అలవాట్లను నేర్చుకోవాలని తెలియజేయడం వలన కూడా పిల్లలకు మంచి అలవాట్ల అలవడతాయ.

ఎప్పుడు మనమూ లేవాలి?
వేకువ ఝామున లేవాలి
వేకువ లేచి ఏం చేయాలి?
పళ్ళను బాగా తోమాలి."

విద్యాబోధన అవసరమని దాని వలన లోకజ్ఞానంతోపాటు జీవితం లాభదాయకమవుతుందని బోధించడం వలన పిల్లలకు విద్య వలన ప్రయోజనం తెలియవస్తుంది.

"పాలు తెచ్చి పంతులు కిస్తే
పంతులు నాకూ పాఠం చెప్పే
పాఠంలోన జ్ఞానం ఉంది
జ్ఞానంతోనే లోకం ఉంది"

పరోపకారం చేయడం మంచి లక్షణమని, తెలుగు భాష, తెలుగు జాతిని భక్తితో సేవించాలని, ఎదిగిన తరువాత గొప్ప వృత్తులను చేపట్టాలని తెలియజేసే గేయాలు బాలసాహిత్యంలో బోలెడు కనిపిస్తాయి.

విద్యాబోధనకు సంబంధించిన హితోక్తులు: పిల్లలు విద్యాబోధనలో ఎలా మెలగాలో, ఏ విధంగా కష్టపడాలో చెప్పే విషయాలవలన విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుంది.

బడికి వేళకేగి పాఠాలు వల్లించి
కొత్తవాని నేర్చుకొనగ వలయు
క్రమము తప్పకుండ శ్రమ చేసితివేని
వృద్ధి పొందగలవు ముద్దుపాప"

విద్యార్జన సమయంలో తార్కిక శక్తితో మెలగుచూ, జ్ఞానాన్ని ఇనుమడింప జేసుకోవాలని ప్రశ్నల రూపంలో కొన్ని విషయాలు సూచించేవి బాల సాహిత్యంలో కొన్ని కనిపిస్తాయి.

నల్లనల్లగా ఉండే గేదెలు
తెల్లని పాలు ఇచ్చు నెందుకు?
ఊడలు దిగిన మర్రి చెట్టుకు
చిన్న కాయలు కాయు నెందుకు?
సన్నగ ఉండే గుమ్మడి తీగకు
పెద్ద కాయలు ఉండునెందుకు?

నీతిబోధ : పిల్లలకు నీతిబోధ చేయడం అనేది పెద్దల కర్తవ్యం. ఆ కర్తవ్యాన్ని బాలసాహితీవేత్తలందరూ పాటించారు. పిల్లలకు చేయవలసిన పనులు, చేయరాని పనులు, ప్రవర్తించదగినవి, ప్రవర్తనకు తగనివి మొదలయిన విషయాలను, ఉత్తములుగా ఎదగడానికి అవసరమైన విషయాలను బోధన చేశారు. వీటిని పాటించినవారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ప్రత్యేకంగా చెప్పనవసరంలేదు.

1 చదువుకోనాయన్న చదువుకో తండ్రీ
చదువుకొంటే నీకు సౌఖ్యమబ్బేను
అడుకోనాయన్న ఆడుకో తండ్రీ!

ఆడుకొంటే నీకు హాయి కలిగేను.

2. కలసిమెలసి తిరుగు

స్నేహమపుడె పెరుగు

చేయి చేయి కలుపు

శాంతి గీతి పలుకు

3. నీతి విడుట తప్పు

జాతి కదియె ముప్పు

మంచి మాట నుడువు

మందితోడ నడువు

అలాగే విద్య ఉంటే కలిగే ప్రయోజనం, ఉన్న ఊరు, కన్న తల్లి గొప్పతనం ఇలా వర్ణించారు.

1. విద్య లేకుంటేను

విభవమ్ము రోత

వినయమ్ము లేకుంటె

విద్యతా రోత

2. ఉన్న ఊరు విడిచి ఉండనే లేము

కన్న తల్లిని విడిచి ఘడియుండలేము

ఉన్న ఊరే నాకు చెన్నపట్నమ్ము

కన్న తల్లే నాకు కల్పవృక్షమ్ము.

విద్యార్థులకు నీతిబోధించే విషయంలో శతకాలు ముందుంటాయి. గతంలో కుమార శతకం, కుమారీ శతకం ఈ విషయంలో ముందుండేవి. ఆధునిక కాలంలో బాలసాహిత్యానికి ఆదరణ పెరిగిన తరువాత తెలుగులో బాలల కోసం శతకాలు వ్రాసిన కవులు ఎందరో ఉన్నారు. అవన్నీ బాలబాలికలకు హితాన్ని చెప్పినవే!

ఆచార్యుని నెదిరింపకు

బ్రోచిన దొరనింద సేయబోకుము కార్యా

లోచనము లొంటిజేయకు

మాచారము విడువ బోకయ్య కుమారా!

2. శ్రద్ధలేని యెడల చదువు సాములు రావు
శ్రద్ధయున్న కాని చదువులేదు
శ్రద్ధ కలిగెనేని చంద్రమండల యాత్ర
సులభసాధ్యమెయగు తెలుగు బిడ్డ

ఈ విధంగా బాలసాహిత్యం పిల్లలు నీతిమంతులుగా ఎదగడానికి, ఉత్తమ పౌరులుగా తయారవడానికి ఎంతో కృషి చేస్తూ ఉంది.

...............................

ప్ర. 7. పిల్లలలో దేశభక్తిని పెంపొందించడానికి బాలసాహిత్యం ఎలా కృషిచేస్తున్నది?

జ.॥ పిల్లలకయినా, పెద్దలకయినా దేశభక్తి ఉండవలసిందే, "జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" అని నానుడి. పిల్లలకు బాల్యం నుండి దేశభక్తిని కలిగించి ఉత్తమ పౌరులుగా చేయడానికి బాల సాహిత్యం సహాయపడుతుంది. ఈ ఉద్దేశంతోనే రచయితలు దేశభక్తి ప్రపూరితమైన రచనలు చేశారు. ఈ దేశభక్తికి సంబంధించిన రచనలు బాలసాహిత్యానికి సంబంధించిన అన్ని ప్రక్రియలలో అంటే పద్య, గేయ, కథ, నవల,రూపకాది ప్రక్రియల్లో కనిపిస్తాయి. కాని అన్నింటిని గురించి చెప్పడం వలన వ్యాసం పెరుగుతుంది కనుక కేవలం గేయాన్ని ఉదాహరణగా తీసుకొని చెప్పడం జరుగుతుంది.

1. మాతృభూమి గొప్పతనం వర్ణన దేశం యొక్క గొప్పతనాన్ని వర్ణించి, ఈ దేశంలో జన్మించడం అదృష్టమని చెప్పడంవలన పిల్లల్లో దేశంపట్ల ప్రేమాభిమానాలు, భక్తి భావాలు పెరుగుతాయి.

శ్రీలు పొంగిన జీవగడ్డయి
పాలు పారిన భాగ్యసీమయి
వ్రాలినది ఈ భరత ఖండము
భక్తి పాడర తమ్ముడా!
వేద కావ్యం బండెనిచ్చట
బాదరాయణ పరమ ఋషులకు

పాదు సుమ్మిది చెల్లెలా

2. జాతీయ సమైక్యతా బోధన: కులం, మతం, ప్రాంతం వేరయినా అందరూ భారతీయులమేననే భావన ప్రబోధించి అందరూ కలసి మెలసి ఉండాలని బోధించడం వలన దేశభక్తి పెరుగుతాయి.

భాషలు వేర్వేరయినా, భావాలన్నీ ఒకటేనోయ్

జాతులు, మతములు, నీతులు అన్నీ ఒకటేనోయ్

దేశాలన్నీ ఒకటే అయితే ద్వేషాలేమీ ఉండవుగా

3. దేశాభివృద్ధికి కృషి చేయాలని ప్రబోధం :గురజాడ దేశభక్తి ప్రతి వ్యక్తి దేశాభివృద్ధికి పాటుపడాలని, అప్పుడే ప్రగతి సాధ్యమని ప్రబోధించాడు. ఇటువంటి గేయాలు పిల్లల్లో దేశభక్తిని కలుగజేస్తాయి.

దేశమును ప్రేమించుమన్నా

మంచి అన్నది పెంచుమన్నా

వట్టి మాటలు కట్టిపెట్టోయ్

గట్టిమేల్ తలపెట్టవోయ్

4. మంచి లక్షణాలతో పెరగమని బోధ: ద్వేషం, రోషం విడిచిపెట్టాలి. ప్రేమ, స్నేహం ఉండాలని, అందరూ ఐకమత్యంతో మెలగాలని శత్రువలను ఎదిరించాలని, అనారోగ్యాన్ని, అవిద్యను తొలగించాలని పిల్లలకు కర్తవ్యబోధను చేయడంవల్ల వారిలో దేశంపట్ల భక్తిప్రపత్తులు పెరుగుతాయి.

ద్వేషం, రోషం తొలగాలి

ప్రేమ, స్నేహం వెలగాలి

బుద్ధ గాంధీ బోధనలే

తొలగించును మన వేదనలే

కూలీ రైతే మేధావీ

చేయి చేయీ కలపాలి

పల్లెపట్నం ఏకంగా

ప్రగతి పథంపై కదలాలి రా

5. జాతీయ పతాక ప్రశంస జాతీయ పతాకం దేశానికి చిహ్నం. దానిని గౌరవించడం దేశాన్ని గౌరవించడం. జాతీయ పతాకానికి వందనం చేయమని అంటూ పతాకాన్ని కీర్తించడం కొన్ని గేయాల్లో కనిపిస్తుంది.

ఎగురవే వినువీధి ఎగురవే జెండా
శాంతి దూతగ నేడు జాతీయజెండా
యుగయుగంబుల జగతి ఎగురవే జెండా
సౌఖ్యప్రదాతగా స్వాతంత్ర్య జెండా

6. జాతీయ నాయకుల సంకీర్తన : దేశ నాయకుల త్యాగాలను వివరిస్తూ, వారి స్ఫూర్తితో ఎదగాలని ప్రబోధించడం ద్వారా దేశభక్తిని పిల్లలలో పెరిగేలా చేయవచ్చు.

భారత జాతిపితా
గాంధీ తాతా జేజేలు
శాంతిదూతగా నిలిచిన
నెహ్రూ చాచా జేజేలు
భారత రాజ్యాంగ నిర్మాత
బాబా అంబేద్కర్ జేజేలు,

7. స్వరాష్ట్ర వైభవకీర్తన : మనది తెలుగు నేల. మనది తెలుగుజాతి మనది. తెలుగు భాష మన ప్రాంతాన్ని, జాతిని, భాషను, చరిత్రను, సాహిత్యాన్ని కీర్తించడం ద్వారా మనం గర్వపడే విధంగా చేయవచ్చునని గుర్తించిన కవులు జాతి ఔన్నత్యాన్ని వివరిస్తూ గీతాలు వ్రాశారు.

త్రిలింగ దేశం మనదేనోయ్
తెలుగులంటే మనమే నోయ్
దేశభాషలా తీరుల్లోకి
ఆంధ్రమ్మంటే అతిమధురం.

8. హితబోధ : గత వైభవాన్ని నిలబెట్టుకోవడానికి ప్రతివ్యక్తి కృషిచేయాలని చెప్పి పిల్లలలో చైతన్యం కలిగించి వారిలో దేశభక్తిని ఉద్దీపింపజేసి రచనలు వ్రాయడం వలన పిల్లలు ఉత్తములుగా తయారవుతారు.

చెయ్యెత్తి జైకొట్టు తెలుగోడా
గతమెంతో ఘనకీర్తి కలవోడా
సాటిలేని జాతి - ఓటమెరుగని కోట
నివురుగప్పి నేను - నిదురపోతుండాది
పెనుగాలి వీచింది - అణగారిపోయింది
నట్టనడిసంద్రాన - నావ నిలుచుండాది
చుక్కాని బట్టరా తెలుగోడా
నావదరి జేర్చరా మొనగాడా.

ఈ విధంగా బాలసాహిత్యం వలన బాలబాలికల్లో దేశభక్తి నెలకొంటుంది. దేశంపట్ల భక్తి ప్రపత్తులు, దేశాభివృద్ధికి తన వంతు కృషి చేయాలనే ఆలోచన కలిగించడంలో బాలసాహిత్య ప్రభావం బాలబాలికలపై అధికంగా ప్రభావం చూపుతుందని భావించవచ్చు.

# <u>పాట</u>

## 5. చందమామ రావే - అన్నమయ్య

ప్ర. 1. అన్నమయ్య విశిష్టతను వివరించండి.

జ|| తెలుగులో మొట్టమొదటి వాగ్గేయకారుడైన అన్నమయ్య వేంకటేశ్వరస్వామి సాక్షాత్కారం పొందిన "పదకవితా పితామహుడు" కడపజిల్లా రాజంపేట తాలుకా తాళ్ళపాక గ్రామంలో నారాయణమూర్తి లక్కమాంబ దంపతులకు జన్మించిన అన్నమయ్య వేంకటేశ్వర ఐ స్వామి దివ్యత్వాన్ని పాటలుగా పాడిన కవి. ఆయన 1408 మే 9వ తేదీన జన్మించాడని అంటారు. ఆయన 32 వేల కీర్తనలు రచించాడని ప్రతీతి. కాని వానిలో కేవలం 12 వేల -కీర్తనలు మాత్రమే లభ్యమవుతున్నాయి. రాళ్ళపల్లి, వేటూరి వంటి సాహితీవేత్తలు పరిష్కరించి, స్వరాలు సమకూర్చారు. అన్నమయ్య శృంగార మంజరి, వేంకటేశ్వర శతకం _ రచించాడని అంటారు. కాని అది ప్రస్తుతం దొరకడంలేదు. అన్నమయ్య హరి అవతారమని - అతని వంశంవారు భావిస్తారు.

అన్నమయ్య పాడిన పాటలన్నీ అమృతమయాలే. ఆయన పదాలలో, కీర్తనలలో ఉండే జానపదుల గురించి, తెనుగుదనం గురించి, భక్తి వైరాగ్య తత్త్వం గురించి, సాంఘిక దృక్పథం గురించి వివిధ విశ్వవిద్యాలయాల్లో అపారమైన పరిశోధన జరిగింది. తిరుపతి తిరుమల దేవస్థానంవారు తిరుపతిలో అన్నమయ్య ప్రాజెక్టు నొకదానిని నెలకొల్పి, దానికి మహాసహస్రావధాని మేడసాని మోహన్ గార్ని సంచాలకులుగా నియమించి, అన్నమయ్య కీర్తనలకు బహుళ ప్రచారం కల్పించడం సంతోషించదగిన అంశం.

అన్నమయ్య కీర్తనల్లో జానపద గేయ లక్షణాలు సంపూర్ణంగా కనిపిస్తాయి. జానపదగేయాలకు తన మధురభక్తిభావాలను చేర్చి, ఆధ్యాత్మిక సంకీర్తనలు సృజించడం ఆయన రచనల్లో మనకు కనిపిస్తుంది. వేంకటేశ్వరుని సంబోధిస్తూ మానవ జీవితంలో వివిధ సన్నివేశాలను వర్ణిస్తూ

అన్నమయ్య పాటలు పాడుకోడానికి అనువుగా, అందరికీ అర్థమయ్యేలా ఉండడంచేత అన్నమయ్య ప్రజా కవి అయ్యాడు.

ప్రజలను దైహికమైన బంధాలనుంచి విముక్తి చేసి భగవత్ చింతన కలిగించి సన్మార్గంలో జీవించేటట్లు చేయడం అన్నమయ్య ధ్యేయం. అందుకు ఆయన సంకీర్తనలనే యజ్ఞం ప్రారంభించారు. తిరుపతి ప్రాంతంలోని వివిధ ప్రాంతాలను వర్ణించడం దేవుని సంబంధించిన సమస్త విశేషాలను వర్ణించడం, జీవనతత్త్వాన్ని వివరించడం, తా భగవద్భక్తిలో తన్మయుడై పోవడం- ఇలాంటివన్నీ అన్నమయ్య సంకీర్తనల్లో కనిపిస్తాయి.

అన్నమయ్య సంకీర్తనల్లో కేవలం భక్తి మాత్రమే లేదు. సమాజంలో ధర్మాన్ని, మానవత్వాన్ని నెలకొల్పడానికి చైతన్యం కలిగించడానికి ఆయన సంకీర్తనల ద్వారా ప్రయత్నం చేశాడు. ఆయన సంకీర్తనల్లో గ్రామీణ వాతావరణం, ప్రజల ఆచార వ్యవహారాలు, మనుషుల దురాశ, దుర్బుద్ధి వివరించాడు. ఇంకా ఆయన సంకీర్తనల్లో ప్రకృతి వైద్యం గురించి, పశుపక్ష్యాదుల గురించి, పిల్లల ఆటల గురించి, వ్యవసాయాది వృత్తుల గురించి, వారి అనుభవాల గురించి వర్ణించాడు. బ్రాహ్మణుడూ, అన్నమయ్య వర్ణనలు అద్భుతంగా ఉంటాయి. అంతేకాదు వానిలో తెనుగు పలుకుబడులు, సామెతలు, జాతీయాలతోకూడి పాడడానికి అనుకూలంగా ఉంటాయి. అన్నమయ్య సంకీర్తనలు కేవలం పాడుకోడానికే కాదు. నృత్యాభినయానికి కూడి తగినట్లు ఉంటాయి.

తాళ్ళపాక అన్నమయ్య వ్రాసిన చందమామ పాట ఇది.

చందమామ రావే జాబిల్లి రావే
కొండెక్కి రావే కోటిపూలు తేవే
బండెక్కి రావే బంతిపూలు తేవే
తేరెక్కి రావే తేనెపట్టు తేవే
అన్నిటిని తేవే పాపకిచ్చిపోవే

...........................

ప్ర.2. అన్నమయ్య రచించిన చందమామ గేయం యొక్క ప్రత్యేకతను తెలపండి.

జ॥ అన్నమయ్య వేంకటేశ్వర స్వామి భక్తుడు. 32 వేల సంకీర్తనలతో స్వామికి కీర్తించిన వాగ్గేయకారుడు, పదకవితాపితామహునిగా సంగీత సాహిత్యవేత్తలచే ప్రశంసలందుకొన్న పరమేశ్వర ప్రసాదితుడు. ఆయన రచించిన బాలగేయమే చందమా గేయం.

బాలసాహిత్యంలో అతి ప్రాచీనమైనవి గేయాలు, గేయాలు పాడడానికి అనుకూలంగా ఉంటాయి. సామాన్యార్థంలో గేయాలను పాటలు అని వ్యవహరిస్తుంటారు. పాటకు సంగీతం అనేది ప్రాణం సంగీతం తెలిసినవారే గేయాలు రచించగలరు. అన్నమయ్య సంగీత సాహిత్యాలు రెండింటియందు అందెవేసిన చేయి. అందుచేతనే ఆయన రచించిన చందమామ గేయం అంత ప్రసిద్ధిపొందింది.

బాల గేయాలలో సహజంగా అతి తేలికయిన మాటలుండాలి. సమాసాలు ఉండకూడదు. ఈ గేయంలో ఉన్న పదాలన్నీ పిల్లలందరికీ అర్థమయ్యే పదాలే. ఎక్కడా సమాసాలు కనిపించవు.

ఛందస్సుపరంగా చూస్తే ఇది మాత్రాఛందస్సులో వ్రాయబడిన గేయం. ఇందులో ఐదు పాదాలున్నాయి. ప్రతిపాదంలో రెండేసి భాగాలు, మొదటి భాగంలో తొమ్మిది లేక పది మాత్రలు, రెండవ భాగంలో తొమ్మిది మాత్రలు ఉండే విధంగా పాట కూర్చబడింది. అలాగే పద్యంలో యతిప్రాసల మాదిరికి పాటలో కూడా యతిగాని ప్రాసగాని ఉంపే ఆ పాట వినడానికి ఎంతో ఇంపుగా ఉంటుంది. ఈ పాటలో చివరి పాదంలో తప్ప మిగిలిన నాలుగు పాదాల్లో యతిమైత్రి ఉంది.

చందమామ - జాబిల్లి, కొండెక్కి కోటిపూలు

బండెక్కి - బంతిపూలు, తేరెక్కి, తేనెపట్టు

చివరి పాదంలో యతిమైత్రి కుదరలేదు. కాని పాటకు సంబంధించి కొన్ని మార్పులతో మనకు లభించే పాటలున్నాయి. వాటిల్లో “అన్నిటిని తేవే - అమ్మాయికీవే” అని ఒక దాంట్లో, అన్నిటిని తేవే- అబ్బాయి కీవే" అనే మరొక దాంట్లో కనిపిస్తున్నాయి. ఈ మార్పులున్న పాటల్లో యతిమైత్రి ఉండడం గమనించవచ్చు. ఈ పాటలోని లయను గమనిస్తే ఆ పాట పాడడానికి ఎంతో అనువుగా ఉంది. వందల సంవత్సరాలుగా ఎందరో తల్లులు పిల్లలను ఆడిస్తూ ఈ పాట పాడుతున్నారు. ఆ పాట విన్న పిల్లలు ఆనందిస్తున్నారు.

ఈ పాటలోని భావం ఇది "ఓ చందమామా, ఓ జాబిల్లి, నువ్వు కోటిపూలు తీసుకొని, కొండలెక్కిరా, బండినిండా బంతి పూలు తీసుకొని బండెక్కిరా! తేనె పట్టును తీసుకొని రథం మీద

రా! వీటనన్నింటిని తీసుకొని వచ్చి మా పాపకివ్వు, మా పాప వీటితో ఆ వేంకటేశ్వరస్వామికి సేవ చేస్తుంది."

ఇక భావపరంగా ఆలోచిస్తే ఈ పాటలో ఎన్నో సొగసులు ఉన్నాయి. ఒక తల్లి తన సంతానం తిరుపతికి వచ్చి స్వామిని పూజించాలని అందులో వర్ణింపబడింది. చందమామను కోటి రకాల పూలు తీసుకొని ఏడు కొండలు ఎక్కిరమ్మని అంటుంది. అలాగే స్వామి దర్శనానికి బంతిపూలు తీసుకొని బండిలో రమ్మని, తేనెను తీసుకొని రథం మీద రమ్మని అంటుంది. కేవలం పూలు, తేనె మాత్రమే కాక అన్నింటిని అంటే స్వామి వారి పూజకు ఉపయోగించే పూజాద్రవ్యాలను తీసుకొని వచ్చి స్వామివారిని దర్శించి పూజించాలని అంటుంది. స్వామిని పూజించడానికి అవసరమైన పూలను, తేనెను, పూజాద్రవ్యాలను చందమామ తెచ్చి తన సంతానానికి ఇవ్వాలని, తన సంతానం వాటితో దేవుని పూజించాలని ఆమె కోరిక. పిల్లలు అవన్నీ సేకరించలేరు కనుక చందమామ వాటిని తెచ్చి ఇవ్వాలని ఆమె ఆకాంక్ష. చందమామ మేనమామ లాంటివాడని, కనుక అతడు వాటిని తీసుకురావడం సమంజసమని ఆ తల్లి అనుకుంటుంది.

పూలు తీసుకొని వచ్చే చందమామ కొండలెక్కి రావాలని, బండెడు బంతిపూలు, కొండలంత కోటిపూలు, రథం నిండా తేనెను తీసుకొని రావాలని ఆ తల్లి సూచిస్తుంది. వాటినన్నింటిని తెచ్చి తన సంతానానికి ఇస్తే, తన సంతానం వాటితో వేంకటేశ్వరస్వామిని పూజించాలని ఆ తల్లి కోరిక. అలా పూజిస్తే ఆ దేవదేవుడు తన బిడ్డకు ఉజ్వల భవిష్యత్తు ఇస్తాడని ఆ తల్లి ఆశిస్తుంది.

తెలుగులో ఈ పాట బహుళ ప్రచారాన్ని పొందింది. ఈ పాటలోని చరణాలను కొద్దిగా మార్చి కొందరు రచయితలు దీనిని మరల కూర్చారు. కొంతమంది మరికొన్ని చరణాలను కలిపారు. ఎవరేమి చేసినా ఈ పాట మాత్రం ఆంధ్రదేశంలో తరతరాలుగా నై పాడుకుంటున్నారు.

....................

# 6. ఏనుగు పాట- గురజాడ అప్పారావు

ప్ర. 1. గురజాడ అప్పారావుగారి గొప్పతనాన్ని వివరించండి.

జ|| గురజాడ అప్పారావు దార్శనికుడైన మహాకవి. గొప్ప సంఘసంస్కర్త. ఆయన విశాఖపట్నం జిల్లా ఎలమంచిలి తాలూకా రాయవరం గ్రామంలో జన్మించారు. బి.ఎ., చదివిన తరువాత గుమస్తాగా, అసిస్టెంట్ లెక్చరర్గా, ఆనంద జగపతి సంస్థానంలో పరిశోధకునిగా, ఆంతరంగిక కార్యదర్శిగా, మద్రాసు యూనివర్శిటీ ఫెలోగా వివిధ ఉద్యోగాలు చేశారు.

క్రొత్త పాతల మేలుకలయికతో నవ్య కవిత్వానికి అడుగుజాడ వేసిన గురజాడ, తెలుగులో పలు ప్రక్రియలకు శ్రీకారం చుట్టిన కవిశేఖరుడు కందుకూరి సాంఘిక విప్లవాన్ని, గిడుగు భాషా విప్లవాన్ని సమన్వయించి సాహిత్యంలో నవ్య విప్లవం తెచ్చిన వైతాళికుడు. మొదటి రోజుల్లో సంప్రదాయ మార్గంలో పద్యాలు, ఖండకావ్యాలు రచించినా, తరువాత కొత్తగాలి పీల్చుకొని, నవచైతన్యంతో నవ్య కవిత్వానికి శ్రీకారంచుట్టారు. ముత్యాలసరాలు అనే నూతన ఛందస్సును కల్పించి, ఆ ఛందస్సులో పలు రచనలు చేశారు.

గురజాడ రచనల్లో పేదవారికి పెద్ద పీట వేయబడింది. కులం కన్నా గుణం మిన్న అని, అధికారులకు మదం ఉండకూడదని ఆయన బోధించారు. ఆయన కవిత్వంలో శైలీనవ్యత, రసపోషణా నైపుణ్యం కనిపిస్తాయి. గురజాడ రచించిన 'దేశభక్తి' గేయం అపూర్వమయింది. అది జాతీయ దృక్పథానికి, సర్వమానవ సౌభ్రాతృత్వానికి, విశాలదృష్టికి, అభ్యుదయ భావాలకు నిలయమని విమర్శకులు భావిస్తారు. లను "న్ని గురజాడ బహుకావ్యాలు రచించిన కవి, రచయిత. కన్యాశుల్కం, దిద్దుబాటు, బిల్హణీయం, కాకులు, డామస్ పితియస్ లవణరాజుకల, కన్యక, దించులంగరు, ముత్యాల సరాలు, సుభద్ర, కొండు భట్టీయం, గేయాలు, చిన్న కథలు, వ్యాసాలు, పూర్ణమ్మ మొదలైన రచనలు తెలుగులో చేశారు. వీరు కొన్ని రచనలు ఆంగ్లంలో చేయడం గమనించదగ్గ విషయం.

గురజాడ కన్యాశుల్కం తెలుగులో గొప్ప నాటకంగా ప్రసిద్ధి పొందింది. అది ఒక కళాత్మకమైన సజీవ నాటకం - తెలుగు జీవితాన్ని, వాతావరణాన్ని మనుషుల మనసుల్ని మనోభావాలను, మానవ స్వభావాలను ప్రజల భాషలో వ్యక్తీకరించిన నాటకం కన్యా శుల్కం, సజీవమైన పాత్రలతో,

సాంఘిక సమస్య ఇతివృత్తంగా రచింపబడిన ఈ నాటకం రచింపబడి శతాబ్దం దాటినా నేటికీ నూతనంగానే ఉంటుంది. అది గురజాడ గొప్పతనంగా భావించుకోవచ్చు. ఇతివృత్త నిర్వహణలో, హాస్యరస పోషణలో, భాషా ప్రయోగంలో, సంభాషణల నిర్వహణలో కన్యాశుల్కానికి తులతూగగల నాటకం తెలుగు సాహిత్యంలో మరొకటి కనిపించదు.

గురజాడ అప్పారావుగారు తెలుగులో పలు ప్రక్రియలకు ఆద్యుడు. ఆయన వ్రాసిన దిద్దుబాటు కథ తెలుగులో మొదటి కథగా చెప్పుకుంటారు. 'ప్రేమ పెన్నిది' అనే గేయం భావకవిత్వానికి పునాదిగా చెప్పుకోవచ్చు. అలాగే ఆయన వ్రాసిన కొన్ని బాల గేయాలు అంతకు పూర్వం ఉన్న బాలగేయాలకంటే భిన్నమైనవిగా చెప్పుకోవచ్చు. గురజాడ రచించిన ఏనుగు పాట బాలసాహిత్యంలో మణిపూస వంటిదని చెప్పుకోవచ్చు.

గురజాడ రచించిన ఏనుగు పాట :

ఏనుగు ఎక్కి మనము
ఎవ్వూరెళదాము?
ఏనుగు ఎక్కి మనము
ఏలూరెళదాము

గుఱ్ఱం ఎక్కి మనము
ఏవ్వూరెళదాము?
గుఱ్ఱం ఎక్కి మనము
గుంటూరెళదాము.
మోటారెక్కి మనము
ఏవ్వూరెళదాము?
మోటూరెళదాము
మోటారెక్కి మనము
విమానమెక్కి మనము
ఏవ్వూరెళదాము

విమానమెక్కి మనము

వెయ్యూళ్ చూదాము

.......................

ప్ర. 2. గురజాడ రచించిన "ఏనుగు పాట"లోని విశేషాలను వివరించండి.

జ. గురజాడ ఆధునిక కవిత్వానికి అడుగుజాడ వేసిన సాహితీవేత్త. సాహిత్యానికి సామాజిక దృక్పథం ఉండాలనే నిబద్ధత కలిగిన రచయిత, సంఘసంస్కరణ కోసం కలం పట్టిన ప్రగతిశీలి. భాషకు సాహిత్యానికి అనంతమైన సేవ చేసి నవయుగానికి యుగకర్తగా కవి పండితుల చేత కీర్తించబడిన మహాకవి. ఆయన తెలుగులో కొన్ని కవితా ప్రక్రియలకు శ్రీకారం చుట్టారు. అందులో దిద్దుబాటు అనే కథ తెలుగులో తొలి కథ కాగా, "ప్రేమ పెన్నిధి" అనే కవిత భావకవిత్వానికి ప్రారంభ కవిత అని చెప్పుకోవచ్చు. జానపద కవిత్వం కాక తెలుగులో బాలకవిత్వం ప్రత్యేకశాఖగా రూపొందడంలో వీరు వ్రాసిన ఏనుగుపాట ప్రముఖ పాత్ర వహించిన పాటగా చెప్పుకోవచ్చు.

బాల కవిత్వానికి ఏదో ఒక ప్రయోజనం ఉండాలని, సామాజిక జ్ఞానం బాలలకు కలిగించాలని గురజాడ భావించాడు. అందుచేతనే ఆయన బాలలకు విజ్ఞానం కలిగించాలనే ఆలోచనతో ఈ పాటను రచించారని చెప్పుకోవచ్చు. బాలసాహిత్యానికి సంబంధించిన గేయ లక్షణాలతో వ్రాయబడిన ఈ బాల అనేకమైన తెలుగు వాచకాలలో చోటుపొంది బహుళ ప్రజాదరణ పొందింది. బాలల ఆదరణకు పాత్రమయింది. ఈ పాట ప్రశ్నోత్తరాల విధానంలో వ్రాయబడింది. అంటే ఇద్దరు వ్యక్తుల సంభాషణ మాదిరిగా దీనిని ఊహించుకోవచ్చు ఆ సంభాషణ ఇలా జరిగిందన్నమాట.

మొదటి వ్యక్తి : ఏనుగు ఎక్కి మనం ఏ ఊరెళదాం?

రెండవ వ్యక్తి : ఏనుగు ఎక్కి మనం ఏలూరెళదాం.

మొదటి వ్యక్తి : గుఱ్ఱం ఎక్కి మనం ఏ ఊరెళదాం?

రెండవ వ్యక్తి : గుఱ్ఱం ఎక్కి మనం గుంటూరెళదాం.

మొదటి వ్యక్తి : మోటారెక్కి మనం ఏ ఊరెళదాం?

రెండవ వ్యక్తి : మోటారెక్కి మనం మోటూరు వెళదాం.

మొదటి వ్యక్తి : విమానమెక్కి మనం ఏ ఊరెళదాం?

రెండవ వ్యక్తి : విమాన మెక్కి మనం వేయి ఊళ్ళు వెళదాం.

ఈ విధంగా ప్రశ్న, దానికి జవాబుతో కూడినట్లు వ్రాయడం వలన ఇది బారి బాలికలకు ఆసక్తిదాయకంగా ఉంటుంది.

ఇది మాత్రా ఛందస్సులో వ్రాయబడిన గేయం. ప్రతి పాదంలో 18 మాత్రలు) ఉండే విధంగా ఇది కూర్చబడింది.

ఏనుగు - ఏలూరు, గుఱ్ఱం గుంటూరు

మోటారు - మోటూరు, విమానం- వెయ్యూళు

ఈ విధంగా యతి మైత్రి కుదిరేటట్లు వ్రాయడం వలన అక్షర సామ్యంతో పాట ఆ చెవులకింపుగా ఉంది. ఈ పాటలో పిల్లలకు రెండు విశేషాలు నేర్పడానికి గురజాడ యత్నించారు. అవి

1. ప్రయాణ సాధనాలు : ఏనుగు, మోటారు గుర్రం, విమానం అనేవి ప్రయాణానికి ఉపయోగించే సాధనాలని పిల్లలు గ్రహిస్తారు. జిజ్ఞాస కలిగిన వారు ఇతర ప్రయాణ సాధనాలను గురించి తెలుసుకోడానికి ప్రయత్నించి బండి, సైకిలు, రైలు, బస్సు, కారు మొదలైనవి కూడా ప్రయాణ సాధనాలని గ్రహిస్తారు.

2. గ్రామ నామాలు : ఒక్కో ప్రయాణం సాధనాన్ని ఎక్కి ఏ ఊరు వెళ్ళాలో పాటలో కవి సూచించారు. అవి ఏలూరు, గుంటూరు, మోటూరు. దీని ద్వారా ఆంధ్రదేశంలోని కొన్ని ఊళ్ళ పేర్లు పిల్లలకు తెలుస్తాయి. అంతేగాక బండి, సైకిలు రైలు, బస్సు, కారు ఎక్కి వాటితో యతి మైత్రి కుదిరే గ్రామ నామాలు ఏమున్నాయే.

తెలుసుకోవడానికి ప్రయత్నించవచ్చు. ఆ విధంగా ఆ తరువాతి కాలంలో ఈ పాటను విస్తరించి వ్రాసిన పాటలు తెలుగులో ప్రచారాన్ని పొందాయి.

ఉదా : బండిని ఎక్కి మనము

ఏ వూరెళదాము ?

బండిని ఎక్కి మనము

బందరు వెళదాము

సైకిలు ఎక్కి మనము

ఏ వూరెళదాము?

సైకిలు ఎక్కి మనము

సాలూరెళదాము.

ప్రయాణ సాధనాల పేర్లు, గ్రామ నామాలను ఉపయోగించి, పిల్లలకు ఆసక్తిదాయకంగా, తాము కూడా ఆ గేయం వంటి గేయాలు వ్రాయాలనే ఉత్సాహం కలిగేటట్లు, కొత్త విషయాలు గ్రహించాలనే జిజ్ఞాస రేకెత్తించేటట్లు గురజాడ వ్రాసిన ఈ గేయం బాలసాహిత్యంలో ప్రత్యేకమయింది. ఇందులో పిల్లలకు అర్ధంకాని మాటలుగాని, తెలియని వస్తువులుగాని, అర్ధంకాని పదాలు కాని లేదు. అటువంటి తేలికయిన పదాలతో ఈ బాలగేయాన్ని రచించిన గురజాడ అప్పారావుగారు ధన్యులు.

.............................

## 7. అమ్మదొంగా! - పాలగుమ్మి విశ్వ సంగ్రహ సమాధాన ప్రశ్నలు

ప్ర. 1. పాలగుమ్మి విశ్వనాథం గురించి వ్రాయండి.

జ। పాలగుమ్మి విశ్వనాథం లలిత సంగీతానికి ప్రచారం కల్పించిన తొలితరం కళాకారుల్లో ముఖ్యమైనవారు. ఆయన ఆకాశవాణిలో చాలాకాలం పనిచేశారు. 15000లకు పైగా పాటలకు సంగీతాన్ని సమకూర్చారు. కృష్ణశాస్త్రి, దాశరథి, నారాయణరెడ్డి వంటి ఎందరో కవుల పాటలకు స్వరాలు సమకూర్చారు. మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, ఎమ్మెస్ రామారావు, చిత్తరంజన్, వేదవతీ ప్రభాకర్ వంటి ముఖ్య కళాకారులు వారి వద్ద చదువుకొన్నవారే.

విశ్వనాథంగారు 1919లో తూర్పు గోదావరి జిల్లా తిరుపతిపురం అనే గ్రామంలో పుట్టారు. ఆంధ్ర సాహిత్యంలో గొప్ప కథకులుగా పేరు పొందిన పాలగుమ్మి పద్మరాజు వీరికి సోదరులు. వారి విద్యాభ్యాసం జరిగే రోజుల్లోనే ఆయనకు సంగీతం అంటే మక్కువ ఏర్పడింది. కుటుంబ సభ్యులుకూడా వారిని ప్రోత్సహించి "సంగీత భూషణ" బిరుదు కలిగిన మర్ల సూర్యనారాయణమూర్తి వద్ద కర్ణాటక సంగీతం నేర్పించారు. మహా మహోపాధ్యాయ ఈమని శంకరశాస్త్రికి శిష్యుడై వీణవాయించడం నేర్చుకున్నారు. మరికొంత కాలం డాక్టర్ ఎస్. రామనాథన్ వద్ద మద్రాసులో సంగీతం నేర్చుకున్నారు.

పాలగుమ్మి విశ్వనాథం ఈమని శంకరశాస్త్రికి సహాయకునిగా చంద్రలేఖ, మంగమ్మ శపథం మొదలైన చిత్రాలకు పనిచేశారు. కాని 1954లో ఆకాశవాణిలో ప్రవేశించడంతో వారి జీవితం మారిపోయింది. ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రంలో స్టాఫ్ ఆర్టిస్టుగా ఉ ద్యోగం ప్రస్థానం మొదలు పెట్టి లలిత సంగీత విభాగానికి ప్రొడ్యూసర్ ఇన్చార్జి 1979లో పదవీ విరమణ చేశారు. ఈ కాలంలో ఆయన ఆంధ్రదేశంలో ప్రముఖులందరితోనూ పనిచేశారు. నాటకాలకు, భక్తి కార్యక్రమాలకు సంగీతం సమకూర్చారు. తెలుగు విశ్వవిద్యాలయం లలిత సంగీత విభాగానికి సిలబస్ తయారు చేశారు.

పాలగుమ్మి విశ్వనాథంగారు సంగీతానికి సంబంధించిన గ్రంథాలు కొన్ని రచించారు. వారు బాల గేయాలు కొన్ని రచించి వాటిని 'అమ్మదొంగా' అనే పేరుతో సంకలనంగా ప్రచురించారు. అమ్మదొంగా అనే కవితా సంకలనం నుండి అమ్మదొంగా గేయం గ్రహించబడింది.

అమ్మదొంగా - పాట

అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగ

అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగ

కొంగట్టుకు తిరుగుతూ ఏవో ప్రశ్నలడుగుతూ

కలకలమని నవ్వుతూ

కాలంగడిపే నిన్ను చూడకుంటే నాకు బెంగ

అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగ

కథ చెప్పేదాకా కంటనిదురరాక

కథ చెప్పేదాక నీవు నిదుర పోక

కథ చెప్పేదాక నన్ను కదలనీయక

మాటతోచనీక మూతిముడిచి చూసేవు

అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగ

అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగ

ఎపుడో ఒక అయ్యా నిన్నెగరేసుకు పోతే

నీవు లేక నా మనసు నీవైపే లాగితే

గువ్వ ఎగిరిపోయిన గూడు నిదురపోవునా

అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగ

అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగ

నవ్వితే నీ కళ్ళు ముత్యాలురాలు

ఆ నవ్వే నిను వీడక ఉంటే అది చాలు

కలతలు కష్టాలు నీదరికే రాక

కలకాలం నీ బ్రతుకు కలలదారి నడవాలి

అమ్మదొంగా నిన్ను చూడకుంటే నాకు బెంగ

............................

ప్ర.2. 'అమ్మదొంగా' గేయంలో కవి మాతృహృదయాన్ని ఎలా ఆవిష్కరించారు?

a జ|| పాలగుమ్మి విశ్వనాథంగారు గొప్ప సంగీత విద్వాంసులు బాలసాహిత్య నిర్మాత. తాను రచించిన గేయాలకు తానే బాణీలను కూర్చుకొని వీనులవిందుగా అందించినారు. వారు రచించిన అద్భుతగేయం "అమ్మదొంగా" అనే పాట.

ఈ పాటలో ఒకతల్లి తన పాప గురించి ఎంత ఆలోచిస్తుందో ఆమె గురించి ఎంత తపన చెందుతుందో, ఆమె భవిష్యత్తు ఎంత ఉన్నతంగా ఉండాలని ఆశపడుతుందో కవి ఆర్ద్రంగా వర్ణించాడు. ఒక పాప తల్లికి కనిపించకుండా ఎక్కడోదాక్కుంది. అప్పుడు కూతురు కనిపించక ఆ తల్లి పడే బాధను ఈ పాట వెల్లడిస్తుంది.

"దాక్కున్న ఓ పాపా! నిన్ను చూడకపోతే నాకు దిగులుగా ఉంటుంది. ఎప్పుడూ నా కొంగుపట్టుకొని నా వెనుకే తిరుగుతుంటావు. రకరకాల ప్రశ్నలు అడుగుతుంటావు.. కలకలమని నవ్వుతూ కాలం గడిపే నిన్ను చూడకపోతే నాకు ఎంతో బెంగగా ఉంటుంది. నేను కథ చెప్పకపోతే నీ కళ్ళకు నిద్రరాదు. నేను కథ చెప్పేదాకా నీవు నిద్ర పోయేదానవుకావు. నీకు కథ చెప్పే దాకా నన్ను కదలనిచ్చేదానవుకావు. కథ తప్ప మరొక మాట మాట్లాడడానికి వీలుకల్పించకుండా మూతిముడుచుకొని చూసేదానివి. అటువంటి నిన్ను చూడక పోతే నాకు దిగులుగా ఉంటుంది.

"ఎప్పుడో ఒక అయ్య వచ్చి నిన్ను పెళ్ళి చేసుకొని ఇక్కడ నుంచి తీసుకొని పోతాడు. నీవు ఇంట్లో లేకపోవడంతో నా మనస్సు నిన్నే తలచుకుంటూ ఉంటుంది. గువ్వలాంటి నువ్వు వెళ్ళిపోతే గూడు వంటి నా మనస్సు నిద్రపోగలదా? లేదు. నిన్నుచూడకపోతే నాకు ఎంతో బెంగగా ఉంటుంది. నువ్వు నవ్వితే నీ కళ్ళు ముత్యాల మాదిరిగా మెరుస్తుంటాయి. ఎప్పుడూ నువ్వు నవ్వుతూనే ఉండాలి. ఆ నవ్వు నిన్ను విడిచి వెళ్ళకూడదు. అదే నాకు పదివేలు సుమా! కలతలు కష్టాలు నీ దగ్గరకు రాకుండా ఉండాలి. కలకాలం నీ బ్రతుకు కలలాగా కలత లేకుండా ఆనందంగా గడిచిపోవాలి."

ఈ గేయం నాలుగు భాగాలుగా కవి రచించారు. మొదటి భాగంలో తన వెంట. తిరుగుతూ, తనను ప్రశ్నలడుగుతూ కలకలమని నవ్వుతూ కాలంగడిపే తన కూతురు బాల్యాన్ని ఆ తల్లి వర్ణించింది. రెండవ భాగంలో కొంచెం వయస్సు వచ్చిన తరువాత కథలు వింటూ, కథలు చెప్పమని వేధిస్తూ, కథలు విని నిద్రపోయే తన పాపను వర్ణించింది. మూడవ భాగంలో వివాహమై కూతురు తన ఇంటినుంచి భర్తతో అత్తవారింటికి వెళ్ళినప్పుడు కూతురుతో తనకు గలిగిన

ఎడబాటును తలచుకొని బాధపడడాన్ని వర్ణించింది. చివరి భాగంలో తన కూతురు ఎప్పుడూ సుఖసంతోషాలతో, కలతలు, కష్టాలు లేకుండా కలకాలం ఉండాలనే తన ప్రేమను వ్యక్తంచేసింది. మూడు వయస్సుల్లో తన కూతురుతో తన అనుభవాలను అనుభూతులను ఆ తల్లి నెమరువేసుకుంది. చివరగా కూతురు జీవితం కలతలు, కష్టాలు లేకుండా తియ్యని కలలాగా సాగాలనే తన అభిలాషను తెలియజేసింది.

ఈ గేయంలోని పదాల కూర్పులో సొగసుదనం కనిపిస్తుంది. "అమ్మదొంగా" అనే పదాన్ని ఆంధ్రదేశంలో ప్రత్యేకమైన సన్నివేశంలో ప్రయోగించారు. ఎవరైనా దాక్కున్నప్పుడు, ఊహించని విధంగా వారు కనిపించినప్పుడు, ఏదైనా ముందుగా ఊహించని సంఘటన జరిగినప్పుడు, అద్భుతమైన విషయం జరిగిన సంఘటన జరిగినప్పుడు దానికి సంబంధించిన వ్యక్తిని ఉద్దేశించి "అమ్మదొంగా" అనడం ఆంధ్రదేశంలో కనిపిస్తుంది. ఆ పదంతో గేయాన్ని ఆరంభించడం వలన పాఠకులు ఆ పాటతో మమేకం చెందుతారు. అలాగే వ్యవహారంలో ఉన్న కొంగట్టుకు తిరగడం, మూతి ముడుచుకోవడం, ఎగరేసుకుపోవడం ముత్యాలు రాలడం వంటి పద సముదాయాలు సందర్భానికి తగినట్లు అతికి పాఠకుల హృదయాలను తాకుతాయి.

రెండవ భాగంలో "నిదుర రాక నిదురపోక - కదలనీయక తోచనీక" అనే పదాలను ప్రయోగించడంతో అంత్యానుప్రాసం అనే శబ్దాలంకారం ప్రయోగించినట్లయింది.కూతురు వెళ్ళిపోయిన తరువాత అమ్మ మనసును గువ్వ వెళ్ళిపోయిన తరువాత గూడుకో పోల్చడం రూపకాలంకారానికి ఉదాహరణ. ఇది చాలా చక్కగా కుదిరిన పోలిక. అలాగే నవ్వితే ముత్యాలు రాలుతాయని చెప్పడం, బ్రతుకు కలలదారిలో నడవాలని చెప్పడం హృదయంగమంగా ఉంది.

అన్నింటినీ మించి ఒక తల్లి తన కూతురును ఎంత అపురూపంగా చూసుకుంటుదో, ఆమెతో గడిపిన సన్నివేశాలను ఎంత మధురంగా మనసులో దాచుకుంటుందో, ఆమె భవిష్యత్తును గురించి ఎలాంటి బంగారు కలలు కంటుందో చెప్పడానికి ఈ గేయం ఒక మచ్చు తునక. వివాహానంతరం అత్తవారింటికి వెళ్లే కూతురుని చూస్తూ కన్నీరు పెట్టే కన్నతల్లి మనసు ఈ గేయంలో రూపుకట్టింది.

భావంలోను, భావ వ్యక్తీకరణలోను, సరళమైన భాషను ప్రయోగించడంలోను, సహజ సన్నివేశాలను వర్ణించడంలోను రచయిత అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. స్వయంగా

రచయిత సంగీతజ్ఞుడు కావడంతో ఈ పాటను చెవికింపుగా పాటను పాడించారు. ఆంధ్ర దేశంలో ఎంతో మంది లలితగీతాలు ఆలపించేవారు ఈ పాటను ఆలపించారని యూట్యూబ్ను చూస్తే తెలుస్తుంది. మంచి సన్నివేశాలతో ఒక మంచి గేయాన్ని వ్రాసి, మంచి సంగీతం కూర్చి బాలలకు అందించిన రచయితను అందరూ అభినందించాల్సిందే.

....................

# 3. కథ

## 9. మిత్రలాభం (జంబుక వృత్తాంతం)

ప్ర. 1. చిన్నయసూరి గురించి వ్రాయండి.

జ|| తెలుగు సాహిత్యంతో కాస్తో, కూస్తో పరిచయం ఉన్న ప్రతి వ్యక్తికి తెలిసిన పేరు పరవస్తు చిన్నయసూరి. వీరు 19వ శతాబ్దానికి చెందిన గొప్ప పండితుడు. మంచి రచయిత. ఆయన తమిళనాడులోని చెంగల్పట్టు జిల్లాలో ఉన్న పెరంబూరులో 1806లో ^ జన్మించారు. వీరి తండ్రి వెంకటరంగ రామానుజాచార్యులు ట్రిప్లికేన్ లోని రామానుజ మఠంలో మఠాధికారిగా ఉండేవారు. ఆయన సంస్కృత ప్రాకృతాలతోపాటు తెలుగు, * తమిళాది భాషలలో మంచి పాండిత్యం ఉన్నవాడు. తల్లి శ్రీనివాసాంబ.

చిన్నయకు 16 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు బడికి వెళ్ళినవాడు కాదు. ఆ తరువాత ఆయన విద్యాభ్యాసాన్ని ప్రారంభించి సంస్కృతాంధ్రాలలో విశేషమైన పాండిత్యాన్ని - సంపాదించాడు. తెలుగులో ప్రామాణికమైన వ్యాకరణం వ్రాయాలనే తలంపుతో వ్యాకరణంపై దృష్టి పెట్టి పరమ ప్రామాణికమైన బాలవ్యాకరణాన్ని రచించాడు. దానికి తెలుగులో 15కి పైగా వ్యాఖ్యాన గ్రంథాలు వచ్చాయంటే సాహిత్యవేత్తలలో దానికి ఎంత అభిమానముందో అర్థం చేసుకోవచ్చు.

చిన్నయ తెలుగు బాలల కోసం ఒక మంచి గ్రంథం మనోహరమైన శైలితో వ్రాయడానికి సంకల్పించారు. సంస్కృతంలోని హితోపదేశం ఆధారంగా ఆయన పంచతంత్రం అనే గ్రంథాన్ని వ్రాయడానికి సంకల్పించారు. అందులో మిత్రలాభం, మిత్రభేదం అనే భాగాలు మాత్రం పూర్తిచేశారు. వారు ఆ రచనలో చూపిన అనితరసాధ్యంగా చెప్పుకుంటారు. దీనిని గురించి తెలుగులో 'పద్యకవితకు నన్నయ, గద్య రచనకు చిన్నయ" అనే పలుకుబడి వచ్చింది.

చిన్నయసూరి అనేక రచనలు చేశారు. అవి:

1. పద్యాంధ్ర వ్యాకరణం. 2. సూత్రాంధ వ్యాకరణం
3. ఆంధ్ర శబ్దానుశాసనం 4. శబ్ద లక్షణ సంగ్రహం
5. ఆంధ్ర ధాతమాల 6. విభక్తిబోధి
7. ఆంధ్ర కాదంబరి 8. అక్షర గుచ్ఛము
9. బాలవ్యాకరణము 10. నీతిచంద్రిక నీతిచ లక్షణ టు ఎంపి
11. నీతిసంగ్రహము.

చిన్నయ పాండిత్యాన్ని గుర్తించిన అర్బత్నాట్ దొర మహాపండితులను పిలిపించి, వారిచే పరిశోధింపజేసి, చిన్నయకు "సూరి' అనే బిరుదు ఇచ్చారు. 'చిన్నయసూరి” అనే అక్షరాలను

బంగారంపై చెక్కించి వారిని సత్కరించారట. ప్ర. చిన్నయసూరి మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో ఆంధ్రోపన్యాసకునిగా పనిచేసి, ఎందరో విద్యార్థులను పండితులుగా తయారు చేశారు. ఆయన "సుజన రంజని" అనే పత్రికకు సంపాదకులుగా ఉండేవారు.

వారి బాలవ్యాకరణంలో చేర్చగా మిగిలిన సూత్రాలను మరికొన్నింటిని చేర్చి ప్రౌఢ వ్యాకరణంగా బహుజనపల్లి సీతారామాచార్యులు ప్రచురించాడని అంటారు. సీతారామాచార్యులు చిన్నయసూరికి శిష్యుడై శబ్దరత్నాకరము అనే నిఘంటువును తయారుచేశాడు. ఇటువంటి దిగంతులైన పండితులు ఎందరో చిన్నయసూరి శిష్యగణంలో ఉండేవారు.

తెలుగులో వ్యావహారిక భాషకు ప్రాధాన్యం ఏర్పడిన తరువాత వ్యాకరణానికి ప్రాముఖ్యత తగ్గిందిగాని, అంతకు పూర్వం బాలవ్యాకరణం చదవని విద్యార్థి ఉండేవాడుకాదని అంటే అతిశయోక్తికాదు. ఇప్పటికీ పాఠశాల స్థాయిలోను, కళాశాల స్థాయిలోను చెప్పే వ్యాకరణ భాగాలైన సంధులకు, సమాసాలకు తగిన సూత్రాలను బాలవ్యాకరణం నుండే గ్రహిస్తారు: బోధిస్తారు.

ఆంధ్రదేశంలో భాషకు నియమాలు ఉండాలని భావించే వారందరూ చిన్నయసూరిని, ఆయన వ్యాకరణాన్ని ప్రామాణికంగా పేర్కొంటారు. భాషాభిమానులు కొందరు ఆయన పేరు మీద సంస్థలు స్థాపించి, ప్రతి సంవత్సరం వారి జయంతులను, వర్ధంతులను నిర్వహించడం మనకందరికీ విదితమే.

చిన్నయసూరి వ్రాసిన నీతిచంద్రిక బాలల కోసం రచింపబడిన నీతి బోధనా గ్రంథం. ఇందులో వారు జంతువులతో, పక్షులతో కథలు నడిపిస్తారు. అంటే నీతిచంద్రికలోని కథల పాత్రలన్నీ పశుపక్ష్యాదులే. అంటే మనుషులకు, పశుపక్ష్యాదుల లక్షణాలను ఆరోపించి ఆయన ఈ కథలు రచించారు. ఆయన శైలి కూడా రమ్యంగా ఉ ంటుంది. ఇప్పటికీ హైస్కూలు స్థాయిలో నీతిచంద్రిక నుండి కొంతభాగాన్ని పాఠ్యాంశంగా ఎంపిక చేయడం గమనించదగిన విషయం.

..............................

ప్ర.1. నీతిచంద్రికను గురించి తెలపండి.

జ.॥ నీతిచంద్రిక అనేది చిన్నయసూరి రచించిన వచన గ్రంథం. నీతిచంద్రిక అనగా నీతులకు వెన్నెలవంటిదని, వెన్నెల వంటి నీతులని వ్యాకరణపరంగా చెప్పవచ్చు. పనిచేసి "ని" అ టారు. చిన్నయసూరి సంస్కృతంలో 5 భాగాలు ఉంటాయి. అవి :

1. మిత్రలాభం 2. మిత్ర భేదం
3. సంధి, విగ్రహము 4. లబ్ధనాశము
5. అసంప్రేక్ష్య కారిత్వము

వీనిలో మిత్రలాభం, మిత్రభేదం మాత్రం చిన్నయసూరి రచించాడు. అందుకే దానికి పంచతంత్రం అని పేరు కాకుండా, 'నీతిచంద్రిక' అని పేరు పెట్టాడు.

నీతిచంద్రికలోని పాత్రలన్నీ, పంచతంత్రంలో మాదిరిగా పశుపక్ష్యాదులే. పశు పక్ష్యాదులకు మానవుల లక్షణాలను ఆరోపించి, ఈ కథలను వ్రాయడం జరిగింది. ఈ కథల ద్వారా పిల్లలకు మానవులకు సంబంధించిన నీతిసూత్రాలను, జీవన విధానాలను బోధించడం ప్రధాన విషయం. తద్వారా పిల్లలను ఉత్తములుగా నీతిమంతులుగా తీర్చిదిద్దడం దీని లక్ష్యం.

చిన్నయసూరి బాల వ్యాకరణంలోని సూత్రాలకు లక్ష్యంగా నీతిచంద్రికను రచించాడని కొందరు భావిస్తారు. సలక్షణమైన గ్రాంథికభాషలో, ఆసక్తిదాయకంగా ఎలా రచించవచ్చో నీతిచంద్రిక తెలియజేస్తుంది. ఇందులోని శైలిరమ్యంగా ఉంటుంది. చిన్నయసూరి నీతిచంద్రికను అనుసరించడానికి తరువాతి కాలంలో ఎందరో రచయితలు.ప్రయత్నించారుగాని సఫలీకృతులు కాలేకపోయారు. ఆ శైలిని అందుకోలేకపోయినా కందుకూరి వీరేశలింగం, కొక్కొండ వెంకటరత్నంగార్లు చిన్నయసూరి వ్రాయగా మిగిలిన భాగాలను కొంతపూర్తి చేశారు. నీతిచంద్రికలోని కథాభాగాలను విద్యార్థులకు పరిచయం చేసే ఉద్దేశంతో వివిధ తరగతులకు పాఠ్యాంశాలుగా గ్రాంథికభాషలో రచింపబడిన వచనపు తీరుతెన్నులను పరిచయం చేయడానికి నీతిచంద్రికలోని జంబుక వృత్తాంతాన్ని ఎన్నుకున్నారు. లోభత్వం ఎంతటి అనర్థదాయకమో ఈ కథ నిరూపిస్తుంది.

.............................

ప్ర. 2. జంబుక వృత్తాంతమును తెల్పునది.

(లేదా)

లోభము వలన కలుగు పరిణామమును తెలుపు కథను పాఠ్యభాగము ద్వారా వివరించండి.

(లేదా)

లోభముతో నక్క నశించిన విధమును వ్రాయండి.

జ॥ కళ్యాణ కటకమనే పట్టణంలో బైరవుడు అనే కిరాతుడు ఉండేవాడు. అతడు ఆ నగరానికి సమీపంలో ఉండే జంతువులను వేటాడి జీవించేవాడు. అతడు ఒకనాడు, వేట కోసం విల్లు, బాణాలు, వలలు, చిక్కము మొదలయిన వేట పరికరములు తీసుకొని అడవికి వెళ్ళాడు. అతనికి ఒక లేడి కనిపించగా దానిని చంపి, మరొక జంతువు కోసం ఒక చోట మచ్చుపెట్టి, మాటుగా పొంచి చూడసాగాడు. కాసేపటికి మదించిన పందీ ఒకటి చిన్నకొండ లాగా ఆ ప్రాంతానికి వచ్చింది. దానిని చూచిన వేటగాడు తన అదృష్టం పండినదని అనుకున్నాడు.

వేటకాడు తన వద్దనున్న లేడి శవాన్ని పక్కనపెట్టి వింటిని ఎక్కుపెట్టి, బాణాన్ని సంధించి పందిమీద ప్రయోగించాడు. బాణం తగిలిన ఆ పంది కోపంతో వేగంగా వచ్చి తన కొమ్ములతో వేటగాడిని తాకింది. దాని దెబ్బకు వేటగాడు మొదలు నరికిన చెట్టులా? నేలవ్రాలాడు. ప్రాణాలు పోయాయి. బాణపు దెబ్బకు వందికూడా నేలబడి ప్రాణాల కోల్పోయింది. పంది కిందపడినప్పుడు దాని క్రిందపడి ఒకపాము కూడా మరణించింది. అప్పుడక్కడ వేటగాడు, లేడి, పంది, పాముల యొక్క శవాలు పడి ఉన్నాయి.

అప్పుడు అక్కడికి ఒక నక్క వచ్చింది. దాని పేరు దీర్ఘరావము. ఆకలితో ఉన్న ఆ నక్కకు క్రిందపడి ఉన్న నాలుగు శవములు కనిపించినవి. అప్పుడది "ఈ రోజు నాకు పుష్కలముగా భోజనము దొరికినది ఈ మాంసముతో మూడు నెలలు గడుపవచ్చును. కిరాతుని మాంసముతో ఒక నెల, లేడి, పంది మాంసములతో రెండు నెలలు గడచిపోవును. ఒక రోజునకు ఈ పాము, చాలును. మొట్టమొదట ఆకలికి వింటినారిని ఆహారంగా గ్రహిస్తాను" అనుకుంటూ వింటి దగ్గరకు వెళ్ళి, దాని నారిని కొరికింది. నారి తెగిపోగానే విల్లు బెట్టు సడలి నక్క రొమ్ముకు తీవ్రంగా తాకింది ఆ దెబ్బకు నక్క నేల కూలింది. విలవిల కొట్టుకొనుచు ప్రాణాలు విడిచింది. కంటి ముందు అంతటి ఆహారము ఉన్ననూ లోభత్వము వలన నక్క తన ప్రాణాలకు తానే ముప్పు తెచ్చుకున్నది అని జంబుక వృత్తాంతము తెలియజేస్తుంది.

..................................

## 11. కాశీ మజిలీ కథలు -యజ్ఞశర్మ కథ

ప్ర. 1. కాశీమజిలీ కథల గురించి తెలపండి.

జ.॥ 'కాశీవ జిలీ కథలు' అనే పేరుతో అనేక కథలను కలిపి సంకలనంగా రచించిన రచయిత మధిర సుబ్బన్న దీక్షిత కవి. ఆయన దీనిని 12 భాగాలుగా రచించారు. ఒకప్పుడు ఇప్పటి మాదిరిగా రవాణా సౌకర్యాలు ఉండేవికావు. ఆ రోజుల్లో అరణ్యాలగుండా కాలినడకన కాశీ

చేరుకోవాలి. కాశీ వెళ్ళిన వారు కొందరు తిరిగివచ్చేవారు కాదు. మార్గ మధ్యంలో క్రూర జంతువుల బారిన పడి మరణించడమో, అనారోగ్యంతో చనిపోవడమో జరిగేది. అందుచేతనే "కాశీకి వెళ్ళినవాడు. కాటికి వెళ్ళినవాడు' - అనే సామెత పుట్టిందవి. అలాంటి రోజుల్లో మణిసిద్ధుడు అనే విద్యావంతుడైన బ్రాహ్మణుడు కాశీకి వెళ్ళాలని భావిస్తారు. నదులు, కొండలు, అడవులు ఉండే మార్గంలో ప్రయాణం కనుక ఎవరైనా తోడు వస్తే బాగుంటుందని ఆశిస్తాడు. కాని ఎవరూ ముందుకు రారు. కాని ఆ ఊరి శివారులో జీవించే కోటప్ప అనే పశువులకాపరి మణిసిద్ధునితో వెళ్ళడానికి అంగీకరిస్తాడు. మార్గమధ్యంలో తనకు వింత వింత కథలు చెప్పి తనకు అలసట లేకుండా చేస్తానంటేనే వస్తానని కోటప్ప షరతు విధిస్తాడు. మణిసిద్ధుడు అంగీకరిస్తాడు. వారిద్దరూ మజిలీలు చేసుకుంటూ కాశీకి చేరుకోవడం ప్రధాన కథకాగా, మధ్యలో కోటప్ప షరతు ప్రకారం మణిసిద్ధుడు చెప్పే కథలు, ఉప కథలు, గొలుసు కట్టు కథలు అన్నీ కలిపి కాశీమజిలీ కథలు అయ్యాయి. ఈ కథలో పతివ్రతల ప్రభావం, దుష్ట వనితల మోసాలు, మంచివారితో మైత్రి వలన కలిగే లాభాలు, చెడ్డవారితో స్నేహం వలన కలిగే నష్టాలు, దేశాటనం వలన కలిగే జ్ఞానం, రాజనీతి, దానాలు చేసే వారి లక్షణాలు, లోభుల యొక్క ప్రవృత్తి మొదలైన విశేషాలు అనేకం వర్ణింపబడ్డాయి. వీనితోపాటు చారిత్రక పురుషులైన కృష్ణదేవరాయలు, భోజరాజు, శంకారాచర్యులు, పురాణ పురుషులైన నారదుడు, ప్రహ్లాదుడు మొదలైన చరిత్రలు సందర్భానుసారంగా వర్ణితమయ్యాయి.

కాశీమజిలీ కథలు మొదటిసారి 1926లో ముద్రించబడింది. సుబ్బన్న దీక్షితులు మొదటి పది భాగాలను తాను రచించానని, ఆ తరువాత రెండు భాగాలను పూర్తి చేస్తానని తొలుత చెప్పారు. 12 భాగాలుగా ముద్రించబడిన 300 పైగా కథలు ఉన్నాయి.

కాశీ మజిలీ కథలకు ఆంధ్రదేశంలో విశేషమైన ప్రాచుర్యం లభించింది. పాఠకులకు ఆసక్తిని కలిగించే విధంగా కథలు ఉండడంవల్ల అవి తెలుగు సాహిత్యంలో చెరగని ముద్రవేసి చిరస్థాయిగా నిలిచిపోయాయి.

కాశీ మజిలీ కథల ఆధారంగా తెలుగులో అనేక సినిమాలు నిర్మించారు. కీలుగుర్రం, పాతాళభైరవి, నవ్వితే నవరత్నాలు, గులేబకావళి కథ అనే సినిమాలకు మూలకథ కాశీమజిలీ కథలనుంచే స్వీకరించారు. ఆ సినిమాలన్నీ ప్రజల మన్నలను పొందిన సినిమాలను

తెలుగువారందరికీ తెలుసు. సాహిత్యరంగంలో కూడా అనేకమంది రచయితలు కాశీమజిలీ కథల స్ఫూర్తితో పేదరాశి పెద్దమ్మ కథలు, చందమామ కథలు, మర్యాదరామన్న కథలు మొదలైన బాలల కథలను సృష్టించారు. ఈ కథల్లో కాశీ మజిలీ కథల్లోని శైలి, నాటకీయం శిల్పం కనిపిస్తాయి.

నమస్తే తెలంగాణ అంతర్జాల పత్రికల్లో కాశీమజిలీ కథలను ధారావాహికగా కూడా ప్రచురించారు. సుభాషితం వారు కాశీ మజిలీ కథలను ఆడియో రూపంలో అందరికీ అందుబాటులోకి తెచ్చారు అలాగే సుమన్ టి.వి., ఫన్ జోస్ వంటి కొన్ని దృశ్య మాధ్యమాలలో ఈ కథల ఆధారంగా ధారావాహికలు చిత్రించి పిల్లలకు అందించాయి. యూట్యూబ్ ద్వారా కూడా ఈ కథలు అందరికీ అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ కాశీమజిలీ కతలకు ఉన్న ప్రాచుర్యాన్ని తెలియజేస్తాయి.

ప్రసిద్ధ సాహితీవేత్తలైన చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి, మానవల్లి రామకృష్ణ కవి వంటివారు కాశీ మజిలీ కథలను రసవంతములని, పరమార్థ బోధకాలని, ప్రాచీన కావ్యాలకు ఏమీ తీసిపోవని కొనియాడారు.

1868లో జన్మించిన మధిర సుబ్బన్న దీక్షితులు 1928లో పరమపదించారు. ఎంతకాలం గడిచినా కాశీ మజిలీ కథలు నిత్యనూతనాలే. పఠించి ఆనందింపదగినవే.

.......................

ప్ర. 2. యజ్ఞశర్మ కథను సంగ్రహంగా వ్రాయండి.

(లేదా)

దానానికి ద్రవ్యశుద్ధి, పాత్రశుద్ధి అవసరమని ఎలా నిరూపిస్తావు?

(లేదా)

దానానికి ద్రవ్యశుద్ధి, పాత్రశుద్ధి యొక్క ప్రాధాన్యాన్ని నిరూపించండి.

జ.భోజుని రాజ్యంలో యజ్ఞశర్మ అనే పండితుడు ఉండేవాడు. అతడు అన్ని శాస్త్రాలు చదివిన వాడేగాని నిత్య దరిద్రుడు. ఇంట్లో జరుగుబాటు ఉండేదికాదు. ఒక రోజు అతని భార్య ఆ రోజు తినడానికేమీ లేదని, రాజాస్థానానికి వెళ్ళి డబ్బు తెమ్మని బలవంతం చేస్తుంది. రాజు ఇచ్చే సొమ్ము పాపిష్టి సొమ్మని, ఆ పాపం తాను చేయలేదని యజ్ఞశర్మ చెప్పినా, అతని భార్య వినలేదు. భార్య మాటలు భరించలేక యజ్ఞశర్మ రాజాస్థానానికి బయలుదేరి వెళ్ళాడు.

చిరుగులతో ఉన్న శాలువాను భరించి వచ్చిన యజ్ఞశర్మను చూచి ద్వారపాలకులు నవ్వుకుంటూ, భోజుని ముందు ప్రవేశపెట్టారు. తన రాజ్యంలో దరిద్రుడైన పండితుడున్నందుకు భోజుడు బాధపడ్డాడు. ఇన్నాళ్ళూ తన నెందుకు కలవలేదని ప్రశ్నించాడు. అతడు కోరినంత ధనం ఇమ్మని కోశాధికారికి చెప్పాడు. “మీ కష్టార్జితమైన ధనమిస్తేనే తీసుకుంటాను. ఇతరమైన దానిని తీసుకోలేను. పాపద్రవ్యం తీసుకొని పాపాన్ని మూటగట్టుకోలేను" అని యజ్ఞశర్మ అన్నాడు. భోజుడు అతనికి సాయం చేయలేనందుకు బాధపడుతూ మరునాడు రమ్మని, ఏదయినా కష్టార్జితమైన సొమ్మే చూసి ఇస్తానని చెప్పి పంపించాడు.

ఆ రోజు రాత్రి రాజు రహస్యమార్గం గుండా కోట దాటి కూలివాని వేషంలో సమ్మెట కొట్టే పనికి కుదిరాడు. యజమాని తిట్లు తింటూ తెల్లవారే వరకు సమ్మెట కొట్టాడు. చేతులు బొబ్బ లెక్కి రక్తం కారసాగాయి. రాత్రి భోజుడు చేసిన పనికి ఆ యజమాని పదహారు రాగి డబ్బులు కూలిగా ఇచ్చాడు. ఉదయమే వచ్చిన యజ్ఞశర్మకు భోజుడు తన చేతులు చూపించి "రాత్రంతా సమ్మెట కొడితే పదహారు డబ్బులు ఇచ్చారు. ఇది నా కష్టార్జితం. ఇంత స్వల్పధనం ఇవ్వడానికి సిగ్గుగా ఉంది. దీనితో ఒక పూట తిండి కూడా రాదు. మీ నియమాన్ని విడిచి మేమిచ్చే రాజద్రవ్యం స్వీకరించండి" అన్నాడు.

తాను జీవితంలో ఎప్పుడూ పాపపు సొమ్ము తీసుకోలేదని భోజుడు కష్టపడి తెచ్చిన సొమ్ము వాలని అంటూ ఆ డబ్బును యజ్ఞశర్మ స్వీకరించి భోజుని ఔదార్యాన్ని కీర్తిస్తూ వెళ్ళిపోయాడు. యజ్ఞశర్మ భార్య సోమిదేవి యజ్ఞశర్మ అపారమైన ధనం తీసుకొని వస్తాడని ఎదురు చూస్తూ ఉంది. యజ్ఞశర్మ తాను తెచ్చిన పదహారు రాగి డబ్బులు ఆమెకిచ్చాడు. అది భోజుని కష్టార్జితమని చెప్పాడు. సోమిదేవికి కోపం వచ్చింది. ఆమె ఆ అల్పధనాన్ని నిప్పుగుండంలో వేసి రాజును, భర్తను నిందించింది. తాను చెడు దానాన్ని స్వీకరించనని, ఇంతకంటే అధికమైన సొమ్ము సంపాదించలేదని విష్ణుశర్మ బదులు చెప్పి అగ్ని గుండాన్ని సరి చేయసాగాడు. కాని విచిత్రంగా సోమిదేవి నిప్పుల్లో పడవేసిన రాగి డబ్బులు బంగారు నాణాల్లాగా మెరుస్తూ కనిపించాయి. ఆయన భార్యను పిలిచి "ఇవి భోజుడిచ్చిన రాగి నాణేలు. బంగారు నాణేలుగా మారాయి. కూలి పని చేసి సంపాదించిన డబ్బు కదా! ద్రవ్యశుద్ధి జరిగి బంగారు నాణేలుగా మారి పోయాయి. దానానికి ద్రవ్యశుద్ధి, పాత్ర శుద్ధీ కలిగితే అణువైనా బంగారమవుతుంది" అని

చెప్పాడు. ఆమె అతని మాటలు పట్టించుకోలేదు. ఉన్న సొమ్ముతో ఏవో కొద్ది రోజులు గడుస్తాయిలే అనుకుంది. మరునాడు అవసరం వచ్చి సోమిదేవి ఒకనాణేన్ని అమ్మివేసింది. తరువాత లెక్క పెడితే పదహారు నాణేలు అలాగే ఉన్నాయి. అప్పుడు సోమిదేవి ద్రవ్యశుద్ధి నిజమని నిమ్మ "మీ మాట నిజమే! నిన్న వీనిలో ఒక దానిని అమ్మినా మళ్ళీ అన్ని ఉన్నాయి. ఇది అక్షయాలు కాబోలు" అని భర్తతో అన్నది. క్రమంగా ఆ దంపతులు బంగారు నాణేలు అమ్ముతూ మేడలు కట్టారు. భూములు కొని తోటల పెంచారు. ధనికులై వైభవంగా జీవించసాగారు.

కొంత కాలం తరువాత భోజుడు ఆ దారిన వెళుతూ విలాసవంతమైన ఆ మేడలను చూచి అవి ఎవరివని అడిగాడు." యజ్ఞశర్మ అనే బ్రాహ్మణుడవని చెప్పారు. భోజునికి యజ్ఞశర్మ గుర్తుకు వచ్చాడు. కటిక పేదవాడయిన అతనికి ఇంత సంపద ఎలా వచ్చింది కాని అనుకున్నాడు. అతడు ధనవంతుడై ఉండి కూడా తన దగ్గర అబద్ధమాడి తన చేత ఒక రాత్రి అంతా కూలిపనిచేయించాడా అని అనుమానించాడు. యజ్ఞశర్మను పిలిపించి ఈ సంపద అంతా నీకు ఎక్కడిది? అని ప్రశ్నించాడు. అప్పుడు యజ్ఞశర్మ "మహారాజా! ఇదంతా మీరు ఇచ్చిన దానం వలన వచ్చిందే! మీరు కష్టించి సంపాదించడం వలనడబ్బులకు ద్రవ్యశుద్ధి ఏర్పడింది. నాకున్న పాండిత్య వలన దానికి పాత్రశుద్ధి జోడయింది. ద్రవ్యశుద్ధి, పాత్ర శుద్ధి కలవడంవలన ఈ సొమ్ము అక్షయమయింది. మీకు నమ్మకం కుదరకపోతే ఇంట్లో రండి, చూపిస్తాను అన్నాడు భోజునితో,

యజ్ఞశర్మ భోజుని తన నివాసంలోనికి తీసుకుపోయి అగ్నిగుండంలోని బంగారు. నాణాలను చూపించాడు. వానిలో ఒకదానిని ఖండించినా ఎప్పటిలాగే అన్ని నాణేలు ఉండడాన్ని నిరూపించాడు. భోజుడు మరింత ఆశ్చర్యపోయాడు. "నిజమే! దానానికి ద్రవ్యశుద్ధి అవసరమని గ్రహించాను. నేను లక్షల కొద్దీ ధనాన్ని దానం చేసినా, దాని ఫలం ఈ దానానికి సమంకాదు. అలాగే పాత్రశుద్ధి కూడా!" అని యజ్ఞశర్మతో చెప్పి ఆనందంగా ఆ ఇంటినుంచి వెళ్ళిపోయాడు.

..................................

ప్ర.3. యజ్ఞశర్మ కథ ద్వారా భోజుని గొప్పతనాన్ని, వ్యక్తిత్వాన్ని వివరించండి.

జ. భోజుడు ధారా నగరానికి రాజు. కవులకు, పండితులకు కల్పవృక్షంలా కోరికలు నెరవేర్చేవాడు. తన రాజ్యంలో పేదరికం అనుభవించే పండితులు ఉండకూడదని ఆయన భావన. ఒకవేళ అలాంటి పేదలు ఉన్నట్లు తెలిస్తే ఆయన వారికి సంపదలు దానంగా ఇచ్చి వారి దారిద్ర్యాన్ని పోగొట్టేవాడు. అసలు ఆ నగరంలో దరిద్రులెవరైనా ఉ న్నారంటే అది తనకు అవమానంగా భావించేవాడు.

అలాంటి రాజు దగ్గరకు ఒకరోజు ఒక బ్రాహ్మణుడు వచ్చాడు. అతని పేరు యజ్ఞశర్మ. "నేనీ పురంలో ఉండే పండితుడను, శాస్త్రాలన్నీ చదివాను. అగ్నిష్టోమం చేశాను. అగ్ని గృహాన్ని ఆశ్రయించడం తప్ప మరొక పని చేయను. దరిద్రంతో బాధపడుతున్నాను" అని చెప్పాడు. తన ఊళ్ళో దరిద్రుడైన బ్రాహ్మణుడున్నందుకు భోజుడు బాధపడ్డారు. కోశాధికారిని పిలిచి ఆ బ్రాహ్మణునకు కోరినంత ధనం ఇవ్వమని ఆజ్ఞాపించాడు. అప్పుడు యజ్ఞశర్మ "నేనింత కాలం ఇందుకే మీవద్దకు రాలేదు. రాజద్రవ్యం నాకు వద్దు. పీ కష్టార్జితమేమయినా ఉంటే అది ఇవ్వండి. అది కొంచెమయినా ఫరవాలేదు" అన్నాడు. దానికి భోజుడు "నా దగ్గర కష్టార్జితమేమీ లేదు. రాజ్యం నాదయినప్పుడు రాజ్యంలోని ధనం నాడేకదా! నన్ను బాధించకుండా ధనం తీసుకొని వెళ్ళు" అన్నాడు. అందుక బదులుగా యజ్ఞశర్మ "నేను ఉపవాసమయినా చేస్తానుగాని పాపద్రవ్యాన్ని తీసుకోను మీ దగ్గర కష్టపడి సంపాదించిన సొమ్ము ఉంటే ఇవ్వండి. లేదంటే వెళ్ళిపోతాను" అచెప్పాడు. భోజుడు ఆశ్చర్యపోయాడు. అతని దరిద్రాన్ని ఎలా పోగొట్టాలా అని ఆలోచించాడు. "రేపు ఉదయం రండి. ఏదయినా చూచి ఇస్తాను" అంటూ యజ్ఞశర్మను పంపించాడు. కష్టపడి ఏదయినా రాత్రికి సంపాదించి, మరునాటి ఉదయం పండితునికి ఇవ్వాలని నిశ్చయించుకున్నాడు.

ఆ రాత్రి రహస్య మార్గం గుండా కోట విడిచి మారువేషంలో బయటకు వెళ్ళిన రాజు సమ్మెట కొట్టే పనికి కుదిరాడు. చేతకాని పని కావడంచేత యజమాని చేత చీవాట్లు తింటూ తెల్లవారే వరకు పనిచేశాడు. యజమాని అతనికి పదహారు రాగి నాణేలు కూలిగా యిచ్చాడు. అప్పటికి భోజుని చేతులు బొబ్బలెక్కి నెత్తురు కారుతున్నాయి. కూలివాళ్ళ కష్టం రాజుకు తెలిసివచ్చింది. ఈ కొద్ది సొమ్ముతో పండితుని దరిద్రం ఎలా తీరుతుంది. అని బాధపడ్డాడు. ఇంత కంటే మరేమీ చేయలేకపోతున్నందుకు విచారించాడు. ఉదయం వచ్చిన పండితునితో రాత్రి తాను చేసిన

పనిని, ఆ కష్టానికి వచ్చిన సొమ్మును చెప్పి ఆ డబ్బు ఇస్తూ "ఇంత తక్కువ డబ్బు ఇవ్వడానికి సిగ్గుగా ఉంది. ఇది ఒక పూటకయినా - చాలాదేమో! ఈ నియమాన్ని విడిచి రాజద్రవ్యం స్వీకరించండి. మా రాజ్యంలో మీరు దారిద్ర్యంతో బాధపడుతున్నారంటే నాకు బాధగా ఉంది" అన్నాడు భోజుడు. "నా జీవితం సగం గడచిపోయింది. నేనింత వరకు పాపపు సొమ్ము తీసుకోలేదు. మీరిచ్చిన ఈ సొమ్ము నాకు చాలు. ఈ సొమ్ము కోసం మిమ్ము కష్టపెట్టాను. నా కోసం కష్టపడిన మీ ఔదార్యం - మెచ్చుకోదగింది. దీని వలన మీకు పుణ్యం నాకు పాపం" అంటూ భోజునికి నమస్కరించి, 3 సొమ్ము తీసుకొని వెళ్ళిపోయాడు.

కష్టపడి భోజుడు సంపాదించిన సొమ్ముకు ద్రవ్యశుద్ధి ఏర్పడడంచేత, గొప్ప - పండితుడైన యజ్ఞశర్మ పాత్రుడవడం వలన పాత్రశుద్ధి కలిగి రాగి నాణేలు బంగారు - వాణేలుగా మారి అక్షయమయ్యాయి. అక్షయమైన ఆ బంగారు నాణేలు అమ్మి యజ్ఞశర్మ - మేడలు కట్టాడు. భూములు కొన్నాడు. తోటలు పెంచాడు. విలాసంగా జీవించసాగాడు.

ఒక రోజు ఆ దారిన వెళుతూ భోజుడు యజ్ఞశర్మ మేడలను చూచి ఆగిపోయాడు. ఆ మేడలు ఎవరివని ప్రశ్నిస్తే యజ్ఞశర్మవని చెప్పారు. భోజునకు యజ్ఞశర్మ అంటే తన వద్దకు వచ్చిన పేద బ్రాహ్మణుడు గుర్తుకు వచ్చాడు. అంతే పేదవాడికి ఇంత భాగ్యం ఎలా వచ్చింది? అతడు ధనవంతుడై ఉండి కూడా తనతో అబద్ధమాడాడా?- ఇలా అనుకుంటూ యజ్ఞశర్మ మేడలోనికి వెళ్ళాడు. యజ్ఞకర్మతో 'ఈ సంపదంతా నీకు ఎక్కడిది?" అని ప్రశ్నించాడు. "మీరు ఇచ్చిన దానం వల్ల ఇంత సంపద వచ్చింది ద్రవ్యశుద్ధి, పాత్రశుద్ధి కలిసి అక్షయమయ్యాయి" అన్నాడు యజ్ఞశర్మ. తాను ఇచ్చిన రాగి నాణేలు బంగారు నాణేలుగా మారడం, ఎంత ఖండించినా అవి ఎప్పటి మాదిరిగా అన్నే ఉండడం చూచి భోజుడు మరింతగా ఆశ్చర్యపోయాడు. దానానికి ద్రవ్యశుద్ధి, పాత్రశుద్ధి అవసరమని గుర్తించిన భోజుడు తాను చేసిన లక్షల కొద్దీ దానానికి ద్రవ్యశుద్ధి, పాత్రశుద్ధి లభించలేదని, యజ్ఞశర్మ చేసిన దానానికి మాత్రమే అవి రెండు కలిశాయని గ్రహించాడు. భోజుడు ఉదారుడు, దానశీలి. యాచకులను ఉత్తచేతులతో పంపేవాడుకాదు. యోగ్యడయిన యాచకుడు అడిగితే తాను ప్రభువు అయినా శారీరక శ్రమ చేసి అతని కోరిక నెరవేర్చే ఉత్తముడు. తాను ద్రవ్యశుద్ధిని, పాత్రశుద్ధిని పాటించడం వలన యజ్ఞశర్మ ధనవంతుడయ్యాడని తెలిసి, స్వయంగా చూసి ఆనందించిన ఉదాత్త స్వభావి. పరోపకారమే

పరమావధిగా భావించి కవి పండితులను, యాచకులను సంతోషపరచడం చేతనే భోజుని పేరు శతాబ్దాలు గడిచినా శాశ్వతంగా నిలబడిపోయింది.

................................

ప్ర. 4. యజ్ఞశర్మ గుణశీలాలను తెలపండి.

(లేదా)

యజ్ఞశర్మ వ్యక్తిత్వాన్ని నిరూపించండి.

జ॥ యజ్ఞశర్మ శాస్త్ర విద్యలన్నీ చదివిన బ్రాహ్మణుడు. అగ్నిష్టోమం చేసేవాడు. అగ్ని గృహాన్ని ఆశ్రయించడం తప్ప మరొక వ్యాపకం లేనివాడు. రాజద్రవ్యం పాప విత్తమని, శరీరాన్ని పోషించుకోడానికి అలాంటి సొమ్ము తీసుకోకూడదని అతని నమ్మకం. అందుచేత యజ్ఞశర్మ దారిద్ర్యంచే బాధపడుతున్నా రాజు దగ్గరకు వెళ్ళలేదు. కుటుంబం జరగడం లేదని భార్య బాధపడుతున్నా, నిందలు వేస్తున్నా రాజ దర్శనం చేసుకోలేదు. భగవంతుడే తమ బాధ్యత తీసుకుంటాడని అతని నమ్మకం. భగవంతుని గాఢంగా నమ్మేవాడు కాబట్టే నగరంలోని పండితులందరూ భోజరాజును దర్శించి డబ్బును దానంగా పుచ్చుకొని చీకు చింతా లేకుండా జీవిస్తున్నా. తాను మాత్రం భోజుని దర్శించడానికి ఇష్టపడలేదు. దరిద్రంతో జీవించడానికే మొగ్గుచూపాడు.

యజ్ఞశర్మ భార్య పేదరికాన్ని చాలా కాలం భరించింది. కాని నూకలు కూడా దొరకకపోవడంతో ఉపవాసం ఉండవలసిన స్థితిలో భర్తను నిలదీసింది. భార్యాబిడ్డలను పోషించకపోవడం మహా పాపమని గుర్తుచేసింది. తప్పని పరిస్థితుల్లో పెట్టెలో ఉన్న చిరిగిన పాత శాలువాను కప్పుకొని భోజుని ఆస్థానానికి వెళ్ళాడు. రాజును దర్శించి తన పాండిత్యం గురించి, తన దారిద్ర్యం గురించి చెప్పుకున్నాడు. తన రాజ్యంలో ఒక పండితుడు దారిద్ర్యంతో బాధపడుతంటే అది తనకు అపఖ్యాతిని కలిగించే విషయమని చెప్పి కోశాధికారిని పిలిచి యజ్ఞశర్మ కోరినంత ధనాన్ని ఇవ్వమన్నాడు. తనకు రాజద్రవ్యం అవసరంలేదని, రాజుగారి కష్టార్జితాన్ని ఇమ్మని అడిగాడు. రాజుగారి కష్టార్జితమేమీ లేదని, రాజ ద్రవ్యం మాత్రమే ఉందని, తాను రాజు కాబట్టి అది తనదే కనుక దానిని స్వీకరించమని రాజు అడిగాడు. తాను ఉపవాసమైనా చేస్తానుగాని పాప ద్రవ్యం

స్వీకరించనని యజ్ఞశర్మ నిర్భయంగా చెప్పాడు. కష్టార్జితం లేకపోతే తిరిగి వెళ్ళిపోతానని అన్నాడు. అతని నిర్ణయం ఎంత ధృఢమైనదో, అతని నిశ్చయం ఎంత కఠోరమైనదో ఈ సన్నివేశం ఋజువు చేస్తుంది.

తని శర్వ "రవ్వై భోజుడు యజ్ఞశర్మను మరునాడు రమ్మని చెప్పాడు. నాటి రాత్రి భోజుడు మారువేషంలో రాజ్యంలోనికి వెళ్ళి ఒక లోహకారుడి వద్ద రాత్రి అంతా సమ్మెట కొట్టడానికి సిద్ధపడ్డాడు. సమ్మెట కొట్టడం అలవాటు లేకపోవడం వలన అతని చేతులు బొబ్బలెక్కాయి. నెత్తురులు చిమ్మాయి అయినా పూర్తి చేసి కూలిగా అతనిచ్చిన పదహారు రాగి డబ్బులు పాప కం. నెబ్రం చెడు రంగా తీసుకొని అంతఃపురానికి చేరాడు. అంత స్వల్ప ధనం యజ్ఞశర్మకు ఇవ్వడానికి సిగ్గుపడ్డాడు. కాని గత్యంతరం లేక తిరిగి వచ్చిన యజ్ఞశర్మ ఆ ధనాన్ని సంపాదించడానికి తాను పడిన కష్టాన్ని వివరించి అతని చేతికి ఇచ్చాడు. ఇచ్చేటప్పుడు ఈ సనొమ్ముతో మీకు ఒక రోజు తిండి కూడా రాదు. మీ నియమం విడిచి రాజద్రవ్యం గ్రహించండి" అని అడిగినా యజ్ఞశర్మ తన నియమాన్ని సడలించుకోలేదు. “రాజా! ఈ పాడు పొట్టకోసం మిమ్ము కష్టపెట్టాను. దీని వలన నాకు పాపం చుట్టుకుంటుంది. అని బాధపడుతూ భోజునికి సాష్టాంగ నమస్కారం చేసి వెళ్ళి పోయాడు. అది అతని కృతజ్ఞతా భావాన్ని, అతని లంచితనాన్ని వెల్లడిస్తుంది.

రాజు ఇచ్చిన సొమ్ము కష్టార్జితం కనుక దానిని ద్రవ్యశుద్ధి కలిగింది. యజ్ఞశర్మ మహాపండితుడు, యోగ్యుడు కనుక దానికి పాత్ర శుద్ధి కలిగింది. ద్రవ్యశుద్ధి, పాత్రశుద్ధికలగడం వలన అతడు గ్రహించిన రాగి నాణేలు, నిప్పు తగలగానే బంగారు నాణేలుగా మారాయి. దానితోపాటు అవి అక్షయమై, ఎన్ని ఖర్చు చేసినా అన్నే మిగిలి ఉండేవి. ఆ విధంగా వచ్చిన సొమ్ముతో వారు మేడలు కట్టుకున్నారు. పొలాలు కొన్నారు. ధనవంతులై వైభవంగా జీవించసాగారు. అంత ధనవంతుడైనా యజ్ఞవర్మ మారలేదు గర్వం పొందలేదు.

కొంత కాలం తరువాత ఆ దారిన పోతూ భోజుడు యజ్ఞశర్మ భవనాలను చూచి, అవి ఎవరివని ప్రశ్నించి, యజ్ఞశర్మవని తెలుసుకొని ఆశ్చర్యపోయాడు. అతడు స్వయంగా ధనవంతుడై కూడా తన చేత దానాన్ని స్వీకరించాడా? అని అనుమానించాడు. అతనిని పిలిపించి ఈ సంపద ఎక్కడిదని ప్రశ్నించాడు. యజ్ఞశర్మ గర్వాన్ని ప్రదర్శించకుండా, రాజు చేసిన మేలు

మరచిపోకుండా "దేవర వారు దానం చేసిన రాగి డబ్బులతోనే ఈ సంపద వచ్చింది. మీరిచ్చిన ద్రవ్యంవల్ల ద్రవ్యశుద్ధి, పాత్రశుద్ధి కలసి అవి బంగారు నాణేలుగా మారడంతోపాటు అక్షయ మయ్యాయి" అని చెప్పాడు. రాజును తన ఇంటికి తీసుకొని వెళ్ళి అవి అక్షయం కావడాన్ని నిరూపించాడు. భోజుడు ఆశ్చర్యపోయాడు. పరమానందం చెందాడు. తాను చేసిన లక్షల కొద్దీ దానం ద్రవ్యశుద్ధి లేకపోవడంవల్ల " యజ్ఞశర్మ కిచ్చిన ధనంతో సమానం కాలేకపోయిందని భావించాడు. యజ్ఞశర్మకు ఇవ్వడంవల్ల పాత్రశుద్ధి కూడా అయిందని ఆనందించాడు. యజ్ఞశర్మ ఉత్తముడైన పండితుడు. దైవభక్తి కలిగినవాడు. కృతజ్ఞతా భావం సరి కలిగినవాడు. సత్యం తప్ప అనృతం పలుకనివాడు. నిగర్వి. దేనిమీదా వ్యామోహం లేనివాడు. అందుచేతనే అతడు తాను నమ్మిన విశ్వాససాన్ని అనుగుణంగానే ప్రవర్తించి భోజుని ద్వారా దానాన్ని స్వీకరించి, ధనవంతుడై వైభవంగా జీవించాడు.

...........................

ప్ర. 1. యజ్ఞశర్మ భార్యను గురించి వ్రాయండి.

జ.॥ యజ్ఞశర్మ మహా పండితుడు. శాస్త్రవిద్యలన్నీ చదివిన వాడు అగ్నిష్టోమం " చేసినవాడు. అగ్నిగృహాన్ని ఆశ్రయించినవాడు. కాని పరమ దరిద్రుడు. అతని భార్య సోమిదేవి. యజ్ఞశర్మ దారిద్ర్యాన్ని ఆమె భరించలేకపోయింది. సంసారాన్ని జరపడం కష్టం కావడంతో భర్తను రాజసభకు వెళ్ళి, రాజును ఆశ్రయించి డబ్బు తీసుకురమ్మని చెప్పింది. కాని ద్రవ్యశుద్ధి లేని ధనాన్ని దానంగా స్వీకరించడం ఇష్టంలేని యజ్ఞశరధనవంతుడు కావడానికి అతని నియమమెంత కారణమో, సోమిదేవికూడా అంతే కారణమని చెప్పుకోవచ్చు.

రాజదర్శనానికి వెళ్ళడానికి ఇష్టపడలేదు. తనను వేధించవద్దని భార్యను హెచ్చరించాడు. సర్వధర్మాలు తెలిసిన తన మనస్సు అకార్యం చేయడానికి అంగీకరించదని స్పష్టం చేశాడు. యజ్ఞశర్మ ఇంటి విషయాలు పట్టించుకోకపోయినా సోమిదేవి అతికష్టంతో సంసారాన్ని నడిపేది. తన కష్టం భర్త గుర్తించనందుకు బాధపడింది. భార్యాబిడ్డలను పోషించడం భర్త బాధ్యత అని, ఆ బాధ్యత నెరవేర్చకపోతే అది అతనికే పాపమని ఆమెకు తెలుసు. ఆమె ఆ విషయాన్ని భర్తకు గుర్తుచేసి, అలాగే పడుకున్నది. అతడు తప్పని పరిస్థితుల్లో పెట్టెలో ఉన్న చిరిగిన పాత శాలువా

తీసుకొని, దానిని కప్పుకొని రాజసభకు వెళ్ళాడు. చి భోజుడు దానమిస్తానన్నా, యజ్ఞశర్మ అంగీకరించక కష్టార్జితమైన దానినే తాను గ్రహిస్తానని చెప్పాడు. భోజుడు ఆ రాత్రి ఒక లోహకారుని ఇంట్లో సమ్మెట కొట్టి, కూలిగా పదహారు రాగి డబ్బులు సంపాదించిన, తాను సంపాదించిన ఆ సొమ్మును యజ్ఞశర్మకు దానం చేశాడు. యజ్ఞశర్మ ఆ సొమ్ముతో ఇంటికి చేరి దానిని తన భార్య సోమిదేవికి ఇచ్చాడు. అంత తక్కువ సొమ్మును తెచ్చినందుకు భర్తను. ఇచ్చినందుకు రాజును తిట్టి ఆమె ఆ రాగి డబ్బును అగ్నిహోత్రంలో విసిరేసింది. అందుకు కోపించిన యజ్ఞశర్మ తాను పాపపు సొమ్ము స్వీకరించలేనంటూ యజ్ఞగుండంలో దూకడానికి అగ్ని గుండాన్ని సరిచేయబోగా అందులో రాగి డబ్బులు బంగారు నాణేలుగా మెరుస్తూ కనిపించాయి. ద్రవ్యశుద్ధి జరిగి భోజుడిచ్చిన రాగినాణేలు బంగారపు నాణేలుగా మారాయని గ్రహించిన యజ్ఞశర్మ భార్యను పిలిచి, ఆమెకు చూపించాడు. ఆమె భర్తను ఎగతాళి చేస్తూ కొంత కాలం గడిపింది. మా ఒక రోజు అవసరం ఏర్పడి ఆమె ఒక నాణేన్ని అమ్మింది. ఆ తరువాత మళ్లీ లెక్కించినా అందులో అంతకు పూర్వం లాగా అన్నీ ఉన్నాయి. ఆమె యజ్ఞశర్మను పిలిచి "నిన్న ఒక నాణేన్ని అమ్మినా మళ్ళీ అన్నే ఉన్నాయి. మీరన్నట్లు, ద్రవ్యశుద్ధి, పాత్రశుద్ధి కలిగి ఇవి అక్షయాలు అయ్యాయి" అని చెప్పింది. వాళిద్దరూ ఆ బంగారు నాణేలు అమ్మి మేడలు కట్టారు. భూములు, తోటలు కొన్నారు. వైభవంగా జీవించసాగారు. - ఐదు యజ్ఞశర్మ భోజుని దర్శించడంచేతనే వారి జీవితం మారిపోయింది. యజ్ఞశర్మ బి సోమిదేవి బలవంతం చేయకపోతే రాజును దర్శించేవాడుకాదు. కనుక యజ్ఞశర్మ

..............................

ప్ర. 2. యజ్ఞశర్మ కథలో రాగి నాణేలు బంగారు నాణేలుగా మారిన విధాన్ని వివరించండి.

(లేదా)

ద్రవ్యశుద్ధి, పాత్రశుద్ధి వలన కలుగు ప్రయోజనాన్ని తెలపండి.

జ.యజ్ఞశర్మ భార్య కోరికపై భోజుని ఆస్థానానికి వెళ్ళి తాను పండితుడనని, అగ్నిష్టోమం చేశానని, దరిద్రుడనని చెప్పుకొన్నాడు. రాజతనికి కోరినంత ధనం ఇమ్మని కోశాధికారికి చెప్పాడు.

కష్టార్జితమైన ధనాన్ని ఇస్తేనే తాను తీసుకుంటానన్నాడు యజ్ఞశర్మ. రాజు ద్రవ్యం కష్టార్జితం కాదన్నాడు. కష్టార్జితమైన సొమ్ము లేదని చెప్పి, రాజు ఆ విప్రుని మరునాడు రమన్నాడు.

భోజుడు ఆ రాత్రి మారువేషంలో నగరంలోనికి వెళ్ళాడు. ఒక లోహకారుడి దగ్గర సమ్మెట కొట్టే పనికి కుదిరాడు. పని సరిగా చేతకాక పోవడంవల్ల లోహకారునిచేత తిట్లు తిన్నాడు. చేతులు బొబ్బలెక్కి రక్తం కారుతున్నా, లెక్కచేయక ఆ రాత్రంతా పనిచేస్తూనే ఉన్నాడు. తెల్లవారే సమయానికి పని ముగిసింది. లోహకారుడు రాత్రి చేసిన కూలిపనికి పదహారు రాగి డబ్బులు కూలిగా ఇచ్చి లోహకారుడు రాజును పంపించాడు. ఆ సొమ్మును తీసుకొని అంతఃపురానికి వచ్చిన రాజు తన మాట ప్రకారం వచ్చిన యజ్ఞశర్మకు సొమ్మును దానం చేశాడు. తాను ఆ రాత్రి చేసిన పనిని, అందుకు ఫలంగా వచ్చిన సొమ్మును గురించి యజ్ఞశర్మకు తెలిపి, అధికంగా సంపాదించ లేకపోయానని బాధపడుతూ రాజద్రవ్యం తీసుకోమన్నాడు. రాజును శ్రమ పెట్టి పాపం మూటకట్టుకున్నానని, ఆ సొమ్ము తనకు చాలునని, రాజద్రవ్యం అవసరం లేదని యజ్ఞశర్మ రాజుకు సాష్టాంగ సమస్కారం చేసి తిరిగి వెళ్ళిపోయాడు.

ఒక పండితునికి దానం చేయడానికి భోజుడు రాత్రంతా పని చేసి సంపాదించిన సొమ్ము కనుక అది ద్రవ్య శుద్ధిపొందిన ధనమయింది. అధికమైన రాజద్రవ్యాన్ని ఇస్తానన్నా వద్దని నిరాకరించి, కష్టార్జితమైన సొమ్ము తక్కువైనా దానినే స్వీకరిస్తానని యజ్ఞశద్య చెప్పడం వలన అతడు గ్రహించిన సొమ్ముకు పాత్రశుద్ధి కలిగింది. ద్రవ్యశుద్ధి, పాత్రశురీ కలగడం వలన ఆ సొమ్మును యజ్ఞశర్మ భార్య నిప్పులలో పారవేసినంతనే అవి బంగారునాణేలుగా మారిపోయాయి. అంతేగాక మరునాడు ఒకదానిని అమ్మినా మళ్ళీ అన్ని నాణేలు అక్కడ ఉన్నాయి. అంటే వాటికి అక్షయత్వం కలిగింది. అంతే ఎంత ఖర్చు చేసినా అక్కడ తిరిగి ఆ పదహారు నాణేలు ఉండేవి. ఆ విధంగా ఆ దంపతులు ఆ నాణేలను అమ్ముతూ మేడలు కట్టుకున్నారు. భూములు, తోటలుకొని వైభవంగా జీవించారు.

తాను ఒక రోజు రాత్రి శ్రమించి ఇచ్చిన ధనం ద్రవ్యశుద్ధిని, పాత్రశుద్ధిని పొంది, అక్షయంగా మారడం గమనించిన భోజుడు కూడా ఆశ్చర్యపోయాడు. ఆనందించాడు.

## IV-నవల- బుడుగు. - ముళ్ళపూడి వెంకట రమణ

ప్ర. 1. ముళ్ళపూడి వెంకటరమణ జీవితాన్ని, సాహితీ వ్యాసంగాన్ని వివరించండి.

(లేదా)

బహుముఖంగా విస్తరించిన ముళ్ళపూడి వెంకటరమణ సాహితీ వ్యక్తిత్వాన్ని తెలపండి.

జ.తెలుగు బాలసాహిత్య సృష్టికర్తల్లో ప్రముఖంగా వినిపించే పేరు. ముళ్ళపూడి వెంకటరమణ. ఆయన కేవలం బాల రచయితే కాదు. బహుముఖమైన రచనలు చేసి అనంతమైన కీర్తిని సొంతం చేసుకున్న ధన్య జీవి. ఆయన కథలు వ్రాశారు. నవలలు వ్రాశారు. సినిమాలకు కథలు అందించారు. హాస్యస్ఫోరకమైన రచనలు చేశారు. బాలసాహిత్యంలో వారు రచించిన బుడుగు నవలలకు విశిష్టమైన స్థానం పొందింది. ముళ్ళపూడి వెంకటరమణ 1931 జూన్ 8వ తేదీన ధవళేశ్వరంలో జన్మించారు. వీరి అసలు పేరు వెంకటరావు. వీరి పూర్వీకులు బరంపురం

ప్రాంతానికి చెందినవారు. తండ్రి పేరు సింహాచలం. ఆయన గోదావరి ఆనకట్ట ఆఫీసులో ఉద్యోగం చేసేవారు. చిన్నప్పుడు వారి కుటుంబం గోదావరి తీరంలో నివాసం ఉండేది. వెంకటరమణ చిన్నవాడుగా ఉన్నప్పుడే ఆయన తండ్రి మరణించడంతో. అతని తల్లి పిల్లలతో మద్రాసు చేరింది. అక్కడ రమణ అక్కాబావలు ఉండేవారు. వారి దగ్గరే ఉంటూ వెంకటరమణ ఆనర్స్ వరకు చదువుకున్నాడు. విద్యాభ్యాసం చేసే రోజుల్లోనే ఆయన చురుకుగా ఉండేవాడు, వ్యాసరచన, డిబేట్లలో ప్రతిభ చూపించేవాడు. పద్యాలు వ్రాసేవాడు. నాటకాల్లో నటించేవాడు.

ముళ్ళపూడి వెంకట రమణ వ్రాసిన "అమ్మమాట వినకపోతే' అనే మొదటికథ 1945 లో 'బాల' పత్రికలో ముద్రితమయింది. ఆ తరువాత అదే పత్రికలో, 'బాలశతకం', పద్యాలు అచ్చయ్యాయి. ఆ ఉత్సాహంతోనే ఆయన 'ఉదయభాను' అనే పత్రికను తన సంపాదకత్వంతోనే మొదలుపెట్టాడు. దానికి బాపు చిత్రకారుడయితే మండలిక శాస్త్రి విషయ రచయిత. ఆ కాలంలోనే వెంకటరమణ బ్రతకడం కోసం చిన్నచిన్న ఉద్యోగాలు ఎన్నో చేశాడు. 1954లో ఆంధ్రప్రభ దినపత్రికలో సబ్ ఎడిటర్గా చేరాడు. ఆ తరువాత ఆంధ్రపత్రికలో చేరాడు. అందులో పనిచేసే రోజుల్లోనే బుడుగు నవలను వ్రాశాడు.

ముళ్ళపూడి రచనలన్నింటికి బొమ్మలు వేసింది 'బాపు'నే వారిద్దరికీ విడదీయరానంత, విడదీయ లేనంత స్నేహం ఉండేది. ఆ స్నేహం వారి జీవితాంతం వరకు కొనసాగింది. బాపు రమణలు ఒక జంటగా అటు సినిమారంగంలోను, ఇటు రచనా రంగంలోను కొనసాగారు, ముళ్ళపూడి రచనలన్నీ బాపు బొమ్మల కొలువులై ప్రసిద్ధిపొందాయి.

ముళ్ళపూడి బుడుగు, ఋణానందలహరి విక్రమార్కుని మార్కు సింహాసనం, గిరీశం లెక్చర్లు, రాజకీయ భేతాళ పంచవింశతి, ఇద్దరమ్మాయిలు ముగ్గురబ్బాయల ప్రేమాయణం మొదలయిన పుస్తకాలు ప్రచురించినా, వారి రచనలు అధికభాగం అక్కడక్కడా పత్రికలలో వచ్చినవే ఎక్కువ. అవికాక వారి సినిమా కథలు, సంభాషణలు ఉన్నాయి. ముళ్ళపూడి సమగ్ర సాహిత్యాన్ని విశాలాంధ్రవారు ప్రచురించారు. ఆయన తన స్వీయ చరిత్రను 'కోతి కొమ్మచ్చి' అనే పేరుతో రచింపగా దానిని స్వాతిపత్రిక ప్రచురించింది.

విశాలాంధ్ర వారు ప్రచురించిన ముళ్ళపూడి వెంకటరమణ సమగ్ర సాహిత్యంలో 8వ భాగాలున్నాయి. వాటిలో ఉండే విషయాన్ని బట్టి వాటికి 1. కథారమణీయం-1, 2 కథా

రమణీయం-2, 3, బాలరమణీయం, 4. కదంబరమణీయం-1, 5. సినీ రమణీయం-2, 8. అనువాద రమణీయం అనే పేర్లతో విడుదలయ్యాయి. వీనితోపాటు ఇద్దరు మిత్రులు (వెండితెర నవల), తిరుప్పావై దివ్యప్రబంధం మేలు పలుకుల మేలు కొలుపులు, రమణీయ భాగవత కథలు, రామాయణం, శ్రీకృష్ణలీలలు అనే పుస్తకాలు కూడా ముద్రింపబడ్డాయి.

ముళ్ళపూడి వెంకటరమణ 11 సినిమాలకు కథ - మాటలు సమకూర్చారు. అవి: 1. సాక్షి, 2, పంచదార చిలుక, 3. ముత్యాలముగ్గు, 4. గోరంత దీపం. 5. మనవూరి పాండవులు, 6. రాజాధిరాజు, 7. పెళ్ళి పుస్తకం, 8. మిస్టర్ పెళ్ళాం. 9. రాధాకళ్యాణం, 10. రాధా గోపాలం, 11. జేబు దొంగ. ముళ్ళపూడి వెంకటరమణ వ్రాసిన 'బుడుగు' అనే బాలల నవల ఆరు ముద్రణలు పొందడం విశేషమైన విషయంగా చెప్పుకోవచ్చు. ముళ్ళపూడి వెంకట సమకాలీన రచయితల్లో విశిష్టుడు. బాలసాహిత్యానికి, హాస్య ప్రధానమైన రచనలకు, సినిమా సంభాషణలకు పెట్టింది పేరు. వారు 2011 ఫిబ్రవరి 24వ తేదీన సాహితీపేత్తలను దుఃఖ సముద్రంలో ముంచి పరలోకగతులయ్యారు.

........................

# 14. బుడుగు నవల- ఇతివృత్తం

ప్ర. 1. ప్రైవేటు మాస్టర్ల గురించి బుడుగు అభిప్రాయాలు అనుభావాలను చెప్పండి.

జ॥ బుడుగు అభిప్రాయం ప్రకారం ప్రైవేటు మాస్టర్లు ఎవరూ మంచివారుకాదు, వారెవరికీ చదువు చెప్పడం రాదు. చేయకపోతే తిడుతుంటారు.

బుడుగు తండ్రికి బుడుగు మీద చాడీలు చెపుతుంటారు. బుడుగుకి ప్రైవేటే చెప్పే మాష్టరు ఎవ్వరూ ఎక్కువ కాలం ప్రైవేటు చెప్పలేక పారిపోయారు, దానికి కారణం బుడుగే ఒక్కో మేష్టరు చాకెట్లు తెచ్చి ఇస్తాడు. బుడుగుకి పకోడీలు అంటే ఇష్టం. పకోడీలు తీసుకురారని బుడుగికి కోపం. చాక్లెట్లు ఇచ్చిన మేష్టరు పది చాకెట్లలో రెండు తింటే ఎన్ని మిగిలి ఉంటాయి? అని ప్రశ్నిస్తాడు. బుడుగు సమాధానం చెప్పడు. ఆ మేష్టరు బుడుగును తిట్టి మానివేస్తాడు. బుడుగు నాన్న, అమ్మ, బామ్మ బుడుగును మందలిస్తారు. అసలు బుడుగుకు ప్రైవేటు చెప్పడానికి అందరూ నిరాకరిస్తున్నారట. బుడుగుకు కోపం వస్తే జాటర్ డమాల్ అంటాడు. దానికి అడ్డం లేదు అని

అర్థమని బుడుగే చెపుతాడు. తన అభిప్రాయాలు, మాటలు ప్రైవేట్ మాష్టరుకు మాత్రమే తెలుసునని, అందుకే వాళ్ళు మానేస్తున్నారని ఆతని అభిప్రాయం.

బుడుగు దగ్గర పది మంది ప్రైవేట్ మాష్టర్లు పనిశారట. వాళ్ళలో ప్రతి ఒక్కడు ఎలాపనిచేశారో బుడుగుకు గుర్తుంది. వాళ్ళు బుడుగు తొడమీద, చెవిమీద చూపిన ప్రతాపం ఇంకా ఉన్నాయి. అసలు ప్రైవేటు చెప్పడం అంటే తిట్టడం, కొట్టడం అని మేష్టర్లు అనుకుంటారుగాని అది తప్పు, మేష్టర్లు మగ, ఆడ, కళ్ళజోడున్నవారు, లేనివారు, గుండు పిలక ఉన్నవారు లేనివారు ఇలా రకరకాలుగా ఉంటారు. అసలు కొత్త మేష్టర్లు వచ్చే ముందు, కొత్తమేష్టరు వస్తున్నట్లు బుడుగుకి చెప్పాలని అతని ఉద్దేశం. లేకపోతే ఏదో చిలిపి మాట అనే అవకాశం ఉంది. వాళ్ళు బాధపడే అవకాశం ఉంది. అతనికి పాఠాలు చెప్పిన ప్రైవేట్ మాష్టర్లు అందరూ అతనిని భరించలేమని అతని తండ్రికి పిర్యాదు చేసేవారు.

బుడుగుకు ప్రైవేటు చెప్పిన మాష్టర్లు అందరూ ఒక్కొక్కరు ఒక్కోరకం. ఒక మేష్టరు చెవిని మెలిపెట్టేటప్పుడు ఎడమవైపుకి తిప్పితే, మరొకరు కుడివైపుకి తిప్పుతాడు. అలా అయితే చెడిపోతుందని, కొత్తమేష్టరు పాత మేష్టరును చెవి ఎటు తిప్పాడో తెలుసుకొనిరావాలని బుడుగు అభిప్రాయం. కనీసం తల్లిదండ్రులయినా చెప్పాలని బుడుగు భావించేవాడు.

ప్రైవేటు మేష్టర్లు కుర్రాడి ఇంటికి వెళ్ళేముందు కొన్ని విషయాలు తెలుసుకొని ఉండాలి. ప్రవర్తనా నియమావళి అన్నమాట. అవి ఇవి :

1. ప్రైవేటు మేష్టరు కొత్తగా వచ్చేటప్పుడు ముందు పాత మేష్టరు ఇంటికి వెళ్ళి, ఆయన విద్యార్థి చెవిని మెలిపెట్టేటప్పుడు ఎటు తిప్పేవాడో తెలుసుకోవాలి.

2. కొత్త మేష్టరు తలపాగా చుట్టుకొనిరావాలి. లేకపోతే గుండుమీద పిల్లలు కొట్టవచ్చు.

3. పిల్లల కోసం చాక్లెట్లు తీసుకురాకూడదు. పకోడీలు తీసుకురావాలి.

4. మేష్టర్లు పెద్ద పెద్ద మీసాలు పెట్టుకొని రాకూడదు. పిల్లల దృష్టి మీసాల మీద తప్ప చదువుమీదికి పోదు.

5. మేష్టరు రోజూ రాకూడదు. తలనొప్పి, జ్వరం అని కారణాలు చెప్పి అప్పుడప్పుడు ఎగ్గొట్టాలి.

6. ప్రైవేటు కోసం వేరే గది వద్దు అని చెప్పాలి. లేకపోతే మేష్టరుకే ప్రమాదం. వేరే గదిలో అయితే బుడుగు లాంటి వాళ్ళు వాళ్ళ గుండు మీద కొట్టవచ్చు. మరేదయినా చేయవచ్చు.

మాస్టర్లు - రకాలు : మేష్టర్లు రెండు రకాలు. మామూలు మేష్టర్లు, ప్రైవేటు మేష్టర్లు, మామూలు మేష్టర్ల కంటే ప్రైవేటు మేషర్లు కొంచెం మంచివాళ్ళు. అప్పుడప్పుడూ కొంచెం కొట్టినా బామ్మ వంటి వారి మీద భయభక్తులుంటాయి. వాళ్ళకు పాఠాలు రావు. ప్రైవేటు మేష్టర్ల వేషంలో వచ్చి వాళ్ళకు తెలియని లెక్కలు, పద్యాలు అడిగి చెప్పించుకుంటారు. బళ్ళో అడిగి చెప్పించుకున్న వాటినే మళ్ళీ అడిగడిగి చెప్పమంటారు.

ప్రైవేటు అంటే తిట్టడం, అరవడం అనే అర్థాలుకూడా ఉన్నాయట. ఇంట్లో ఏదన్నా జరిగినప్పుడు నాన్న, అమ్మ, బామ్మ, బాబాయి, అందరూ ఒకరి మీద ఒకరు ప్రైవేటు చెప్పేస్తుంటారు. పక్కించి పిన్ని కూడా మొగుడికి ప్రైవేటు చెప్పేస్తుంది. బుడుగు కూడా అప్పుడప్పుడూ ప్రైవేటు చెపుతాడు. ఇంట్లో అందరూ ఇలా ప్రైవేటు చెప్పితే అది దీపావళి అవుతుందట.

..................................

ప్ర.2. "నిజం చెప్పడం" గురించి బుడుగుకున్న అనుభవాలను చెప్పండి.

(లేదా)

నిజం ఎప్పుడు చెప్పాలో తెలియక బుడుగు బాధపడిన సందర్భాలను గురించి తెలపండి.

జ|| ఇంట్లో ఉండే పెద్దవారు ఒక్కోసారి బుడుగు నిజం చెబితే ఎందుకు చెప్పావని కోప్పడతారు. ఒక్కోసారి నిజం చెప్పకపోతే ఎందుకు నిజం చెప్పలేదు అని తిడతారు. నిజం ఎప్పుడు చెప్పాలో, ఎప్పుడు చెప్పకూడదో బుడుగుకు అర్థంకాని పరిస్థితి వచ్చింది. అతను బాధపడ్డాడు. ఆ అనుభవాలు కొన్ని చెప్పుకోవచ్చు. ఒక రోజు సంబరానికి వెళ్ళినప్పుడు బుడుగును వాళ్ళనాన్న ఎత్తుకున్నాడు. ఎప్పుడూ తలపాగా పెట్టుకుని కనిపించే వ్యక్తి ఆ రోజు గుండుతో కనిపించాడు. బుడుగు అతనిది బోడిగుండు అనే సంగతి వాళ్ళ నాన్నకు చెప్పాడు. వాళ్లనాన్న నవ్వాడు. అది విన్న ఆ బోడుగుండువాడు వీళ్ళతో తగాదా పడ్డాడు. ఆ సందర్భంగా బుడుగు "అతనిని చూసి వాళ్ళ నాన్న నవ్వాడని, వాళ్ళనాన్న గుండువాడిని తిట్టలేదని, తనని తిట్టాడని 'నిజం చెప్పాడు.

పెద్ద గొడవ అయింది. ఇంటికి వచ్చిన తరువాత నిజం ఎందుకు చెప్పావని బుడుగును వాళ్ళ నాన్న తిట్టాడు.

-ఒకసారి బుడుగు వాళ్ళమ్మ ఇంట్లో మినప రొట్టెలు చేస్తున్నది. ఆ సమయానికి కొందరు నాన్న కోసం వచ్చారు. చేసిన రొట్టెలు అందరికీ సరిపోవు. వాళ్ళు ఎంతసేపయినా వెళ్ళరు. వాళ్ళు వెళ్ళి నాన్న రాకపోతే అమ్మ బుడుగుకు పెట్టదు. "మినపరొట్టె చల్లారి పోతుంది. మీసాలవాళ్ళు ఎప్పుడుపోతారు?" అని వాళ్ళు వినేటట్టు బుడుగు అన్నాడు. వాళ్ళ నాన్న మొట్టికాయ వేసి అది నిజమయినా అప్పుడెందుకన్నావని నవ్వుతూ అన్నాడు. ఇంకోసారి బుడుగు వాళ్ళ నాన్న ఊళ్ళో లేడు. బుడుగుకు డబ్బు కావాల్సి వచ్చి వాళ్ళ అమ్మనడిగితే ఇంట్లో డబ్బుల్లేవు అంది. బుడుగు వాళ్ళ పక్కింటి లావుపాటి పిన్ని దగ్గరకు వెళ్ళి అర్థణా అప్పు అడిగాడు. వాళ్ళ నాన్న డబ్బు ఇంట్లో ఇవ్వకుండా వెళ్ళాడని కూడా చెప్పాడు. అప్పుడా పొరుగింటి పిన్ని బుడుగు వాళ్ళ అమ్మ దగ్గర డబ్బు ఉందని ఉత్తినే అలా చెప్పిందని, అమ్మలేదు అంటే ఇవ్వనని అర్థమని చెప్పింది. ఏంటో పెద్ద వాళ్ళు ! నిజం చెప్పరు అని బుడుగు బాధపడ్డాడు.

ఇంకోసారి నాన్న అమ్మను "పిల్లా!" అని పిలిచాడు. ఆమె బాధపడింది. కన్నీళ్ళు కార్చింది. "అమ్మను ఎందుకు కోప్పడ్డావని" బుడుగు వాళ్ళ నాన్నను నిలదీశాడు. "ఆ కన్నీళ్ళు ఉల్లిపాయలు కోయడం వలన వచ్చాయి అన్నాడు వాళ్ళనాన్న. అసలకుర్ల ఉల్లిపాయలే లేవని బుడుగు అంటే వాళ్ళ నాన్న కోప్పడ్డాడు. నిజం చెప్పినా నాన్న కోప్పడడం ఎందుకో బుడుగుకి అర్థంకాలేదు.

బుడుగు బాబాయి, అతని స్నేహితులు అమ్మాయిలు కనిపించినప్పుడు బుడుగును ఈలవెయ్యమంటే ఈలవేశాడు. వాళ్ళు బుడుగుకు కాణీయో, పదాణలో ఇచ్చారు. ఆ డబ్బు తీసుకొని బుడుగు ఇంటికి వచ్చాడు. అతని దగ్గర డబ్బు చూసిన అమ్మ డబ్బు ఎక్కడిదని ప్రశ్నించింది. జరిగిన విషయాన్ని దాచకుండా బుడుగు నిజం చెప్పాడు. వాళ్ళ అమ్మ కొట్టింది. నిజం చెప్పినా అమ్మ కొట్టినందుకు బుడుగు "ఇంకోసారి నిజం చెప్పకూడదు" అనుకున్నాడు. తాను బజారుకు వెళ్ళి డబ్బు సంపాదించుకొని వచ్చినా ఎక్కడిదని అడగడం, నిజం చెప్పినా కొట్టడం బుడుగుకి అస్సలు నచ్చలేదు.

బుడుగు ఒకసారి అబద్ధం చెప్పి నాన్నను కాపాడాడు. ఎలాగంటే ఆ రోజు నాన్న అద్దం కింద పడేశాడు. పగిలిపోయింది. అమ్మ చూస్తే కోప్పడుతుందని భయపడ్డాడు. అప్పుడు బుడుగు అమ్మ దగ్గరకు వెళ్ళి తానే అద్దం పగులగొట్టానని చెప్పాడు. అమ్మ ఏమీ అనలేదు గాని నాన్న బుడుగును ముద్దుపెట్టుకొని డబ్బు లిచ్చాడు. అబద్దం చెపితే లాభం ఉంటుందని బుడుగుకు అర్ధమయింది.

పక్కింటి పిన్నిగారు తనది పెద్ద జడ అని చెప్పినప్పుడు, అది సవరం జడ అని బుడుగు అసలు నిజం బయటపెట్టాడు. పిన్నిగారికి కోపం వచ్చి బుడుగు వాళ్ళింటికి వెళితే తలుపులు మూసుకుంది. అలాగే సుబ్బలక్ష్మి ముగ్గు వేసేటప్పుడు బుడుగు వాళ్ళ బాబాయి సుబ్బలక్ష్మి! ముక్కు బాగుంది అన్నాడు. దానికి సుబ్బలక్ష్మి తాతయ్య కోప్పడితే "నేను సుబ్బలక్ష్మి ముగ్గు బాగుంది" అన్నానని బాబాయి అబద్దం చెప్పాడు. నిజమే చెప్పాలి కాబట్టి బుడుగు వెళ్ళి సుబ్బలక్ష్మి తాతయ్యతో మా బాబాయి సుబ్బలక్ష్మి ముగ్గు బాగుంది అని అనలేదు. సుబ్బలక్ష్మి ముక్కు బాగుంది అన్నాడు" అని నిజం చెప్పాడు. దాని ఫలితంగా బుడుగును బడిలో వేస్తే, వాళ్ళ బాబాయిని మద్రాసు పంపాలని నిర్ణయించుకున్నారు.

అబద్ధాలు చెపితే డబ్బులు సంపాదించవచ్చని బుడుగు తెలుసుకున్నాడు. పక్కింటి పిన్నిగారి మొగుడు బీడీలు తాగడం లేదని చెప్పి ఆయన దగ్గర డబ్బు తీసుకున్నాడు.

.................................

ప్ర.3, బుడుగు అమ్మానాన్నలతో చేసిన మద్రాసు ప్రయాణంలోని విశేషాలను తెలపండి.

జ.బుడుగు అమ్మానాన్నలతో మద్రాసుకు బయలుదేరాడు. బుడుగు బండిచక్రం, గోళీకాయలు, గులకరాళ్ళు వగైరాలు ఊర్లోనే ఉంచమని, అవి గూడ్సురైల్లో వస్తాయని. వాళ్ళ నాన్న చెప్పాడు. కాని బుడుగు వాళ్ళ నాన్నకు చెప్పకుండా వాళ్ళ నాన్న పెట్టెలో తన సామాను సర్దేసి, వాళ్ళ నాన్న కోట్లు, పుస్తకాలు భోషాణంలో వేశాడు. అవి గూడ్స రైల్లో వస్తాయని బుడుగు అనుకున్నాడు.

బుడుగు అమ్మనాన్నలతో జెటకా ఎక్కిరైలు దగ్గరకు వచ్చాడు. అక్కడ ఒక పోలీసు కనిపించాడు. పోలీసుతో మాట్లాడాలంటే ధైర్యం కావాలి కదా! బుడుగు పోలీసుతో మాట్లాడాలి

అనుకున్నాడు. పోలీసును 'టైమెంత?" అని అడిగాడు. కాని ఆ పోలీసు వినలేదు. జవాబు చెప్పలేదు. తనకు టిక్కెట్టు కొన్నారో లేదో అడగమని బుడుగు పోలీసుతో అన్నా పోలీసు బుడుగును ఎత్తుకొని ముద్దుపెట్టుకున్నాడు. "బుడుగుకి టిక్కెట్టు కొన్నారా?" అని అడిగితే బుడుగు నాన్న కొన్నానని చెప్పాడు.

రైలు వచ్చింది. బుడుగు వాళ్ళ నాన్న బుడుగు వాళ్ళ అమ్మను ఆడవాళ్ళ పెట్టెలో ఎక్కమన్నాడు. అమ్మ ఎక్కను అంది. వెంటనే బుడుగు ఇంజను డ్రైవరు దగ్గరకు పరుగెత్తుకొని వెళ్ళి "నన్ను రైలు తోలనిస్తావా?" అని అడిగితే ఆ డ్రైవరు మీ అమ్మ దగ్గరకు వెళ్ళు అన్నాడు. చివరకు బుడుగు వాళ్ళ అమ్మతో ఆడవాళ్ళ పెట్టెలో ఎక్కాడు. ఆడవాళ్ళ పెట్టెలో ఉన్నవాళ్ళు బుడుగు మగవాడు కదా అని ఆలోచించకుండా "నా తండ్రీ' అంటూ ముద్దు పెట్టుకున్నారు. నీ పేరేమిటి అని అడిగారు. బుడుగు ఎంత వద్దని వారించినా, వినలేదు. మరీ చిన్న పిల్లల కయితే బాషరాదు. వారు ఏమీ చెప్పలేరు. వారిది 'ఉంగా' భాష, వారి భాషలో 'ఉంగా' అంటే 'కాదు' అని అర్థం. ఈ ఆడవాళ్ళు బుడుగు లాంటి పెద్ద పిల్లలను ముద్దు పెట్టుకొని ఓ కాజా ఇస్తారు. కాని ఉంగా భాష మాట్లాడే వారికి డబ్బు ఏమీ ఇవ్వకుండా ముద్దుపెట్టుకోసాగారు. పిల్లలు ఉంగా (వద్దు) అంఉన్నా వారు వినకుండా ముద్దులు పెట్టుకోకూడదని, పెద్దవాళ్ళు అందరూ 'ఉంగా' భాష నేర్చుకోవాలని బుడుగు అభిప్రాయం.

బుడుగు ఎక్కిన ఆడవాళ్ళ పెట్టలో శశిబాల అనే ఎత్తుగా ఉండే ఆమె కూర్చుంది. ఆమెకు గర్వం ఎక్కువ అనుకున్నాడు బుడుగు. ఎందుకంటే బుడుగు కాపీ కావాలా అని అడిగితే ఆమె వద్దంది. ఆ తర్వాత ఆమె భర్త వచ్చి అడిగినా వద్దంది. కాని అతడు తెచ్చి ఇస్తే తాగింది. శశి భర్త లాగానే చాలమంది ఆడవాళ్ళ భర్తలు రైలు ఆగినప్పుడు వచ్చేవారు. రైలు బయలు దేరగానే వెళ్ళిపోయేవారు. శశికి ఆ పెట్టెలో ఉండడం భయంగా ఉంది. భర్తరాగానే తానూ అతనితో వస్తానని అంది. అతడు తీసుకొని వెళ్ళలేదు. బుడుగు ఆమెను రక్షించాలి అనుకున్నాడు. ఆ మాటే శశికి చెప్పాడు. ఆమె వద్దులే బుడుగూ అంది. అంతేకాదు రైలు దిగి వెళ్ళిపోయింది. బుడుగు కోపంగా ఉంటే వాళ్ళ అమ్మ శశి తన భర్త దగ్గరకు వెలితే నీకెందుకురా కోపం" అని కోపంగా అంటూంటే ప్రక్కనున్న బామ్మ 'దాని మొగుడితో అది వెళ్ళకపోతే నువ్వెళతావట్రా' అని నవ్వింది. శశిమొగుడు దాన్ని రక్షించు కోగలడులే" అంది.

బుడుగు ఎదురుగా జ్ఞాన ప్రసూనాంబ అనే అమ్మాయి కూర్చుని ఉంది. ఆ పక్కనే ఉన్న ఒక పిన్ని మా జ్ఞాన ప్రసూనాంబను పెళ్ళాడుతావుగా?" అని ప్రశ్నించింది. బుడుగు సరేనన్నాడు. కాని జ్ఞాన ప్రసూనాంబ 'ఛీ' అంది. ఆ తరువాత బుడుగు, జ్ఞాన ప్రసూనాంబ 'క' భాషలో, ఉంగా భాషలో మాట్లాడుకున్నారు. మద్రాసు వచ్చేదాక బుడుగు జ్ఞానప్రసూనాంబకు పిచిక భాష, చిక భాష, క భాష, భాస, ష - అవన్నీ నేర్పించాడు. ఈ విధంగా బుడుగు తన తల్లిదండ్రులతో కలిసి మద్రాసు చేరుకున్నాడు రైలులో

.............................

ప్ర. 4. బుడుగు చెప్పిన అలాడీను కథను తెలపండి.

జ. అనగనగా ఒక అలాడీను వాడు చైనావాడు జడేసుకుంటాడు. ఒక రోజున అలాడీను ఆడుకుంటుంటే ఒక బుడబుక్కల వాడు వచ్చాడు. తనతో రమ్మని అలాడీన్ను అడిగాడు. అలాడీను గుహ దగ్గరకేనా? మ్యాజిక్ లైటు కోసమేనా" అని అడిగాడు. వాడు అవునన్నాడు. అలాడీను నారాయణ కొట్టులో పకోడీలు కొని పెడితే వస్తానన్నాడు. వాడు సరేనన్నాడు. ఇద్దరూ గుర్రం ఎక్కి పకోడీలు తింటూ అడవిలోకి వెళ్ళారు. అడవిలో ఒక గుహ ఉంది అక్కడ ఇద్దరూ గుర్రం దిగారు. బుడబుక్కలవాడు ఏదో మంత్రం చదివాడు. వెంటనే మంట, పొగవచ్చాయి. బుడబుక్కలవాడు భయపడ్డాడు. కాని అలాడీను భయపడలేదు. అంతలో ఎవరోవచ్చి గుహ తలుపు తీశారు. అలాడీనును.

లోపలికి వెళ్ళి మ్యాజిక్ లైటు తెచ్చి పెట్టమని బుడబుక్కలవాడు అడిగాడు. బుడబుక్కలవాడు ఉంగరం ఇస్తానంటే అలాడీను వెళ్ళడానికి అంగీకరించాడు. లోపలికి వెళ్ళి లాంతరు తెచ్చాడు. బుడుబుక్కలవాడు లాంతరు ఇవ్వమన్నాడు. పది కాణీలు ఇస్తేను లాంతరు ఇస్తానని అలాడీను పేచీ పెట్టాడు. బుడబుక్కల వాడి దగడ్గర ఆ పది కాణీలు లేవు. అలాడీన్ను బెదిరించాడు. అయినా అలాడీను భయపడలేదు. బుడబుక్కల వాడికి కోపం వచ్చి అలాడీన్ను గుహలో ఉంచి తలుపేశాడు. అక్కడే చచ్చిపో అన్నాడు. అలాడీను నవ్వుతూ నాకు తెలుసులే పోరా అన్నాడు. లాంతరు మీద గోకితే ఒక భూతం వచ్చింది. వెంటనే అలాడీను "నువ్వు అప్పుడే రాకూడదు. వెళ్ళిపో!" అంటూ కళ్ళుమూసుకున్నాడు. భూతం వెళ్ళిపోయింది.

బుడబుక్కలవాడు ఇచ్చిన ఉంగరాన్ని అలాడీను మెల్లగా గోకాడు. వెంటనే ఒక చిన్న బూచాడు వచ్చాడు. గుహ తలుపు తీయమని అలాడీను అడిగితే అది తనకు చేత కాదన్నాడు బూచాడు. ఆ గుహను అలాడీను ఇంటి దగ్గరకు తీసుకెళతానన్నాడు. సరే అన్నాడు అలాడీను. బూచాడు వ్యూష్ మాంకాళీ అనే సరికి అలాడీను, బూచాడు గుహ వెలుపలికి వచ్చారు. ఇంటికి తీసుకెళ్ళేదా?" అని బూచాడు అడిగితే వద్దని, ఒక నిజం జెట్కా తెచ్చి పెట్టమని కోరాడు అలాడీను. బూచాడు జెట్కా తెప్పించాడు. అలాడీను ఆ జెట్కా ఎక్కి ఇంటికి చేరాడు. బూచాడి చేత పకోడీలు తెప్పించుకున్నాడు.

ఆ తరువాత ఏం చేయాలి అని అడిగితే బూచాడు రాజుగారి అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలని చెప్పాడు. ఆ అమ్మాయి పేరు జ్ఞాన ప్రసూనాంబ అని కూడా చెప్పాడు. వెంటనే అలాడీను పరుగెత్తుకుంటూ జ్ఞాన ప్రసూనాంబ గారింటికి వెళ్ళాడు. అక్కడ రాజుగారున్నారు. అలాడీను రాజుగారితో "నేను జ్ఞానప్రసూనాంబను పెళ్ళి చేసుకోవాలండీ" అని చెప్పాడు. పోకిరీ వెధవా! పోరా ఫో!" అన్నాడాయన. అలాడీను వెంటనే జెట్కా దగ్గరకు వచ్చాడు. ఏం చేయాలని బూచాడిని అడిగితే వాడు లాంతరుగాడిని పిలవమన్నాడు. అలాడీను లాంతరును గోకితే పెద్ద భూతం వచ్చింది. ఏం కావాలి అని అడిగింది.

"నిన్ను చూస్తుంటే నాకే భయంగా ఉంది. నువ్వు చిన్న వాడివి అయిపో" అన్నాడు. అలాడీను. ఆ తరువాత తన కథ అంతా చెప్పి "ఎలాగరా?" అని అడిగాడు. ఆ భూతం నవ్వుతూ "మీరు పెద్దవారు అవ్వాలండీ" అని చెప్పింది. "అలా అయితేనే పెళ్ళి చేస్తారనిఅంది తనను పెద్ద వాడిని చెయ్యమని అలాడీను అడిగితే భూతం అతడిని పెద్దవాడిని చేసింది. అలాడీను జేబులో పది కాణీలు ఉండేలా చేసింది. నిజం జెట్కా పెద్ద మేడ కూడా వచ్చేటట్లు చేసింది. అవన్నీ వచ్చాక అలాడీను రాజుగారింటికి వెళ్ళి రాజుగారి అమ్మాయిని పెళ్ళి చేసుకుంటానని అడిగాడు. రాజు అడిగితే తన దగ్గర కాణీలు జెట్కా పెద్ద మేడ కూడా ఉన్నాయని అన్నాడు. రాజుగారు ఆశ్చర్యపోయి జ్ఞాన ప్రసూనాంబకు పెళ్ళి చేశారు. అప్పుడు బోలెడు బాజాలు వచ్చాయి. కాని జ్ఞాన ప్రసూనాంబ ఒక్కదానికే పెళ్ళి చేశారు. అలాడీను 'మరి నాకో" అన్నాడు. "నువ్వు బడిలోకి వెళ్ళవుగా? నీకు జెట్కా ఉందిగా అది తోలుకో" అన్నాడు రాజు. తాను చదువు కోకపోతే రాజుగారు జ్ఞాన ప్రసూనాంబను ఇచ్చి పెళ్ళి చేయరని అలాడీనుకు అర్థమయింది. ఈ కథలో

అలాడీను అంటే బుడుగే కదా? తాను జ్ఞాన ప్రసూనాంబను పెళ్ళి చేసుకోవాలంటే బళ్ళో చేరాలని బుడుగు గ్రహించి తనను బడిలో వేయమని వాళ్ళమ.

..............................

# 15. బుడుగు నవల- పాత్ర చిత్రణ

ప్ర.1, బుడుగు పాత్ర చిత్రణలో ముళ్లపూడి చూపిన నేర్పు ఎట్టిది?

(లేదా)

బుడుగు వ్యక్తిత్వాన్ని ప్రత్యేక లక్షణాలను తెలపండి.

(లేదా)

"అసాధారణ ప్రజ్ఞాపాటవాలున్న పిడుగు బుడుగు" - నిరూపించండి.

(లేదా)

ఆబాల గోపాలాన్ని ఆకర్షించడానికి బుడుగు పాత్రలోని ప్రత్యేకతలు ఏమిటి?

జ॥ తెలుగు బాలసాహిత్యంలో ముళ్ళపూడి వెంకట రమణ సృష్టించిన "బుడుగు" పాత్ర అజరామరమైనది. అతని ఆలోచనలు, అభిప్రాయాలు, వ్యక్తీకరణ, భాష, గుణాలు ఇలా ఒకటేమిటి? - అన్నీ ప్రత్యేకమైనవే.

బుడుగు 'రాధాగోపాలం' దంపతుల ఏకైక ప్రియపుత్రుడు అతనికి ఒక మంచి బామ్మ, ఆడపిల్లలకు ప్రేమలేఖలు అందజేయమని బతిమలాడే, ఆడపిల్లలను ఈల వేసి ఏడిపించమని బెదిరించే ఒక బాబాయి. బుడుగంటే భయపడే పక్కింటి లావుపాటి పిన్నిగారు భార్యకు తన విషయాలు చెప్పవద్దని బుడుగుకు లంచాలిచ్చే పిన్నిగారి మొగుడు. ఇవి బుడుగు చుట్టూ తిరిగే పాత్రలు.

బుడుగు చదువు గురించి చెప్ప కొనేటప్పుడు ముందుగా అతని దగ్గర పని చేసి. మానేసిన ప్రైవేటు మేష్టర్ల గురించి చెప్పుకోవాలి. వాళ్ళందరికీ బుడుగు అంటే భయమే. అతనికి "చాక్లెట్లు ఇచ్చేవారు. అప్పుడప్పుడు బుడుగుచేత మొట్టికాయలు తినేవారు. తమకు తెలియని లెక్కలు, పద్యాలు అడిగి చెప్పించుకొనేవారు. బుడుగు అంటే భయపడినవారు. బుడుగు నాన్నతో ఏవో చాడీలు చెప్పి మానేసేవాడు. బుడుగు బళ్ళో చేరుతాడని తెలిసి ఆ మేష్టరు భయపడి బడినే మూసేశారు.

బుడుగు ప్రైవేటు మేష్టర్లకు సలహాలు కూడా ఇస్తాడు. మేష్టర్లు వచ్చేటప్పుడు తలపాగా చుట్టుకురావాలని, పెద్ద పెద్ద మీసాలతో రాకూడదని, చాక్లెట్లు కాకుండా తన కోసం పకోడీలు తీసుకురావాలని, తలనొప్పో, జ్వరమో అని అప్పుడప్పుడు మానేయాలని ఇలా మేష్టర్లకు బుడుగు మంచి సలహాలు ఇస్తాడు.

బుడుగుకు తనను పిల్లవాడుగా చూస్తే ఇష్టం ఉండదు. కోపం వస్తుంది. బుడుగుకు ఏడేండ్లు. వాళ్ళ అమ్మ ఆరేళ్ళన్నా, బామ్మ నాలుగేండ్లు అని అబద్ధం చెప్పినా బుడుగుకు నచ్చదు. అలాగే చిన్న పిల్లలతో చెప్పినట్లు బోబ్బ పోసుకోమని చెప్పినా, బువ్వ పెడతానంటూ పిలిచినా బుడుగు నచ్చదు. తన వయస్సును పెంచి బాబాయి పదేళ్ళు అంటే బుడుగు సంతోషిస్తాడు. జనంగా గుంపుగా ఉన్నప్పుడు, సంబరాల సమయంలో తనను నాన్నో, అమ్మో ఎత్తుకుంటానంటే బుడుగు ఇష్టపడడు. బుడుగుకు పెద్దవాళ్ళలాగా క్రాఫింగ్ చేయించుకోవడం, జెట్కా బండి తోలడం అంటే ఇష్టం.

బుడుగుకు ఇతరులకు సహాయం చేయడమంటే ఇష్టం. ఇతరుల కోసం తాను ఇబ్బందుల్లో పడతానని తెలిసి కూడా ఏ మాత్రం లెక్క చేయడు. బాబాయి లౌలెటర్ ఇచ్చి సీతకు ఇచ్చి రమ్మంటే ధైర్యంగా వాళ్ళింటికి వెళ్ళాడు. సీత వాళ్ళ నాన్న ఉత్తరం లాక్కొని ధాంధూం లాడితే దాని వలన బాబాయికి కష్టం వస్తుందని గ్రహించి, తానే ఆ ఉత్తరం రాశానని సీత నాన్నతో చెప్పాడు. దానితోనే సీత నాన్న బుడుగు వాళ్ళింటికి రావడం, సీతకు బాబాయికి పెళ్ళి కుదరడం జరిగాయి. అదంతా బుడుగు చలువే.

నాన్న అద్దం పగులగొట్టినప్పుడు అమ్మ కోప్పడుతుందని నాన్న భయపడుతుంటే తానే అద్దం పగుల గొట్టానని బుడుగు నేరం తన మీద వేసుకున్న త్యాగశీలి బుడుగు. అలాగే బాబాయి, అతని స్నేహితులు ఆడ బడి దగ్గర, సీతలో, ఇందిరలో కనిపిస్తే ఈల వేసి గోల చేయమని అడిదితే వీళ్ళ కోసం ప్రమాదం అని తెలిససినా ఈల వేస్తాడు.

ఒక్కోసారి తిట్లు తింటాడు. బుడుగు చిన్నప్పుడే సంపాదించేవాడు. సంక్రాంతికి భోగిపళ్ళు పోస్తే అందులో ఉండే కాణీలు తీసి దాచుకొనేవాడు. బాబాయి స్నేహితులు ఆడవాళ్ళను చూసి ఈలవేయమని డబ్బులిస్తే తీసుకొనేవాడు. అలాగే పొరుగింటి లావుపాటి పిన్ని మొగుడు బీడీలు తాగడంలేదని ఆమెకు చెప్పినందుకు ఆమె మొగుడి దగ్గర డబ్బు తీసుకొనేవాడు. అంతేకాదు

బుడుగుకు బాధ్యతలు కూడా తెలుసు. బుడుగుకు ఒకసారి డబ్బు అవసరమయినప్పుడు వాళ్ళనాన్న ఊళ్ళోలేదు. అమ్మ నడిగితే తన దగ్గర డబ్బు లేదని చెప్పింది. అప్పుడు బుడుగు పక్కింటి పిన్ని దగ్గర అర్ధణా అప్పు చేద్దామనుకున్నాడు. ఒక కాణీ పెట్టి బొంగరం కొని, మిగతా డబ్బుతో ఇంట్లోకి ఒక బియ్యం బస్తా, బొగ్గులువగైరాలు కొని తెద్దామని అనుకున్నాడు. క్రాపింగ్ చేసేవాడు ఊరికినే చేయడని తెలుసు కాబట్టే అతని దగ్గరకు వెళ్ళేటప్పుడు ఒక కాణి తీసుకొని వెళ్ళాడు. బుడుగుకు ముందు చూపు కూడా ఎక్కువే. పెద్ద వాడయిన తరువాత జట్కా రైల్లో నడిచేటప్పుడు అవసరం అవుతాయని బీడీలను తెచ్చి బొమ్మ వత్తుల పట్టెలో దాచి పెట్టేవాడు.

బుడుగుకు ఆపదలో ఉన్న వాళ్ళను రక్షించడమంటే ఇష్టం. రైల్లో ప్రయాణం చేసేటప్పుడు శశి భయపడుతుంటే తాను రక్షిస్తానన్నాడు. శశి వద్దులే అంది. తన భర్తతో వెళ్ళి బుడుగుకు రక్షించే అవకాశం ఇవ్వలేదు. బాబాయి సీతకు వ్రాసిన లౌలెటర్ చూసి సీత నాన్న గొడవ చేస్తే బాబాయిని రక్షించడానికి ఆ ఉత్తరం బాబాయి వ్రాయలేదని, తానే వ్రాశానని ఆయనకు చెప్పాడు.

బుడుగుకు వాళ్ళ అమ్మ రాధంటే చాల ఇష్టం. లోకులు అందరికన్న తన తల్లి అందంగా ఉంటుందని మంచిదని, తనను ప్రేమగా చూస్తుందనీ తనను ఎవరైనా కోప్పడితే తన పక్షంలో ఉంటుంని అతని నమ్మకం అతనికి తండ్రి గోపాలం అన్నా, బామ్మ అన్నా, బాబాయి అన్నా ఎంతో ప్రేమ, వాళ్ళు ఇబ్బంది పడుతుంటే అసలు సహించలేడు, అంతేకాదు బుడుగు మంచి మంచి కథలు చెపుతాడు సమస్యలను ధైర్యంగా ఎదుర్కొంటాడు. ఎన్నో తెలివి తేటలు, ధైర్యం, మంచితనం, ఇతరులకు సహాయం చేసే గుణం. త్యాగబుద్ధి ఉన్న బుడుగుకు ఎప్పుడు నిజం చెప్పాల్లో, ఎప్పుడు చెప్పకూడదో అర్థం కాదు.

నిజం చెప్పి ఎన్నో తిట్లు తిన్నాడు. సంబరంలో బోడి గుండు వాడి గురించి చెప్పినప్పుడు, అమ్మ చేసిన మినప రొట్టె చల్లారి పోతున్నదని నాన్న స్నేహితులతో అన్నప్పుడు, పక్కింటి పిన్నిది సవరం జడ అన్నప్పుడు, బాబాయి సుబ్బలక్ష్మి ముక్కు గురించే బాగుంది అన్నాడని చెప్పినప్పుడు నిజాలు చెప్పి నాన్న చేతో, అమ్మ చేతో బాబాయి చేతో తిట్లు తిన్నాడు. నిజాలు చెప్పమనే పెద్ద వాళ్ళు నిజాలు చెపితే ఎందుకు తిడతారో బుడుగు బుర్రకు ఎంత ఆలోచించినా అర్థం కాలేదు.

ముళ్ళపూడి సృష్టించిన బుడుగు పాత్ర బాలసాహిత్యంలో అప్పూర్వమయింది. ఎలాంటి పరీక్షలకయినా నిలవ గలిగే నికార్సయిన సత్తా ఉన్న పాత్ర ఇది. ఇలాంటి పాత్రలు ఏ సాహిత్యంలోనయినా కొన్నే కనిపిస్తాయి. తెలుగు బాలసాహిత్యంలో బుడుగు పాత్రకు దీటైన పాత్ర బుడుగే అనడంలో సందేహంలేదు.

...........................

ప్ర.2. బుడుగు బామ్మ వ్యక్తిత్వాన్ని ముళ్ళపూడి వెంకట రమణ ఎలా చిత్రించాడు?

జ॥ బుడుగు వాళ్ళ కుటుంబంలో వాళ్ళ బామ్మది ప్రధాన పాత్ర. బుడుగు వాళ్ళ నాన్న గోపాలంగాని, అమ్మ రాధగాని, బాబాయిగాని ఇంట్లో అందరూ బామ్మ మాట వినవలసిందే. వాళ్ళేకాదు బుడుగుకు ప్రైవేటు చెప్పే మేష్టర్లు కూడా బామ్మ మాటకు ఎదురు చెప్పడానికి వీల్లేదు. ప్రైవేటు మేష్టర్లు వచ్చినప్పుడు బామ్మ వారికి మర్యాద చేస్తుంది. వారేమన్నా బుడుగును కొట్టేటట్టయితే బొమ్మ ఊరుకోదు. వాళ్ళ మీద తిట్లదండకం కురిపిస్తుంది. బుడుగు వాళ్ళ ఇంట్లో బొమ్మే వంట చేస్తుంది. ఆమె వంట చేసేటప్పుడు వంటకు కావలసినవన్నీ బుడుగు అమ్మ రాధే అందించాలి. కొంచెం ఆలస్యమయినా బామ్మ ఊరుకోదు. కోప్పడుతుంది. బామ్మ కోప్పడినా రాధ బాధపడదు. బాబాయి అతని స్నేహితులు కాకుల్లాంటి వారని, ఎప్పుడూ ఎండల్లో తిరుగుతారని బామ్మ తిడుతుంది. బామ్మ ఎవరన్నా బుడుగు వయస్సు గురించి అడిగితే అబద్ధం చెపుతుంది. బుడుగు వయస్సు నిజానికి ఏడేంట్లు అయినా నాలుగేళ్ళు అని దబాయించేస్తుంది. బుడుగును బామ్మ పది మందిలో ఉన్నప్పుడు మరీ చిన్నపిల్లవాళ్ళను పిలిచినట్లు "బొబ్బ పోసుకుందుగాని", అని "బువ్వపెట్టవా" అని అంటూ అవమానిస్తారు. అది బుడుగుకు నచ్చదు.

బుడుగు వాళ్ళ అమ్మలేనప్పుడు బామ్మను భయపెడతాడు. బీడీలు తెచ్చి పైన పడేస్తానంటే ఆమె కాణి ఇస్తుంది. బుడుగు తనకు ఏదన్నా కావాలంటే బామ్మ వినేటట్టు దేవుడితో చెప్పుకుంటాడు. దేవుడికి పద్యాలు చెపుతాడు. కాని అవన్నీ బామ్మ వినేటట్లు పెద్దగా చెపుతాడు. “నాకు జెట్కా బండికావాలి", "కొరడా కావాలి”, బొంగరం కావాలి" అటూ, అలా చేస్తే బామ్మ సంతోషించి బుడుగుకు అవన్నీ కొనపెడుతుంది.

బామ్మకు ఆ ఆలు కూడారావు. ఇంగ్లీషు అసలురాదు. కాని బుడుగును చూచి "బుడుగు పెద్దాడయితే కలకటేరు అవుతాడు" అని అంటుంది. కలెక్టరు అనడం ఆమెకు రాదు. అలాగే సంక్రాంతిని సంకురాతిరి అంటుంది. ప్రతి సంక్రాంతికి బుడుగు కొత్తబట్టలు తొడుక్కొని బామ్మ కాళ్ళకు నమస్కారం పెడతాడు. బామ్మ బుడుగుతో అప్పుడప్పుడూ సినిమాకు వెళుతుంది. సినిమాలో అబ్బాయిలా బుడుగు అందంగా ఉంటాడని బామ్మ బుడుగును మెచ్చు కుంటుంది.

బామ్మకు లోకజ్ఞానం కొన్ని విషయాల్లో తక్కువ. ఒకసారి కుటుంబంతో బామ్మ సినిమా షూటింగ్ చూడడానికి వెళ్ళింది. అక్కడ ఒక అమ్మాయిని ఒక రౌడీ బెదిరిస్తున్నాడు. బొమ్మ అది షూటింగ్ అని తెలియక నిజమనుకొని "ఒరే గోపాళం' వాడు ఆ పిల్లను అల్లరి పెడుతున్నాడు. నువ్వయినా చెప్పరా తప్పని" అన్నది. అది ఆమె అమాయకత్వానికే కాక మంచి తనానికి కూడా నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

బామ్మ వంటగదిలో ఎప్పుడయినా తేలుకుడితే "బాబోయ్" అని కేకలేస్తుంది. బుడుగు బీడీలు తెచ్చి బామ్మ వత్తుల పెట్టలో దాచుకుంటాడు. అవి బామ్మ కళ్ళపడినప్పుడు కూడా ఆమె బాబోయ్ అని అరుస్తుంది. ఒకసారి ఇంట్లో వంద రూపాయలు పోయాయి. అప్పుడు బాబాయి స్నేహితుడొకడు, డిటెక్టివ్ నంటూ వచ్చి వంటగదిలో భూతద్దం కోసం అన్నాడు. బామ్మ చీపుర కట్ట తీసి డిటెక్టివ్ను చితక్కొట్టబోతే బాబాయి వాడిని రక్షించాడు. ఆ తరువాత పోయిన వంద రూపాయలు బామ్మ వత్తుల పెట్టెలో దొరికాయి. బామ్మ బాబాయి ఎప్పుడన్నా ఏడిస్తే రూపాయి ఇస్తుంది. అప్పుడు బాబాయి సినిమాకు వెళతాడు. కాని బుడుగు ఏడిస్తే జీళ్ళముక్క పెడుతుంది. లేకపోతే ఓ కాణి ఇస్తుంది. రూపాయి ఇవ్వదు.

బామ్మది మంచి మనసు. ఇంట్లో వాళ్ళకే కాదు పరాయి వాళ్ళు ఏడ్చినా బాధపడుతుంది. పొరుగింట్లో ఉండే పిన్నిగారు తన భర్త, కొట్టాడని ఏడుస్తూ వస్తే ఆవిడకు కాఫీ ఇస్తుంది. ఆమె భర్తను పిలిచి చీవాట్లు పెట్టి ఆయనకు కూడా కాఫీ ఇస్తుంది. వారిద్దరూ ఎప్పుడయినా కాఫీ తాగాలని అనుకుంటే ఏడుస్తూ బామ్మ దగ్గరకు వస్తారని బుడుగు అభిప్రాయం. ఒకసారి పొరుగు వీధిలో ఒకరింటికి వెళ్ళ వలసిన బంధువులకు ఇల్లు తెలియకపోతే బుడుగు తమ ఇల్లు చూపించి అదే బంధువుల ఇల్లు అని చెప్పాడు. వాళ్ళందరూ తమ ఇంటికి వస్తే బామ్మ బాధపడలేదు. వాళ్ళందరికీ కాఫీలు ఇచ్చి గౌరవించింది. తరువాత బుడుగును ముద్దు పెట్టుకుంది.

బుడుగు గొడవ భరించలేక బడిలో వేద్దామనుకున్నారు. బుడుగు కూడా బడికి వెళ్ళడానికి సిద్ధపడ్డాడు. కాని బుడుగు అల్లరి గరించి అందరికి తెలుసు కాబట్టి వాడిని ఎవరూ బడిలో చేర్చుకోరు అని వాడి అమ్మ, నాన్న అనుకొన్నారు. బామ్మ తీసుకొని వెళితే చేర్చుకుంటారని అందరూ నిర్ణయించుకుంటే బామ్మ సరేనంది. బుడుగును తీసుకొనిబామ్మ బయలుదేరిందో లేదో బడి మేష్టరు పరుగు తీస్తూ వచ్చి, ఐడి మూసేశాం అని చెప్పాడు. చివరకు బుడుగు అల్లరి మానేస్తే వేసవి సెలవుల తరువాత బడిలో చేర్చుకుంటాను అన్నాడు. బుడుగు అల్లరి మానేశాడు, బుడుగు అల్లరి మానేస్తే అందరు హడలిపోయారు. భయపడిపోయారు. వాడికి ఒంట్లో బాగాలేదని ఒకరు, దిష్టి తగిలిందని మరొకరు భావించారు. బామ్మ కూడా బుడుగు అల్లరి చేయకుండా బుద్ధిమంతుడుగా ఉండడాన్ని భరించలేకపోతుంది. ఆ తరువాత అల్లరి చేసినప్పుడు సంతోషించింది. వాడిని ముద్దు పెట్టుకుంది.

బామ్మ పాత్రను ముళ్ళపూడి వెంకటరమణ తెలుగు నేలపై బామ్మలు ఎలా ప్రవర్తిస్తారో అలాగే ప్రవర్తించినట్లు సహజ సుందరంగా వర్ణించారు. సదాచార సత్సంప్రదాయాలు పాటిస్తూ, కుటుంబ సభ్యులందరికీ ప్రేమానురాగాలు పంచుతూ, కుటుంబ పెద్దగా, బాధ్యతలు నిర్వహిస్తూ, అతిథి అభ్యాగతులను ఆదరిస్తూ పాఠకుల మనస్సులో బామ్మ పాత్ర శాశ్వతంగా నిలిచిపోతుంది.

.......................

3. ముళ్ళపూడి వెంకట రమణ బుడుగు నవలలో రాధ పాత్రను చిత్రించిన విధమెట్టిది?

జ. రాధ బుడుగు నవలలో కథా నాయకుడైన బుడుగు తల్లి. ఆమె భర్త గోపాలం. ఆ దంపతుల ఏకైక సంతానం బుడుగు. వారితోపాటు ఆ కుటుంబంలో బామ్మ, బుడుగు బాబాయి ఉంటారు. రాధ చాల అందంగా ఉంటుంది. బామ్మ ఒక్కోసారి రాధ బుగ్గ మీద వేలితో పొడిచి నీ ఇల్లు బంగారంగాను అని కోప్పడితే రాధ ఒక విధంగా నవ్వుతుంది. అప్పుడామె చాలా బాగుంటుందని బుడుగు అభిప్రాయం.

గోపాలానికి భార్య రాధ అంటే చాలా ప్రేమ. ఒంటరిగా ఉన్నపుడు గోపాళం రాధతో సరసంగా చిలిపి పనులు చేస్తుంటాడు. ఒక రోజు బుడుగు వెళ్ళేసరికి ఆ గదిలో గోపాళం రాధ చెవిని మెలిపెడుతున్నాడు. బుడుగు 'ఆకలేస్తోంది అన్నం పెట్టు" అన్నాడు. రాధ నవ్వుతూ "చీ పోకిరీ

వెధవ కానా" అని అంది. అలాంటి సమయంలో వెళ్ళకూడదని ఆ తరువాత బాబాయి బుడుగుతో చెప్పాడు. గోపాలం రాధను ఒక్కోసారి "పిల్లా" అని పిలుస్తాడు. తండ్రిని అనుకరిస్తూ బుడుగు ఒక్కోసారి అమ్మను పిలుస్తాడు. తండ్రిని అనుకరిస్తూ బుడుగు ఒక్కోసారి అమ్మను 'పిల్లా' అని పిలిస్తే రాధ నవ్వుతూ కోప్పడుతుంది. ఒక రోజు గోపాళం రాధను బుడుగు గొంతును అనుకరిస్తూ 'పిల్లా! వంటయిందా?"

అన్నాడు. రాధ బుడుగు అనుకొని 'వెధవ కానా! ఏమిటా పొగరు" అంటూ వెనక్కుతిరిగి చూస్తే నాన్న కనిపించాడు. రాధకు కోపం వచ్చి గోపాళాన్ని "ఏమిటా సరసాలు' అంటూ విసుక్కొంది. తరువాత ఎందుకో కళ్ళనీళ్ళు పెట్టుకొంది. అప్పుడు రాధను ఏడిపించినందుకు బుడుగు వాళ్ళ నాన్నను తిట్టాడు. బుడుగు అంటే రాధకు వల్లమాలిన అకిమానం. బుడుగు వయస్సు ఏడేండ్లు అయినా రాధను ఎవరన్నా అడిగితే ఆరేండ్లు అని చెపుతుంది. బుడుగును "బొబ్బ పోసుకుందువు" అని "బువ్వపెత్తనా" అని అడుగుతుంది. పదిమందిలో ఉన్నప్పుడు. అలా అడిగితే బుడుగు అవమానం అంటాడు. ఒకసారి ఆ మాట అంటే రాధకోప్పడి స్నానం చేయించడానికి బదులు తలంటు పోసింది. రాధ అంటే గోపాలానికి కూడా భయమే. ఒకసారి గోపాళం అద్దం పగుల కొట్టాడు. రాధ తిడుతుందని భయపడ్డాడు. ఆ సంగతి బుడుగు గ్రహించి తానే అద్దాన్ని పగుల గొట్టానని రాధతో చెప్పి వాళ్ళ నాన్నను. రక్షించాడు. అసలు విషయం గ్రహించి రాధ బుడుగును ముద్దు పెట్టుకుంది.

బుడుగు నిద్ర పోయేటప్పుడు అందంగా ఉంటాడని, మెడ్రాస్, క్రాఫింగు దువ్వుకుంటే పండులా ఉంటాడని రాధ భర్తతో చెపుతుంది. రాధకు రైల్లో ఆడవాళ్ళ కంపార్ట్మెంట్ ఎక్కడం ఇష్టం ఉండదు. అక్కడ అందరూ పోట్లాడుతారని, చోటియ్యరని, జరగరని ఆమెకు భయం. కాని, గోపాళం ఆమెను బుడుగుతోసహా ఆడవాళ్ళ పెట్టెలో ఎక్కిస్తాడు. ఆడవాళ్ళ పెట్టెలో ఉన్న ఆడవాళ్ళు బుడుగును మెచ్చుకుంటూ, అతనిని ముద్దాడుతూ ఉంటే రాధలోని తల్లి మనసు సంతోషపడింది, అక్కడి స్త్రీలు బుడుగుతో చేసిన సంభాషణలకు ఆమె మురిసిపోయింది.

బుడుగును బడిలో చేర్చాలని అనుకున్నారు. బుడుగు కూడా బడిలో చేరాలనుకున్నాడు. కాని అప్పటికే బుడుగు గురించి ఆ ఊళ్ళో పంతుళ్ళందరికి తెలుసు కాబట్టి చేరుకోరేమో అంది రాధ. నిజమే అన్నారు. గోపాళం, బాబాయి, బామ్మ చేరిస్తే బళ్ళో చేర్చుకుంటారని అందరూ

తీర్మానించారు. బామ్మ బుడుగును తీసుకొని బడిలో చేర్చడానికి తీసుకొని వెళుతుంటే బడిలోని మేష్టరు ఏడ్పుమాని, బడి మూసేశామని చెప్పాడు. బతిమిలాడారు. బుడుగు అల్లరి మూస్తే వేసవి సెలవుల తరువాత చేర్చుకుంటానని అన్నాడు.అన్నాడు. రాధ బుడుగు అనుకొని 'పెధవ కానా! ఏమిటా పొగరు" అంటూ వెనక్కుతిరిగి చూస్తే నాన్న కనిపించాడు. రాధకు కోపం వచ్చి గోపాళాన్ని "ఏమిటా సరసాలు' అంటూ విసుక్కొంది. తరువాత ఎందుకో కళ్ళనీళ్ళు పెట్టుకొంది. అప్పుడు రాధను ఏడిపించినందుకు బుడుగు వాళ్ళ నాన్నను తిట్టాడు.

బుడుగు అంటే రాధకు వల్లమాలిన అకిమానం. బుడుగు వయస్సు ఏడేండ్లు అయినా రాధను ఎవరన్నా అడిగితే ఆరేండ్లు అని చెపుతుంది. బుడుగును "బొబ్బ పోసుకుందువు" అని "బువ్వపెత్తనా" అని అడుగుతుంది. పదిమందిలో ఉన్నప్పుడు. అలా అడిగితే బుడుగు అవమానం అంటాడు. ఒకసారి ఆ మాట అంటే రాధకోప్పడి స్నానం చేయించడానికి బదులు తలంటు పోసింది. రాధ అంటే గోపాలానికి కూడా భయమే. ఒకసారి గోపాళం అద్దం పగుల కొట్టాడు. రాధ తిడుతుందని భయపడ్డాడు. ఆ సంగతి బుడుగు గ్రహించి తానే అద్దాన్ని పగుల గొట్టానని రాధతో చెప్పి వాళ్ళ నాన్నను. రక్షించాడు. అసలు విషయం గ్రహించి రాధ బుడుగును ముద్దు పెట్టుకుంది.

బుడుగు అల్లరి మానేసి బుద్ధిమంతుడయ్యాడు. దాంతో అందరికీ బుడుగుకేమయింది అనుకున్నాడు. బుడుగు వాళ్ళ నాన్న గోపాళం హడలిపోయాడు. భయపడిపోయాడు. రాధ దగ్గరకు వెళ్ళి "వాడు అస్సలు అల్లరి చెయ్యడం లేదే రాధా! వాడికి ఒంట్లో బావులేదా?" అని అడిగాడు. రాధ “దిష్టి తగిలిందేమోనండి" అని బదులు చెప్పింది. బుడుగు అల్లరి చేస్తేనే బాగుంటుందని, అల్లరి చేయకపోతే బాగుండదని రాధ, ఆమెతోపాటు అందరూ అనుకుంటారు. బుడుగును రాధ, గోపాలం అందరూ అల్లరి చెయ్యమని బ్రతిమిలాడారు. బుడుగు సిగ్గుపడ్డాడు తప్ప చెయ్యలేదు. బుడుగుకు రాధ చాలా అందంగా కనిపిస్తుంది. బుడుగుకి రాధ ముక్కు అందంగా కనిపిస్తుంది. ఆమె నవ్వు బుడుగుకు చాల నచ్చుతుంది. గోపాలం కన్నా, బాబాయి కన్నా సీతకన్నా, జ్ఞాన ప్రసూనాంబ కన్నా, పక్కింటి పిన్నిగారి కన్నా, తనకన్నా తన తల్లి రాధే బాగుంటుందని బుడుగు అంటాడు. దీన్నిబట్టి బుడుగుకు రాధంటే ఎంత ఇష్టమో ఎంత ప్రేమో అర్థం చేసుకోవచ్చు. రాధ ఒక మంచి గృహిణి. భర్తను ప్రేమించి, అనుకూలంగా వ్యవహరించే

భార్య. బామ్మ ఆజ్ఞలను తు.చ. తప్పకుండా పాటిస్తూ గౌరవించే మహిళ. గోపాలం తమ్ముడిని సొంత తమ్ముడిలా భావిస్తూ, అతని తప్పులను క్షమిస్తూ ఆదరించే వదిన. గోపాళం కోసం ఇంటికి వచ్చే స్నేహితులకు అతిథి మర్యాదలు చేసి తృప్తి కలిగించే ఇల్లాలు అన్నింటిని మించి బుడుగు వంటి అల్లరి పిల్లవాడిని భరిస్తూ, వాడి అభిమానాన్ని పొందుతూ కుటుంబాన్ని సమర్థవంతంగా నడుపుకొస్తున్న తల్లి. రాధలోని ఇన్ని సుగుణాల వలననే గోపాళం ఆమెను ప్రేమిస్తాడు. ఆదరిస్తాడు. గౌరవిస్తాడు. ఆమెకు భయపడతాడు. ఒకసారి మరొక స్త్రీ వంక చూచిన గోపాళం. ఆ విషయం రాధకు చెపుతానని బుడుగు అంటే భయపడి వాడికొక కాణి లంచంగా ఇచ్చి, చెప్పవద్దని బతిమిలాడాడు. ఆమెను ముళ్ళపూడి వెంకట రమణ గొప్ప తల్లిగా తీర్చిదిద్దాడు.

.................................

ప్ర. 4. బుడుగు నవలలో ముళ్ళపూడి వెంకటరమణ పక్కింటి పిన్నిని ఎలా చిత్రించాడు?

జ॥ బుడుగు నవలలో బుడుగు తల్లిదండ్రులు రాధా గోపాళం నివసించే ఇంటికి ప్రక్కనే ఉండే ఇంటిలో ఒక దంపతులు నివాసం ఉండేవారు. ముళ్ళపూడి వెంకటరమణ ఆ దంపతులలో ఎవరికీ పేరు పెట్టలేదు. వారిద్దరిలో భార్యను పక్కింటి లావుపాటి పిన్నిఅని, భర్తను లావుపాటి పిన్నిగారి మొగుడని బుడుగు నవలలో ముళ్ళపూడి వారు సంబోధించారు. పిన్నిగారికి బుడుగు అమ్మ రాధ తోడి, బామ్మతోటి బాగా సంబంధం ఉండేది. పిన్నిగారి మొగుడికి బుడుగు వాళ్ళ నాన్న గోపాలానికి స్నేహం ఉండేది. ఆ విధంగా ఆ కుటుంబం ఈ కుటుంబం తరచుగా మాట్లాడుకొనేవారు.

పక్కింటి పిన్నిగారు అప్పుడప్పుడు బుడుగు వాళ్ళ బామ్మతో పోట్లాడుతుంది. ఆవిడ ఎప్పుడూ అబద్ధాలు చెపుతుంది. ఒక రోజు పేరంటంలో కూర్చుని తనకు పెద్ద జడ ఉందని అబ్ధం చెప్పింది. ఆవిడకు అంతజడలేదని, ఆవిడది సవరం జడ అని బుడుగుకు తెలుసు. ఆమె బుడుగు వాళ్ళ అమ్మ రాధ జడ చిన్నది అనే సరికి బుడుగుకి కోపం వచ్చి "కొయ్యే నీది నిజం జడరాదు, సవరం జడలే" అన్నాడు. ఆవిడ బుడుగును కోపంగా చూసి నోర్ముయ్ అంటూ తిట్టింది. బామ్మ వచ్చి ఆమెతో పోట్లాడింది. అందు వలన ఆమెకు బుడుగు అంటే కోపం. బుడుగు వాళ్ళింటికి వెళితే తలుపు వేసుకుంటుంది. బుడుగు అప్పుడు కిటికీలోంచి లోపలికి వెళతాడు.

ఆమె ఏమన్నా అంటే ఆమెకు చెప్పకుండా, చిక్క కుండా పారిపోతాడు. ఆమె ఏమీ చేయలేక తన మొగుడితో చెప్పి ఏడుస్తుంది. పక్కింటి లావుపాటి పిన్నిగారి మొగుడుకు తెలివితేటలు లేవని బుడుగు అభిప్రాయం. ఎందుకంటే ఒకసారి బుడుగు, కుక్కను ఇంట్లోకి రమ్మంటే రాలేదని దాని తోకపట్టుకొని లాగసాగాడు. అప్పుడాయన తోకపట్టుకొని లాగకురా! కరుస్తుంది" అన్నాడు. "తోక కరువదుగదా! అది కూడా ఆయనకు తెలియదని బుడుగు అనుకున్నాడు.

పక్కింటి పిన్నిగారికి తన భర్త బీడీలు తాగడం ఇష్టం లేదు. ఆ విషయాన్ని ఆమె భర్తకు చెప్పి, ఎప్పుడూ బీడీలు తాగొద్దు అని చెప్పింది. కాని ఆయన బుడుగు వాళ్ళింటికి వచ్చి వాళ్ళ నాన్న దగ్గర కూచొని బీడీలు కాలుస్తాడు. అప్పుడు బుడుగు ఆయనతో "నీ సంగతి పిన్నికి చెపుతాను" అని బెదిరిస్తే ఆయన భయపడి బుడుగును ముద్దు పెట్టుకొని ఒక కానీయో, పదికాణీలో ఇచ్చి చెప్పొద్దని బ్రతిమిలాడతాడు. బుడుగు సరేనని చెప్పి పిన్ని దగ్గరకు వెళ్ళి "మీ మొగుడు మా నాన్నతో కలిసి బీడీలు కాల్చలేదండీ" అని అబద్ధం చెప్పి వస్తారు.

కొత్త సంవత్సరం రాగానే బుడుగు పక్కింటి పిన్నిగారి కుటుంబం గురించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.

1. పిన్నిగారి మొగుడిని ఒకరాయితో కొడితే ఒక కాణిఇస్తున్నాడు కాబట్టి ఇక ముందు పది రాళ్ళతో కొట్టి పది కాణీలు తీసుకోవాలి.

2. పిన్ని మొగుడు బీడీలు కాల్చడం లేదని ఒకసారి ఆమెకు చెపితే ఒక కాణి ఇస్తున్నాడు కనుక ఇక ముందు పదిసార్లు చెప్పి పదికాణీలు సంపాదించాలి.

3. కొత్త సంవత్సరం పిన్ని ఇంకా లావు అవుతుందని చెపితే అయితే నీకెందుకు అన్నది దాన్ని గురించి ఆలోచించాలి. పక్కింటి పిన్ని గారిని వాళ్ళ మొగుడు ఎపుడైనా తిడితే ఆమె బామ్మ దగ్గరకు వచ్చి ఎడుస్తుంది. బామ్మ ఏడవ కమ్మా అవి ఓదారుస్తూ కాఫీ ఇస్తుంది. కాసేపటి తర్వాత పిన్ని మొగుడిని పిలిచి మిగిలి ఉన్న కాఫీలో కాసిని నీళ్ళుపోసి ఇస్తుంది.

పక్కింటి పిన్ని ఏడుస్తూ వెళ్ళిన తర్వాత బుడుగు నాన్న, పిన్ని మొగుడు ఇంగ్లీషులో ఏదో మాట్లాడుకుంటారు. అప్పటిదాకా ఏడుపు ముఖం పెట్టిన మొగుడు పిన్ని ఏడవడం చూసి నవ్వుతాడు. పిన్నిగారి ఇంట్లో కాఫీ పొడుం అయిపోతే పిన్నిగారు ముందుగా బామ్మ దగగరకు ఏడుస్తూ వచ్చి కాఫీ తాగుతుంది. తరువాత ఆమె మొగుడు వచ్చి కొంచెం కాఫీ తాగుతాడు.

తర్వాత బుడుగు నాన్న గోపాళంతో ఇంగ్లీషులో మాట్లాడి సిగరెట్లు కాల్చి వెళ్ళిపోతాడు ఒక రోజు పిన్నిగారు బుడుగు ఇంటికి వస్తే వాడు "ఏవండీ! మీ ఇంట్లో కాఫీ పొడడం అయిపోయిందా? అందుకే ఏడుస్తూ వచ్చారా?" అని అడిగాడు. ఇంట్లో అందరూ పెద్దగా అరవడంతో ఆ మాటలు పిన్నిగారికి వినిపించలేదు. ఆ తరువాత రాధ, గోపాలం బుదుగును తిట్టారు.

పక్కింటి లావు పాటి పిన్ని ఎప్పుడన్నా సినిమా కెళితే వాళ్ళ మొగుడికి ఆ రోజు పండగట. ఆ విషయం గోపాలం రాధతో చెప్పాడు. అమ్మ ఆ మాటలు విని కోప్పడింది. ఒక రోజు కొత్త ప్రైవేటు మేష్టరు బుడుగుకు పాఠాలు చెప్పడానికి వస్తే ఆ ఇంట్లో పెద్ద గొడవ అయింది. ఆ గొడవకి ప్రైవేటు మేష్టరు హడలి పోయాడు. అప్పుడు పక్కింటి మొగుడు వచ్చి బుడుగుతో "ఏరా బుడుగూ! మీ ఇంట్లో ఈ రోజు దీపావళా?" అని అడిచాడు.

ఇంట్లో అందరూ ఒకరి మీద ఒక్కరు గౌడవ పడితే అది దీపావళి అని బాబాయి. చెప్పాడు. అందుకనే పిన్ని మొగుడు అలా ప్రశ్నవేశాడు. అది దీపావళి అయితే పిన్ని గారింట్లో ప్రతిరోజు దీపావళే అని బుడుగు అనుకుంటాడు. పక్కింట్లో ఉండే పిన్ని బాబాయిల వలన బుడుగుకు అప్పుడప్పుడు డబ్బు వచ్చేది.. అది బుడుగుకు ఇష్టం.

..............................

5. బుడుగు నవలలో బాబాయి పాత్ర ప్రాధాన్యమెట్టిది?

(లేదా)

'బుడుగు' నవలలో బాబాయి పాత్ర చిత్రణలో ముళ్ళపూడి వెంకట రమణ చూపిన నేర్పు ఎట్టిది?

జ.॥ బుడుగు నవలలో బుడుగు ప్రధాన పాత్ర, బుడుగు, అమ్మ రాధ. నాన్న గోపాలం, వారితోపాటు బామ్మ, వాళ్ళ బాబాయి ఉంటారు. ఆ బాబాయికి రచయిత పేరు పెట్టలేడు. బాబాయి బుడుగుకు అనేక విషయాలు నేర్పుతాడు. బాబాయి సంధ్య వార్చడు. బీడీలు, సిగిరెట్లు కాలుస్తాడు. అతని మాట ఇంట్లో ఎవరూ వినరు ఏదన్నా. చెపితే ఏడిశావుపో' అంటారు. కాని బాగా చదివే ఒక అమ్మాయి ఉంది. ఆ అమ్మాయి బాబాయి మాట వింటుంది.

బాబాయికి కృతజ్ఞత తక్కువని బుడుగు అభిప్రాయం బాబాయి కాలేజీకి వెళ్ళే సమయానికి ఓ అమ్మాయి రెండు జడలు వేసుకొని ఎదురుగా వస్తుంది. బాబాయి నవ్వుతాడు. వంట పూర్తి

కాక బాబాయి లేటయినా ఆ అమ్మాయి సమయానికి వస్తుంది. అందుకని బాబాయి బుడుగును అరుగుమీద ఉండమని, ఆ పిల్ల వచ్చినప్పుడు చెప్పమని చెప్పాడు. బుడుగు చూస్తూ కూర్చున్నాడు. అంతలో ఆ పిల్ల వచ్చింది. బాబాయిని పిల్చుకొని వచ్చేసరికి ఆలస్యమవుతుందని బుడుగు ఆ పిల్లను పిలిచి 'ఇక్కడే ఉండు' అని చెప్పిలోపలకి వెళ్ళాడు. బాబాయిని పిలిసే రాలేదు సరికదా! అరవకు బోడి వెధవా!" అని తిట్టాడు. అందుకే కృతజ్ఞత లేదు అంటాడు బుడుగు.

బాబాయి, అతనిని స్నేహితులు మహా చిలిపివాళ్ళు. సాయంకాలు షికారుకు వెళ్ళినప్పుడు ఆడపిల్లలు కనిపిస్తే ఊరుకోరు. వాళ్ళకు ఈల వేయడం రాదు కనుక బుడుగు చేత ఈ వేయిస్తారు. ఈల వేసినందుకు బుడుగుకు కొన్ని కాణీలు ఇస్తారు. బీచ్ కి వెళ్ళినప్పుడు కూడా ఆడపిల్లలు కనిపిస్తారు. బుడుగు చేత ఈల వేయిస్తారు. ఒకసారి అక్కడికి ఇందిర అనే అమ్మాయి వచ్చింది. ఈలవేసి ఆ అమ్మాయిని పిలవమన్నాడు. బాబాయి. బాబాయి కోసం బుడుగు ఆయమ్మాయిని పిల్చాడు. ఆ అమ్మాయి ఇటు తిరిగి పోకిరీ వెధవా అంది. బాబాయి, అతని స్నేహితులు పారిపోయారు. ఆ అమ్మాయి బుడుగును పట్టుకుంది. మొట్టి కాయ వేసింది. తరువాత ముద్దు పెట్టుకుంది. "మీ ఇంటికి పద మీఅమ్మతో చెపుతా!" అంటూ బుడుగు చెయ్యి పట్టుకుంది. బుడుగు సరే రా!" అన్నాడు. అంతలో బాబాయి వచ్చి ఆ అమ్మాయిని ఇంటికి రావద్దని, బుడుగును వదిలేయమని, తానే తంతానని బతిమిలాడేడు సరేనని ఆ అమ్మాయి విడిచి పెట్టి వెళ్ళింది.

ఒకసారి బాబాయి సుబ్బలక్ష్మి అనే అమ్మాయి ఇంటి ముందు ముగ్గేస్తుంటే సుబ్బలక్ష్మి ముక్కు బావుంది అన్నాడు. సుబ్బలక్ష్మి కొంచెం నవ్వింది. కాని బాబాయి అన్న మాట సుబ్బలక్ష్మి తాత విన్నాడు. బాబాయి మీద కొప్పడ్డాడు. బాబాయి తాను ముక్కు అనలేదు. అని, ముగ్గు అని అన్నానని అబద్దం చెప్పాడు. సుబ్బలక్ష్మి తాత నమ్మలేదు. సుబ్బలక్ష్మిని అడిగితే ముగ్గే అన్నాడు అని అబద్ధం చెప్పింది. లోపలికి వెళ్ళిపోయింది. అప్పుడు బుడుగు అబద్ధం చెప్పడం తప్పు అనుకుంటూ సుబ్బలక్ష్మి తాత దగ్గరకు వెళ్ళి మా బాబాయి ముక్కు అనే అన్నాడు. ముగ్గు అనలేదు" అని నిజం చెప్పాడు. అంతలో బుడుగు వాళ్ళ నాన్న, బామ్మ బాబాయిని లోపలికి

పిల్చి బాగా తిట్టారు. బాబాయి దీనికంతటికీ బుడుగే కారణమంటూ బుడుగు తలమీద టెంకిజెల్ల కొట్టాడు.

బాబాయి లౌలెటర్స్ రాస్తుంటాడు. ఒకసారి ఒక లౌలెటర్ వ్రాసి బుడుగు చేతికిచ్చి సీతకిచ్చి రమ్మన్నాడు. సీత నాన్న కనిపించినా ఇవ్వద్దు అని కూడా చెప్పాడు. బుడుగు వెళ్ళేసరికి సీత నాన్న చావిట్లో కూర్చుని ఉత్తరం ఎవరికి అంటూ లాక్కున్నాడు. చదివాడు. ఉందు వీడి పని చెప్తాను అంటూ చిందులేశాడు. బుడుగు, బాబాయిని కాపాడడానికి "ఈ ఉత్తరం బాబాయి రాయలేదు. నేనేరాశా" అని చెప్పి పరుగెత్తాడు. అయినా సీత నాన్న ఇంటికి వచ్చాడు. బాబాయి, బుడుగు దాక్కున్నారు. సీత నాన్న, బుడుగు నాన్న మాట్లాడు కొని సీతకు, బాబాయికి పెళ్ళి చేద్దామని నిర్ణయించుకున్నారు. ఆ విధంగా బుడుగు కారణంగా బాబాయికి పెళ్ళి నిశ్చయమయింది. బుడుగు చిన్న పిల్ల వాడు కావడంవల్ల బాబాయి అతనికి తెలియని విషయాలు చెప్పేవాడు. బాబాయి బుడుగు చెప్పిన కొన్ని విషయాలు.

1. పిల్లలను కొడితే దేవుడిని కొట్టడంతో సమానం.
2. అమ్మ నాన్నలు ప్రైవేటు చెప్పుకొనేటప్పుడు అన్నం పెట్టమని అడక్కూడదు.
3. టోకరా అంటే అబద్ధం చెప్పడం.
4. సంక్రాంతి అంటే మంచి పండుగ. భోగి అంటే సంక్రాంతి.
5. సిగిరెట్లు కుర్రాళ్ళే కాల్చాలి.
6. షికారు కెళ్ళినప్పుడు సుబ్బలక్ష్మి వీధిలో ఉంటే గూడ్సు రైలులా చిన్నగా నడవాలి.
7. సుబ్బలక్ష్మి తాతయ్య కనిపిస్తే మెద్రాసు రైలులా పరుగెత్తాలి.
8. ధైర్యం అంటే సుబ్బలక్ష్మితో మాట్లాడడం.
9. గుడి అంటే ఆడ బడి అని అర్థం.
10. దీపావళంటే పేలడం. అందరూ గట్టిగా ప్రైవేట్లు చెప్పుకుంటే అదే దీపావళి, బాబాయికి ఇంకాపై చదువులు చదవాలని కోరిక కాని బొమ్మ, గోపాళం వద్దని, ఉద్యోగం చూసుకోవాలని చెప్పడంతో బాబాయి చదువుకు స్వస్తి చెప్పాడు. బుడుగుతో కాలక్షేపం చేయడం, ఆడ పిల్లలను అల్లరి చేయడం తప్ప బాబాయికి ప్రత్యేకమయిన వేరే పని ఉన్నట్లు కనిపించదు.

బుడుగుకు చిలిపి సలహాలు ఇవ్వడం, బుడుగు చేత కొన్ని చిలిపి పనులు చేయించడం, స్నేహితులతో కలిసి తిరగడం బాబాయి ప్రత్యేకతగా కనిపిస్తాయి.

..........................

6. 'బుడుగు' నవలలో సీత కున్న ప్రాధాన్యమెట్టిది?

జ|| 'బుడుగు' నవలలో బుడుగు ప్రధాన పాత్ర. బుడుగు తల్లి రాధ. తండ్రి గోపాళం. గోపాళం తమ్ముడు బాబాయి. అతనికి ముళ్ళపూడి వెంకట రమణ పేరు పెట్టలేదు. నవలలోని కథ అంతా బుడుగు ఆత్మాశ్రయ ధోరణిలో చెప్పినట్లు సాగడంతో బాబాయి అని చెప్పారుగాని ఆయన పేరును ప్రస్తావించలేదు. ఆ బాబాయికి ఇష్టమైన అమ్మాయి సీత. బాబాయికి సీతకి ప్రేమ. బాబాయి కాలేజీకి వెళ్ళే సమయానికి సీత కూడా కాలేజీకి బయలుదేరుతుంది. ప్రతిరోజు బుడుగు వాళ్ళ ఇంటిముందు వాళ్ళిద్దరూ ఎదురుపడతారు. సీతను చూచినప్పుడు బాబాయి నవ్వుతాడు. సీత రెండు జడలు వేసుకుంటుంది. ఒక రోజు ఇంట్లో వంట ఆలస్యమయింది. బాబాయి లేటు అయ్యాడు.

సీత వచ్చే టైమయింది. బాబాయి సీతను చూడ్డానికి వీధి అరుగు మీదికి వస్తే ఇక్కడ ఏం చేస్తున్నావంటూ బుడుగు నాన్న తిడతార గుగు అమ్మ నవ్వుతుంది. అప్పుడు బాబాయి బుడుగును అరుగు మీ ఉండమని, మాట.సీత వచ్చేటప్పుడు ముందుగా గుర్తించడం కష్టం కార్లు అడ్డం వస్తే సీత కనిపించదు. సీత రెండు జడల్లో ఒకటి ముందుకు, ఒకటి వెనుక్కు వేసుకున్నా బుడుగు గుర్తించలేదు. ఆ రోజు సీత గబుక్కున వచ్చేసింది. బాబాయిని పిలిచేటంత టైం లేదు. అందుకని బుడుగు సీతను ముందు పిల్చి 'కాసేపు ఇక్కడే ఉండు' అని చెప్పి లోపలికి వెళ్ళి బాబాయిని పిల్చాడు. సీత రోడ్డు మీద నిలబడింది రా" అన్నాడు. బాబాయి 'అరవకురా బోడి వెధవ' అని తిట్టాడు. బుడుగుకు కోపం వచ్చింది. ఒకరోజు బాబాయి సీత బుడుగు వాళ్ళ ఇంట్లో ఒక గదిలో చదువుకుంటున్నారు. చదువుకునే వాళ్ళలాగా లేదు వాళ్ళ వ్యవహారం, అందుకే కాబోలు వాళ్ళ వరుస బాగాలేదని బామ్మ విసుక్కుంది. బుడుగు కూడా అలాగే అనుకున్నాడు. గదిలోకి వెళ్ళి 'మీ వరుసయేం బాగాలేదు. ఇది నా అభిప్రాయం" అది చెప్పాడు. "ఏడిశావు

లేవోయ్ బోడి వెధవా. నీ బోడి అభిప్రాయం నువ్వూనూ" అని నవ్వేశాడు బాబాయి. గుండు మీద ఒక టెంకిజెల్ల కూడా వేశాడు. సీత పకపకా నవ్వింది.

ఒకసారి బాబాయి సీతకు లౌలెటర్ వ్రాశాడు. దాన్ని బుడుగుకి ఇచ్చి సీత వాళ్ళ ఇంటికి వెళ్ళి సీతకు ఇచ్చి రమ్మన్నాడు. సీత వాళ్ళ నాన్న కనిపిస్తే ఆయనకు ఇవ్వవద్దని చెప్పాడు. బుడుగు వెళ్ళేసరికి సీత వాళ్ళ నాన్న చావిట్లో కూర్చుని ఉన్నాడు. "ఎవరికిరా 'ఆ ఉత్తరం' అని బుడుగును అడిగాడు. "ఎవరికో నీ కెందుకురా?" అన్నాడు బుడుగు. భడవా! ఇలారా అంటూ పిలిచి ఆయన బుడుగు దగ్గర ఉన్న ఉత్తరం లాగేసుకున్నాడు. చదివి "రాస్కెల్ నా కూతురుకు ఉత్తరం రాస్తాడా? చెప్తా ఉండు" అంటూ రంకెలేశాడు. సీత నాన్న దగ్గర నుండి ఉత్తరం లాగేసు కోవాలని బుడుగు చూశాడుగాని ఆయన బాగా ఎత్తుకాబట్టి అందలేదు.

బాబాయికి దీని వలన ప్రమాదం అని బుడుగు గుర్తించాడు. నాన్నా, బామ్మ, బాబాయికి ప్రైవేటు చెపుతారని భయపడ్డాడు. ఎలాగయినా రక్షించాలనుకున్నాడు. "సీత నాన్నా? ఆ ఉత్తరం బాబాయి రాయలేదు. నేనే రాశా!" అంటూ పరుగెత్తి వెళ్ళి పోయాడు. అయినా సీత వాళ్ళ నాన్న ఆగలేదు. బుడుగు వాళ్ళ ఇంటికి వచ్చాడు. అప్పుడు భయమేసిబాబాయి వంటింట్లో దాక్కున్నాడు. సీత వాళ్ళ నాన్న బుడుగు వాళ్ళ నాన్న, బామ్మలతో మాట్లాడారు. తరువాత సీతకు, బాబాయికి పెళ్ళి చేద్దాం అనుకున్నారు. ఆ విధంగా బుడుగు వాళ్ళ పెళ్ళికి కారణమయ్యాడు.

నిజానికి సీతకు నవలలో ఉన్న ప్రాధాన్యం ఏమీ లేదు. బాబాయి పాత్ర ఎలాంటిదో చెప్పడానికి ముళ్ళపూడి వారు ఆ పాత్రను సృష్టించారు. తప్ప దాని వలన కథకు జరిగిన ఉపయోగం లేదు. బుడుగు బాబాయిని కాపాడ బోయిన సన్నివేశంలో అతని చురుకుదనం, వారి పెళ్ళికి బుడుగు కారణమయ్యాడో తెలపడానికి ఈ సీత పాత్ర ఉపయోగపడింది.

.......................

# 16. బాలల నవలలు - వైశిష్ట్యం

ప్ర. 1. బాల సాహిత్యంలో నవలల ప్రత్యేకతను వివరించండి.

జ॥ కవిత్వం, నాటకం మొదలయిన ప్రక్రియలు చదవాలన్నా వ్రాయాలన్నా ఒకప్పుడు కొంతయినా పాండిత్యం, భాషాజ్ఞానం అవసమయ్యేది. కాని పెద్దగా చదువు. లేకపోయినా చదివి సులభంగా అర్థం చేసుకొని ఆనందించగల సాహిత్య ప్రక్రియ నవల. దీనిని వ్రాయడానికి చదవడానికి సాహిత్య నేపథ్యం పెద్దగా అవసరం లేదు. అందుకే నవలలను కాలక్షేపానికి చదువుకొనే ప్రక్రియగా కొంత కాలం అనుకున్నారు. కాని ఆ తరువాత నవలకు సాహిత్యంలో ఆదరణ పెరిగింది.

నవల అదే పదం ఇంగ్లీషులోని Novel అనే పదానికి తద్భవ రూపం, ఇది సంస్కృత పదమని కొందరి అభిప్రాయం. పాశ్చాత్య దేశాల్లో ఈ ప్రక్రియ నిలదొక్కుకున్న తరువాతనే ఇది భారతీయ భాషలోకి వచ్చింది. అయినా తొలి రోజుల్లో ఇది సంపూర్ణ వికాసంతో పాఠకులను ఆకర్షించలేదు. ఆదరణ పొందలేదు. కాలక్రమంలో నవల అనేది బహుళ ప్రచారాన్ని పొంది ప్రత్యేక ప్రక్రియగా రూపొందింది.

నవల వైవిధ్యానికీ, వైశిష్ట్యానికీ చిహ్నంగా నిలిచే సాహితీ ప్రక్రియ. చారిత్రక, రాజకీయ, ఆర్థిక, సామాజిక, నైతిక తాత్త్విక విషయాలను, మనస్తత్వ శాస్త్రాన్ని వివరిస్తూ సమగ్ర జీవిత కోణాలను చిత్రించడానికి అనువైన ప్రక్రియ నవల, ఇతర సాహిత్య ప్రక్రియల స్వరూప స్వభావాలన్నీ నవలలో కనిపిస్తాయి. నవలలో కథానిక, నాటిక, కవిత, విమర్శ, ఉపన్యాసం, వ్యాసం వంటి వన్నింటిని నవలలో దర్శించవచ్చు. అందుకే కొందరు నవల సమగ్ర సాహితీ ప్రక్రియగా, సాహితీ సమాహార స్వరూపంగా పేర్కొంటారు. నవలను పరిశీలించడానికి ఉపయోగపడే ప్రధానాంశాలు నాలుగు అని విమర్శకుల అభిప్రాయం. అవి :

1. కథ, 2. కథా వస్తువు, 3. పాత్రలు, 4. నేపథ్యం

ఈ నాలుగు ఒక దానిని ఆశ్రయించి మరొకటి ఉంటుంది. వీనిలో ఏ ఒక్కటి లోపించినా నవల బలహీనమై సారహీనమవుతుందని 'నవలా శిల్పం' లో నల్లంపాటి వెంకట సుబ్బయ్యగారు అభిప్రాయపడ్డారు.

ఇతివృత్తాన్ని బట్టి నవలలను వర్గీకరించవచ్చు. అందరూ నవలలను సీరియస్ నవలలు, కాలక్షేపం నవలలు అనే వర్గీకరణను అంగీకరిస్తారు. విమర్శ కోణం నుంచి చూస్తే సాంఘిక నవలలు, హాస్య వ్యంగ్య నవలలు, రాజకీయ నవలలు, డిటెక్టివ్ నవలలు, విజ్ఞాన శాస్త్ర నవలలు, పౌరాణిక నవలలు, చారిత్రక నవలలు, బాలల నవలలు అంటూ నవలలను వర్గీకరణ చేయవచ్చు. వీనితోపాటు ఉద్యమాల నేపథ్యంలో వచ్చిన నవలలు, అనువాద నవలలు- ఇలా మరెన్నో నవలలు ఉన్నాయి. నవలా శిల్పంలో వల్లంపాటి వారు సమాజం ప్రధానమైనవి, వ్యక్తి ప్రధానమైనవి. తాత్త్వికత కలిగినవి, రాజకీయ విషయాలతో కూడినది, చారిత్రక విషయాలు కలిగినవి అని నవలలను విభజించారు.

తెలుగులో మొదటి నవల ఏదనే విషయంలో సాహిత్యవేత్తలలో అభిప్రాయ భేదాలున్నా కందుకూరి వీరేశలింగం పంతులుగారను రచించిన 'రాజశేఖర చరిత్ర తొలి తెలుగు నవలగా చాలమంది భావిస్తారు. ఆ తరువాత తెలుగులో పుంఖానుపుంఖాలుగా నవలలు వచ్చాయి. ఇప్పటికీ తెలుగులో నవలలు అనంతంగా ప్రచురింపబడుతూనే.

ఇక బాలల నవలల విషయానికి వస్తే మిగిలిన నవలలకు బాలల నవలలకు తేడా ఉంది. పిల్లలకు వచ్చే ఇతివృత్తంతో, సులభమైన శైలితో, సులువైన భాషతో, ఉదాత్తమైన సన్నివేశాలతో, ఉత్సుకత కలిగించేటట్లు వ్రాసిన నవలలయితే అవి బాగా బాల బాలికలను ఆకర్షిస్తాయి. పదబంధాలు, భాషా పాండిత్యాలు, దీర్ఘ సమాసాలు లేని కవితాప్రక్రియ నవల. అది సమాన్యులవలె నిరాడంబర మయింది. జీవితం లాగా సత్యమయింది. ప్రకృతి లాగా సుందరమైయింది. ఆకాశం లాగా విశాలమయింది. సూర్యులని లాగా కాంతిమంతమయింది. వాయువు లాగా సర్వవ్యాపితమయింది" ఇవన్నీ నవలా లక్షణాలు అయితే ఈ లక్షణాలు అన్నీ బాలల నవలలకు వర్తిస్తాయి. నవలల్లో వస్తువరిధి విషయంలో పెద్దల నవలలకు, పిల్లల నవలలకి ఎంతో తేడా ఉంటుంది. పెద్దలు చదివే నవలల్లో ఎలాంటి సమస్యలనయినా చిత్రించవచ్చు. అలాంటి పెద్దవారి నవలలకు కథా వస్తువు సమాజంలో పుష్కలంగా దొరుకుతుంది. అబ్బాయిని అమ్మాయిని కలపడానికి అది మధ్యాంతాలను అమితోల్లాసంగా చిత్రించవచ్చు. కాని బాలబాలికల కోసం నవలా రచనా విధానమే వేరు. ఇక్కడ బాధ్యతలు ఎక్కువ సమాజంలోని అన్ని సమస్యలను బాలల నవలలకు దుస్తువులుగా స్వీకరించకూడదు.

అక్కడ దృష్టి వేరు.ఇక్కడ సృష్టి వేరు. పిల్లల మనస్తత్వాలకు, ఉన్నతమైన విలువలకు బాలల నవలలు ఉన్నత పీఠం వేస్తాయి. రచనా విధానంలో, సాంకేతిక విలువలలో తప్ప పెద్దల నవలలకు, పిల్లల నవలకు పోలికలుండవు. బాలల నవలల్లో వి. దుర్గాప్రసాదరావుగారు రచించిన 'అల్లిబిల్లి లోకంలో అమ్మాయికథ' అనేది తొలి బాలల నవలగా చెప్పుకోవచ్చు. అది ఒక వారపత్రికలో ధారావాహికంగా ప్రచురించినప్పుడే ప్రజల ఆదరాభిమానాలకు పాత్రమయింది. 1951 2000 సంవత్సరాల మధ్య పెద్దల కోసం వేల సంఖ్యల్లో నవలలు వస్తే. బాలల కోసం యాభై నవలలకు మించిరాలేదు. దీన్ని బట్టి ఈ ప్రక్రియ బాలసాహిత్యంలో బాగా ప్రచారంలోకి రాలేదని అర్ధమవుతుంది.

బాలల నవలలను ప్రధానంగా1. సాంఘిక నవలలు, 2. చారిత్రక నవలలు, 3. వైజ్ఞానిక నవలలు అని మూడు వర్గాలుగా విభజించవచ్చు.

బాలల కథల వలన ఎలాంటి ప్రయోజనం ఉంటుందో బాలల నవలల వలన కూడా అదే విధమయిన ప్రయోజనం ఉంటుంది. ఇవి బాలల నవలల వలన ప్రయోజనాలు.

1. ఆనందం కలిగించడం.

2. లోకజ్ఞానం అందించడం

3. నీతిని తెలియజేయడం

4. మంచి ఉపదేశాన్ని ఇవ్వడం.

5. సత్కాలక్షేపాన్ని ఇవ్వడం.

6. భాషపట్ల, దేశంపట్ల భక్తిని ప్రబోధించడం.

7. మాతృభక్తి, పితృభక్తి, గురుభక్తి, విలువలు నేర్పడం

8. సద్గుణాలను తెలపడం

9. జిజ్ఞాసను, తార్కిక శక్తిని తెలపడం

10. సంస్కృతీ సంప్రదాయాలపట్ల ఆసక్తిని కలిగించడం. ఇవన్నీ బాలల నవలల విశిష్టతలుగా చెప్పుకోవచ్చు.

......................